# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# పదకొండవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 11

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

11

بسم اللہ الرحمن الرحیم

قَالَ رَسُوْلُ اللّٰہِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# పదకొండవ భాగం

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

**11**

بسم اللہ الرحمٰن الرحیم

قَالَ رَسُوْلُ اللّٰہِ ﷺ: خَیْرُکُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَہٗ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# పదకొండవ భాగం

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

غَفُوْرٌ رَّحِيْمٌ ۝ خُذْ مِنْ اَمْوَالِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ
وَتُزَكِّيْهِمْ بِهَا وَصَلِّ عَلَيْهِمْ ۭ اِنَّ صَلٰوتَكَ سَكَنٌ
لَّهُمْ ۭ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ۝ اَلَمْ يَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ
هُوَ يَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهٖ وَيَاْخُذُ الصَّدَقٰتِ
وَاَنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ۝ وَقُلِ اعْمَلُوْا فَسَيَرَى
اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ وَالْمُؤْمِنُوْنَ ۭ وَسَتُرَدُّوْنَ
اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ۝ وَاٰخَرُوْنَ مُرْجَوْنَ لِاَمْرِ اللّٰهِ اِمَّا
يُعَذِّبُهُمْ وَاِمَّا يَتُوْبُ عَلَيْهِمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ
حَكِيْمٌ ۝ وَالَّذِيْنَ اتَّخَذُوْا مَسْجِدًا ضِرَارًا وَّكُفْرًا
وَّتَفْرِيْقًۢا بَيْنَ الْمُؤْمِنِيْنَ وَاِرْصَادًا لِّمَنْ حَارَبَ
اللّٰهَ وَرَسُوْلَهٗ مِنْ قَبْلُ ۭ وَلَيَحْلِفُنَّ اِنْ اَرَدْنَآ
اِلَّا الْحُسْنٰى ۭ وَاللّٰهُ يَشْهَدُ اِنَّهُمْ لَكٰذِبُوْنَ ۝ لَا تَقُمْ
فِيْهِ اَبَدًا ۭ لَمَسْجِدٌ اُسِّسَ عَلَي التَّقْوٰى مِنْ اَوَّلِ
يَوْمٍ اَحَقُّ اَنْ تَقُوْمَ فِيْهِ ۭ فِيْهِ رِجَالٌ يُّحِبُّوْنَ اَنْ
يَّتَطَهَّرُوْا ۭ وَاللّٰهُ يُحِبُّ الْمُطَّهِّرِيْنَ ۝ اَفَمَنْ اَسَّسَ
بُنْيَانَهٗ عَلٰي تَقْوٰى مِنَ اللّٰهِ وَرِضْوَانٍ خَيْرٌ اَمْ مَّنْ
اَسَّسَ بُنْيَانَهٗ عَلٰي شَفَا جُرُفٍ هَارٍ فَانْهَارَ بِهٖ
فِيْ نَارِ جَهَنَّمَ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝
لَا يَزَالُ بُنْيَانُهُمُ الَّذِيْ بَنَوْا رِيْبَةً فِيْ قُلُوْبِهِمْ اِلَّآ
اَنْ تَقَطَّعَ قُلُوْبُهُمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝

కారుణ్యంలోనికి ప్రవేశింపజేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడూ కరుణించేవాడూను. (100) అందరికంటే ముందు విశ్వాస సందేశాన్ని స్వీకరించిన ముహాజిరీన్ల పట్ల అన్సారుల పట్ల, నిజాయితీతో వారిని అనుసరించిన వారి పట్ల అల్లాహ్ తృప్తి చెందాడు. వారు కూడా అల్లాహ్ పట్ల తృప్తి చెందారు. అల్లాహ్ వారి కొరకు క్రింద సెలయేళ్ళు ప్రవహించే వనాలను సిద్ధం చేసి ఉంచాడు వారు వాటిలో ఎల్లప్పుడూ ఉంటారు. ఇదే మహోద్భుతమైన సాఫల్యం. (101) మీ చుట్టుప్రక్కల ఉండే ఎడారి అరబ్బులలో కపటులు చాలా మంది ఉన్నారు. అదే విధంగా మదీనావాసుల్లో కూడా కపటులు ఉన్నారు. వారు కాపట్యంలో ఆరితేరిన వారు మీరు వారిని ఎరుగరు. మేము వారిని ఎరుగుదుము త్వరలోనే మేము వారికి రెట్టింపు శిక్షను విధిస్తాము. తరువాత కఠిన శిక్షవైపుకు తరలింపబడతారు. (102) కొందరు తమ తప్పులను ఒప్పుకున్నవారూ ఉన్నారు. వారి ఆచరణలో కొంత మంచీ, కొంత చెడూ ఉన్నాయి. అల్లాహ్ వారిని మళ్ళీ కరుణించడం అనేది అసంభవమేమీ కాదు. నిస్సందేహంగా అల్లాహ్ మన్నించేవాడూ కరుణించేవాడూను. (103) ఓ ప్రవక్తా ! నీవు వారి సంపదల నుండి దానధర్మాలు తీసుకొని వారిని పరిశుద్ధం చేయి. ఇంకా వారిని వాటి ద్వారా ముందుకు నడుపు. వారి కొరకు ప్రార్థించు ఎందుకంటే నీ ప్రార్థన వల్ల వారికి శాంతి లభిస్తుంది. అల్లాహ్ అన్నీ వినేవాడూ అన్నీ తెలిసినవాడూను. (104) అల్లాహ్ తన దాసుల పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడని, వారి దాన ధర్మాలను స్వీకరిస్తాడని, ఇంకా నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూ అని వారికి తెలియదా? (105) ప్రవక్తా ! వారితో ఇలా అను''మీరు ఆచరించండి. అల్లాహ్ ఆయన ప్రవక్తా, విశ్వాసులూ మీ ఆచరణ వైఖరి ఎలా ఉంటుందో గమనిస్తారు. ఆ తరువాత మీరు బహిరంగంగా ఉన్నవీ, గుప్తంగా ఉన్నవీ తెలిసిన ఆయన వైపునకు మరలింపబడతారు. మీరు ఏం చేస్తూ ఉండేవారో అన్నీ ఆయన మీకు తెలుపుతాడు. (106) మరికొందరి వ్యవహారం అల్లాహ్ ఆజ్ఞ కోసం వేచి ఉన్నది. ఆయన వారిని శిక్షించనూవచ్చు, వారిని కనికరించనూ వచ్చు. అయితే అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకవంతుడూను. (107) మరికొందరున్నారు. వారు ఒక మసీదును నిర్మించారు. దాని ఉద్దేశం నష్టం కలిగించాలనీ, ఇంకా అవిశ్వాసాన్ని అనుసరించాలనీ, విశ్వాసులలో చీలికలు తీసుకురావాలని, ఇదివరకు అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకూ, వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తికి మాటుగా చెయ్యాలని, మాది సదుద్దేశమే అని ప్రమాణాలు చేస్తూ ఉంటారు. కానీ వారు అసత్యవాదులని అల్లాహ్‌యే సాక్షిగా ఉన్నాడు.

(108) నీవు ఆకట్టడంలో ఎన్నడూ నిలబడకు. మొట్టమొదటి రోజు నుండే దైవభీతి ఆధారంగా నిర్మించబడిన మసీదే నీవు నిలబడటానికి తగినది. అందులో పరిశుభ్రతను ప్రేమించే ప్రజలున్నారు. అల్లాహ్‌కు పరిశుభ్రత పాటించేవారంటేనే ఇష్టం. (109) తన కట్టడపు పునాదులను దైవభీతితో, దైవప్రీతి పొందాలనే కాంక్షతో లేపినవాడా లేదా తన కట్టడాన్ని లోయ యొక్క డొల్ల అంచుపై లేపిన వాడా ? అది అతన్ని తీసుకొని నేరుగా నరకాగ్నిలో పడిపోయింది. అల్లాహ్ ఇటువంటి దుర్మార్గులకు ఎన్నటికీ రుజుమార్గం చూపడు. (110) వారు నిర్మించిన ఈ కట్టడం ఎల్లప్పుడూ వారి హృదయాలలో అపనమ్మకానికి మూలంగా ఉంటుంది. వారి హృదయాలు ముక్కలు ముక్కలుగా అయతేనే తప్ప. అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకవంతుడూనూ.

---

వాక్యాల సంబంధం : కపటాకారులు సాకులు, వంకలు పెట్టి యుద్ధాల్లో పాల్గొనేవారు కారని, తబూక్ యుద్ధ సమయంలో కూడా కపటాకారులు యుద్ధంలో పాల్గొనకుండా ఉండిపోయారని తెలియజేయబడింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఇస్లామ్‌ని, ముస్లిములను నష్టపర్చటానికి కపటాకారులు ఒక మస్జిద్‌ని నిర్మించారు. దీన్ని ''మస్జిదెజిరార్'' అనేవారు. ప్రవక్త (స) ని ఒకసారి ఆ మసీదులో రమ్మని నమాజ్ చేయించమని కపటాకారులు కోరారు. కాని అల్లాహ్ తఆలా ప్రవక్త (స)ను నివారించి ఆ మసీదు దైవ ప్రార్థన నిమిత్తం నిర్మించబడలేదని భూమి పై అల్లకల్లోలం, ఉపద్రవం సృష్టించడానికి నిర్మించబడిందని ముస్లిముల్లో విభేదాలు సృష్టించడానికి నిర్మించబడిందని తెలియజేసాడు. ప్రవక్త (స) దాన్ని కూల్చివేయమని ఆదేశించారు. సహాబాలు కూల్చివేసారు.

<u>94-110 వాక్యాల వ్యాఖ్యానం</u>

ధనం ఉండి ఎలాంటి ఆటంకమూ లేని తబూక్ యుద్ధంలో పాల్గొనని కపటాకారుల గురించి ప్రస్తావిస్తూ యుద్ధం నుండి తిరిగి వచ్చిన తరువాత మీ వద్దకు వచ్చి సాకులు వెదుకుతారని తెలియజేయబడింది. మీరు సాకులు వెదక్కండని మీ ఏ మాటా మేము వినమని, ఎందుకంటే మీ గురించి అంతా అల్లాహ్ తెలియజేసాడని, ఇక ముందు అల్లాహ్ ఆయన ప్రవక్త మీ ఆచరణను చూస్తారని ఎందుకంటే ఆచరణే ముఖ్యమని, ఆ తరువాత మరణానంతరం అల్లాహ్ ముందు మీరు హాజరౌతారని అప్పుడు అల్లాహ్ మీరు చేసిన కార్యాల గురించి మీకు తెలియజేస్తాడని వాటి ప్రతిఫలం ఇస్తాడని వారికి తెలియజేయవలసిందిగా ప్రవక్తను ఆజ్ఞాపించడం జరిగింది.

95 వ వాక్యంలో ఈ కపటాకారులు మీ ముందు ప్రమాణాలు చేస్తారని వారికి ఎలాంటి శిక్ష విధించకండని వీరు అపరిశుభ్రమైన మాలిన్యం వంటివారని వారి గురించి పట్టించుకోటానికి కూడా వారు యోగ్యులు కారని వారి నివాసం నరకం అని తెలియజేయబడింది.

96 వ వాక్యంలో మీరు వారికి ఏమీ అనకూడదని, వారి పట్ల సంతోషం వ్యక్త చేయాలని వారు మీ ముందు ప్రమాణాలు చేస్తున్నారు. కాని అల్లాహ్ ఇష్టపడని వారితో మీరు ఇష్టపడటం ముస్లిములకు తగని పని. ఎందుకంటే అల్లాహ్ ఇష్టపడిన, ప్రేమించిన వారినే మీరూ ఇష్టపడాలి ప్రేమించాలి.

97 వ వాక్యంలో ఎడారి అరబ్బులు అవిశ్వాసంలో కాపట్యంలో ఇతరులకన్నా కఠినులని తెలియజేయబడింది. ఎందుకంటే వీరిలో కఠినత్వం, దృఢత్వం ఉంటుంది. పండితులకు, సభలకు వీరు దూరంగా ఉంటారు. ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' ''పల్లెవాసుల్లో కఠినత్వం ఉంటుందని ప్రవక్త (స) ఉపదేశించారు.

(అహ్మద్ అబూదావూద్, తిర్మిజి) ( తైసీరుర్రహ్మాన్)

98వ వాక్యంలో గరామహు అంటే జరిమానా అని అర్థం. వారు కేవలం పరిస్థితుల వల్ల ఇస్లాం స్వీకరించారు. ఈ కారణంగా వారికి కాపట్య రోగం పట్టుకుంది. వారు జకాత్‌ని, జిహాద్‌ని, జరిమానాగా పరిహారంగా భావించేవారు. పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అని ఎదురుచూస్తుండేవారు. ఆ తరువాత ప్రవక్త (స) మరణానంతరం మంచి అవకాశంగా భావించి కొందరు ఇస్లాం కి దూరమయ్యారు. మరి కొందరు జకాత్ చెల్లించడానికి నిరాకరించారు. ఇలాంటి వారితో అబూబకర్ (ర) పోరాడారు. (తైసీరుల్ ఖుర్ఆన్)

99 వ వాక్యంలో వీరు ఇంకో కోవకు చెందినవారు. వీరు పట్టణాలకు దూరంగా ఉన్నప్పటికీ వీరికి అల్లాహ్‌ని తీర్పుదినాన్ని విశ్వసించే భాగ్యం కలిగింది. విశ్వాసం ఫలితంగా వీరి అజ్ఞానం దూరం చేయబడింది. వీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయబడిన దాన్ని అల్లాహ్ ప్రీతి, ప్రవక్త ప్రార్థన పొందటానికి తగిన సాధనం గా భావించేవారు. ప్రవక్త (స) అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసే వారి గురించి ప్రార్థించేవారు. ఒక సారి ఒక వ్యక్తి గురించి ఇలా ప్రార్థించారు. ''ఓ అల్లాహ్ అబీ అవ్‌ఫా కుటుంబం పై కారుణ్యం అవతరింపజేయి'' (బుఖారీ, ముస్లిమ్) (అహ్‌సనుల్ బయాన్)

102 వ వాక్యంలో సోమరితనం, అలసత్వం, సుఖలాలస వల్ల యుద్ధంలో పాల్గొనని వారి గురించి ప్రస్తావించబడింది. వీరు విశ్వాసులే. తమ తప్పులను ఒప్పుకునేవారు. సత్కార్యాలు కూడా చేసేవారు. అల్లాహ్ వారిని క్షమించగలడని ఆశించబడుతుంది. ఈ వాక్యం ఒక ప్రత్యే వర్గం కొరకు అవతరించబడింది. కాని ఇది అందరికీ వర్తిస్తుంది. పాపపుణ్యాలు చేసే ప్రతి వారికి ఇది వర్తిస్తుంది. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. రాత్రి నా వద్దకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. నన్ను లేపి తీసుకొని వెండి బంగారు ఇటుకలతో చేసిన నగరం వైపు తీసుకొని పోయారు. అక్కడ మేము ఒక వ్యక్తిని చూసాము. అతని సగం శరీరం అందంగా ఉంది, సగం శరీరం అంద వికారంగా ఉంది. నా ఇద్దరు మిత్రులు అతనితో ముందు ఉన్నకోనేరులో వెళ్ళి స్నానం చేయండి. అని అన్నారు. అతను వెళ్ళి స్నానం చేసిన వెంటనే అందంగా సుందరంగా మారిపోయాడు. అప్పుడు వాళ్ళిద్దరూ నాతో ఇది జన్నతె అద్న్ అని ఇది మీ నివాస స్థలం అని, వీళ్ళు పుణ్యాలు పాపాలు చేసేవారని అల్లాహ్ వారిని క్షమించాడని అన్నారు. (తఫ్సీర్ఇబ్నేకసీర్)

ఈ వాక్యం అబూలుబాబహ్, అతని స్నేహితుల నుద్దేశించి అవతరించిందని, వీరు సత్యమైన ముస్లిములని ఇబ్నే అబ్బాస్ (ర) అభిప్రాయం.

అందువల్లే ప్రవక్త (స) యుద్ధానంతరం తిరిగి వచ్చినప్పుడు వీరు తమ తప్పును ఒప్పుకుంటూ మస్జిదె నబవీలోని స్థంబాలకు తమను తాము బంధించుకొని (ప్రవక్త (స) వచ్చి తమ స్వహస్తాలతో విడిపించునంత వరకు ఈ స్థితిలోనే నిరాహారదీక్ష చేపడతామని ప్రమాణం చేసారు. చివరికి వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. ప్రవక్త (స) వచ్చి తన స్వహస్తాలతో కట్లు విప్పారు. (ఇబ్నే జరీర్) .

ఇబ్నే అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నార. ''వారి పశ్చాత్తాపం స్వీకరించబడిన తరువాత తమ ధన సంపదలను ప్రవక్త (స) సమక్షంలో హాజరుపరచి మా దానధర్మాలను స్వీకరించండి ఇంకా మా కొరకు క్షమాపణ కోరండి అని కోరారు. కాని ప్రవక్త (స) వాటి గురించి అల్లాహ్ నాకు అనుమతి ఇవ్వలేదు అని స్వీకరించలేదు. (వహీదీ)

104- ఎందుకంటే ఎవరైనా దానధర్మాలను తీసుకొని వస్తే ప్రవక్త (స) అతని గురించి ''ఓ అల్లాహ్ ! ఫలానా వ్యక్తి కుటుంబం పై నీ కరుణాకటాక్షాలు ప్రసాదించు'' అని దుఆ చేసేవారు. (బు.ము)

దానధర్మాలు స్వీకరించటం అంటే వాటిలో వృద్ధి ప్రసాదించటం అని అర్థం ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''మీరు గుర్రం సంతానాన్ని సంరక్షించినట్లు అల్లాహ్ మీ దాన ధర్మాలను సంరక్షిస్తాడు. చివరికి ఒక ఖర్జూరం అంతదానం కూడా వృద్ధి చెంది ఉహద్ కొండంత అవుతుంది. (బు.ము) (అష్రఫుల్ హవాషీ).

105- ఇది అల్లాహ్ తరపు నుండి ఒక విధమైన హెచ్చరిక. ''ఓ ప్రజలారా ! మీరు చేస్తున్న ప్రతి పని అల్లాహ్, ఆయన ప్రవక్త, మరియు విశ్వాసులకు తెలిసిపోతుంది. '' అని ఇవ్వబడింది. అందువల్ల సత్కార్యాలు చేయండి కేవలం అల్లాహ్ ప్రీతి కోసం చేయండి. ఎందుకంటే ప్రతి కార్యం అల్లాహ్ వద్ద లిఖించడం జరుగుతుంది. పాపకార్యాలకు దూరంగా ఉండి సత్కార్యాలు చేయండి. ఆ తరువాత మీరందరూ అల్లాహ్ ముందు నిలబడతారని అపుడు సత్కార్యాలకు మంచి ప్రతిఫలం దుష్కార్యాలకు చెడు ప్రతి ఫలం ఇవ్వడం జరుగుతుందని హెచ్చరించబడింది.

106-అంటే మూడు రకాలకు చెందిన ముస్లిములు వీరు సోమరితనం వల్ల యుద్ధంలో పాల్గొనలేదు. ఇంకా ప్రవక్త (స) ముందు కపటాకారుల్లా అసత్యమైన సాకులు పెట్టి క్షమాపణ కోరనూ లేదు. వీరి వ్యవహారం గంభీరంగా తీసుకోబడింది. ప్రవక్త (స) వీరితో సామాజిక బాయ్‌కాట్ చేయమని ముస్లిములను ఆదేశించారు. వీరి గురించే అల్లాహ్ వీరిని కఠిన శిక్షకు గురిచేయగలం లేదా వారి పశ్చాత్తాపం క్షమించగలం అని పేర్కొన్నాడు. అయితే అల్లాహ్ కారుణ్యం వల్ల వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. దీన్ని గురించి ఈ సూరాలో 118 వ వాక్యం లో ప్రస్తావించబడింది.

107- ఈ మసీదును కపటాకారులు తమ కార్యకలాపాలకు కుట్రలకు, కుతంత్రాలకు స్థావరంగా నిర్మించారు. ఇందులో అబూ ఆమిర్ రాహిబ్ ప్రధాన పాత్రను పోషించాడు. అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్ ప్రవక్త (స) ను రాజకీయ ప్రత్యర్థిగా భావించినట్లే అబూఆమీర్ రాహిబ్ ప్రవక్త (స) ను ధార్మిక ప్రత్యర్థిగా భావించేవాడు. అవిశ్వాసులు, విగ్రహారాధకులు, యూదులు, ఇస్లామీయ శక్తిని ఎదుర్కోవటంలో విఫలురైన తరువాత ముస్లిములకు వ్యతిరేకంగా రూమ్ చక్రవర్తిని పురికొరపడానికి ప్రయత్నించారు.

కపటాకారులు రూమ్ వెళ్ళకముందే మసీదును నిర్మించే నిర్ణయం తీసుకున్నారు. అక్కడి ప్రతినిధి ఎవరైనా వస్తే అతడితో కుట్రలు, పన్నాగాలు పన్నటానికి. కపటాకారులు ప్రవక్త (స) తో మస్జిదె ఖుబా దూరంగా ఉందని, వర్షంలో అక్కడికి వెళ్ళడం కష్టంగా ఉందని అందువల్లే దీన్ని నిర్మించామని, తమరు వచ్చి శుభసూచకంగా రెండు రకాత్‌లు చదివించమని కోరారు. ఆ సమయంలో ప్రవక్త (స) తబూక్ యుద్ధం కొరకు బయలు దేరుతున్నారు. అయితే తిరుగు ప్రయాణంలో చదివిస్తానని వాగ్దానం చేసారు. కాని ప్రవక్త (స) అక్కడ నమాజు చదివించలేదు పైగా కొంతమంది అనుచరుల ను పంపి దాన్ని కూల్చివేసారు.

108- అబూసయీద్ ఖుద్రీ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''దైవభీతి ఆధారం గా నిర్మించబడిన మసీదు ఏది అని ప్రశ్నించబడింది. మస్జిదె ఖుబా అని ఒకరన్నారు. మస్జిదె నబవీ అని ఇంకొకరన్నారు. అప్పుడు ప్రవక్త (స) అదే ఈనా మసీదు అని అన్నారు. (తిర్‌మిజి) (తైసీరుర్రహ్మాన్).

హదీసుల్లో ఖుబా వారు అని వచ్చింది. ప్రవక్త (స) వీరితో మీ పరిశుద్ధత గురించి అల్లాహ్ గొప్పగా ప్రశంసించాడు. అసలు మీరేం చేస్తారు ? అని ప్రశ్నించారు. అప్పుడు వారు మేము మట్టిగడ్డలతోపాటు నీళ్లను కూడా ఉపయోగిస్తాము. (ఇబ్నె కసీర్) ఇబ్నెకసీర్ (ర) ప్రాచీన మసీదులలో నమాజు చదవడం అభిలషణీయం అనడానికి ఈ వాక్యం సాక్ష్యం అని అంటున్నారు. ఇంకా సంపూర్ణంగా పరిశుద్ధత పాటించేవారితో ప్రార్థన చేయుటం కూడా అభిలషనీయమే అని అభిప్రాయపడుతున్నారు.

109- ఈ వాక్యంలో విశ్వాసి మరియు కపటాకారుల కార్యాల ఉదాహరణలు ప్రస్తావించడం జరిగింది. విశ్వాసి దైవభీతి, దైవ ప్రీతి కోసం సత్కార్యాలు చేస్తాడు. కాని కపటాకారి చూపుగోలు కోసం ఉపద్రవం సృష్టించడానికి చేస్తాడు. కపటాకారులు మస్జిద్ నిర్మించడం కూడా ఈ కోవకు చెందినదే. వారి కార్యం వారికి నరకంలో తీసుకుపోతుంది.

---

**111-129 అనువాదం**

111- యదార్థంగా విశ్వాసుల నుండి అల్లాహ్ వారి ప్రాణాలనూ, వారి సంపదలనూ స్వర్గానికి బదులుగా కొనుకున్నాడు. వారు అల్లాహ్ మార్గంలో పోరాడుతారు. చంపుతారు. చంపబడతారు, తౌరాతులో ఇంజీలులో, ఖుర్ఆన్‌లో వారికి అల్లాహ్ చేసిన వాగ్దానం సత్యమైనది. తన వాగ్దానాన్ని నెరవేర్చటంలో అల్లాహ్‌ను మించినవారెవరు ? మీరు అల్లాహ్‌తో చేసిన ఈ వ్యాపారానికి సంతోషించండి. ఇదే అన్నిటికంటే మహత్తరమైన సాఫల్యం. (112) పశ్చాత్తాపం చెందేవారూ, ఆయన్ని ఆరాధించేవారూ, ఆయన్ని స్మరించేవారూ సంచరించేవారూ, రుకూలు చేసేవారూ, సజ్దా చేసేవారూ, మంచిని ఆజ్ఞాపించేవారూ, చెడును నిరోధించేవారూ, అల్లాహ్ విధించిన హద్దులను పాటించేవారూ. ఓ ప్రవక్తా ! ఇటువంటి విశ్వాసులకు శుభవార్త ఇవ్వు. (113) సాటి కల్పించే వారిని క్షమించవలసిందిగా ప్రార్థించటం ప్రవక్తకూ, విశ్వాసులకూ తగనిపని వారు వారికి బంధువులైనప్పటికీ, ఇంకా వారు నరకానికి అర్హులని స్పష్టమైనప్పటికీ, (114) ఇబ్రాహీము తన తండ్రి కొరకు చేసిన ప్రార్థన అతను తన తండ్రికి చేసిన వాగ్దానం కారణంగా మాత్రమే కాని అతని తండ్రి అల్లాహ్‌కి శత్రువని అతనికి స్పష్టమైనపుడు అతను అతని నుండి తప్పుకున్నాడు. యదార్థంగా ఇబ్రాహీము సున్నిత మనస్కుడు సంయమనం కలవాడూను. (115) ప్రజలకు రుజు మార్గం చూపిన తరువాత మళ్ళీ వారిని మార్గభ్రష్టత్వానికి గురి చెయ్యటం అల్లాహ్ విధానం కాదు. వారు దూరంగా ఉండవలసిన విషయాలను గురించి వారికి స్పష్టంగా తెలుపనంతవరకు యదార్థం ఏమిటంటే అల్లాహ్ ప్రతి విషయం తెలిసినవాడు. (116) నిస్సందేహంగా భూమ్యాకాశాల సామ్రాజ్యం అల్లాహ్ అధీనంలోనే ఉంది. ఆయన చేతిలోనే జీవన్మరణాలు ఉన్నాయి. మిమ్మల్ని ఆయన నుండి కాపాడగల సహాయకుడూ, సంరక్షకుడూ ఎవరూ లేరు.

إِنَّ اللَّهَ
اشْتَرَىٰ مِنَ الْمُؤْمِنِينَ أَنفُسَهُمْ وَأَمْوَالَهُم بِأَنَّ
لَهُمُ الْجَنَّةَ ۚ يُقَاتِلُونَ فِي سَبِيلِ اللَّهِ فَيَقْتُلُونَ وَ
يُقْتَلُونَ ۖ وَعْدًا عَلَيْهِ حَقًّا فِي التَّوْرَاةِ وَالْإِنجِيلِ
وَالْقُرْآنِ ۚ وَمَنْ أَوْفَىٰ بِعَهْدِهِ مِنَ اللَّهِ ۚ فَاسْتَبْشِرُوا
بِبَيْعِكُمُ الَّذِي بَايَعْتُم بِهِ ۚ وَذَٰلِكَ هُوَ الْفَوْزُ
الْعَظِيمُ ۝ التَّائِبُونَ الْعَابِدُونَ الْحَامِدُونَ
السَّائِحُونَ الرَّاكِعُونَ السَّاجِدُونَ الْآمِرُونَ
بِالْمَعْرُوفِ وَالنَّاهُونَ عَنِ الْمُنكَرِ وَالْحَافِظُونَ
لِحُدُودِ اللَّهِ ۗ وَبَشِّرِ الْمُؤْمِنِينَ ۝ مَا كَانَ لِلنَّبِيِّ وَ
الَّذِينَ آمَنُوا أَن يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ كَانُوا
أُولِي قُرْبَىٰ مِن بَعْدِ مَا تَبَيَّنَ لَهُمْ أَنَّهُمْ أَصْحَابُ
الْجَحِيمِ ۝ وَمَا كَانَ اسْتِغْفَارُ إِبْرَاهِيمَ لِأَبِيهِ إِلَّا
عَن مَّوْعِدَةٍ وَعَدَهَا إِيَّاهُ فَلَمَّا تَبَيَّنَ لَهُ أَنَّهُ
عَدُوٌّ لِّلَّهِ تَبَرَّأَ مِنْهُ ۚ إِنَّ إِبْرَاهِيمَ لَأَوَّاهٌ حَلِيمٌ ۝
وَمَا كَانَ اللَّهُ لِيُضِلَّ قَوْمًا بَعْدَ إِذْ هَدَاهُمْ حَتَّىٰ
يُبَيِّنَ لَهُم مَّا يَتَّقُونَ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝ إِنَّ
اللَّهَ لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ يُحْيِي وَيُمِيتُ ۚ وَمَا
لَكُم مِّن دُونِ اللَّهِ مِن وَلِيٍّ وَلَا نَصِيرٍ ۝ لَقَدْ

(117) అల్లాహ్ ప్రవక్తనూ, కష్టకాలంలో ప్రవక్తకు తోడ్పడిన ముహాజిర్లనూ, అన్సారులనూ, క్షమించాడు. వారిలో కొందరి హృదయాలు వక్రత్వం వైపునకు మొగ్గినప్పటికీ అల్లాహ్ వారిని క్షమించాడు. నిస్సందేహంగా ఆయన వారి పట్ల విశాల హృదయంతో కరుణతో వ్యవహరించాడు. (118) ఇంకా వ్యవహారం వాయిదా వెయ్యబడిన ఆ ముగ్గురిని కూడా ఆయన క్షమించాడు. విశాలంగా ఉండి కూడా భూమి వారికి ఇరుకైపోయింది. వారి ప్రాణాలు వారికే భారమైపోయాయి. అల్లాహ్ కారుణ్యం తప్ప వేరే ఆశ్రయం ఏదీ లేదని వారు తెలుసుకున్నారు. అప్పుడు అల్లాహ్ వారి వైపు మరలాడు. వారు ఆయన వైపు మరలుతారని. నిస్సందేహంగా అల్లాహ్ మాత్రమే క్షమించేవాడూ, కరుణించేవాడూనూ (119) ఓ విశ్వాసులారా ! అల్లాహ్‌కు భయపడండి, సత్యవంతులకు తోడ్పడండి (120) మదీనా వాసులకూ, వారి చుట్టు ప్రక్కల ఉండే పల్లెవాసులకూ అల్లాహ్ ప్రవక్తను వదలిపెట్టి, వెనుక ఉండిపోవడం, ఆయన్ని పట్టించుకోకుండా తమను గురించి మాత్రమే ఆలోచించటం ఎంత మాత్రం తగదు. ఎందుకంటే, అల్లాహ్ మార్గంలో వారు ఆకలి దప్పికలనూ, శారీరకంగా ఏ బాధను సహించినా, సత్య తిరస్కారులు సహించని మార్గంపై అడుగువేసి ఏ శత్రువుకైనా వారు ప్రతీకారం చేస్తే దానికి బదులుగా వారి కొరకు ఒక సత్కార్యం వెంటనే వ్రాయబడుతుంది. నిస్సందేహంగా అల్లాహ్ సజ్జనుల ప్రతిఫలాన్ని వృధా చేయడు. (121) ఇదే విధంగా వారు ఏ మాత్రం ఖర్చు చేసినా, వారులోయను దాటినా వారి కొరకు తప్పకుండా వ్రాయబడుతుంది. అల్లాహ్ వారు చేసిందాని కన్నా మంచి ప్రతిఫలాన్ని వారికి ప్రసాదించటానికి. (122) విశ్వాసులు అందరూ కలసి బయలు దేరవలసిన అవసరం లేదు. కాని వారిలోని ప్రతి వర్గం నుండి కొందరు బయలుదేరి, ధార్మిక జ్ఞానం పొంది, తిరిగి వెళ్ళి తమ ప్రాంతాలలో ప్రజలకు హెచ్చరించటం ఎందుకు జరగలేదు. ఫలితంగా వారు చెడు కార్యాలకు దూరంగా ఉంటారు. (123) ఓ విశ్వాసులారా ! మీకు దగ్గరగా ఉన్న సత్య తిరస్కారులతో పోరాడండి. మీలో ఉన్న కాఠిన్యాన్ని వారు చూడాలి. భయభక్తులు గల వారితో అల్లాహ్ ఉంటాడని తెలుసుకోండి.

تَّابَ اللّٰهُ عَلَى النَّبِيِّ وَالْمُهٰجِرِيْنَ وَالْاَنْصَارِ الَّذِيْنَ
اتَّبَعُوْهُ فِيْ سَاعَةِ الْعُسْرَةِ مِنْ بَعْدِ مَا كَادَ يَزِيْغُ
قُلُوْبُ فَرِيْقٍ مِّنْهُمْ ثُمَّ تَابَ عَلَيْهِمْ اِنَّهٗ بِهِمْ رَءُوْفٌ
رَّحِيْمٌ ۙ وَّعَلَى الثَّلٰثَةِ الَّذِيْنَ خُلِّفُوْا حَتّٰى
اِذَا ضَاقَتْ عَلَيْهِمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ وَضَاقَتْ
عَلَيْهِمْ اَنْفُسُهُمْ وَظَنُّوْا اَنْ لَّا مَلْجَاَ مِنَ اللّٰهِ اِلَّا
اِلَيْهِ ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوْبُوْا اِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ
الرَّحِيْمُ ۟ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَكُوْنُوْا
مَعَ الصّٰدِقِيْنَ ۟ مَا كَانَ لِاَهْلِ الْمَدِيْنَةِ وَمَنْ
حَوْلَهُمْ مِّنَ الْاَعْرَابِ اَنْ يَّتَخَلَّفُوْا عَنْ رَّسُوْلِ اللّٰهِ
وَلَا يَرْغَبُوْا بِاَنْفُسِهِمْ عَنْ نَّفْسِهٖ ذٰلِكَ بِاَنَّهُمْ لَا
يُصِيْبُهُمْ ظَمَاٌ وَّلَا نَصَبٌ وَّلَا مَخْمَصَةٌ فِيْ سَبِيْلِ
اللّٰهِ وَلَا يَطَـُٔوْنَ مَوْطِئًا يَّغِيْظُ الْكُفَّارَ وَلَا يَنَالُوْنَ
مِنْ عَدُوٍّ نَّيْلًا اِلَّا كُتِبَ لَهُمْ بِهٖ عَمَلٌ صَالِحٌ
اِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ۟ وَلَا يُنْفِقُوْنَ
نَفَقَةً صَغِيْرَةً وَّلَا كَبِيْرَةً وَّلَا يَقْطَعُوْنَ وَادِيًا
اِلَّا كُتِبَ لَهُمْ لِيَجْزِيَهُمُ اللّٰهُ اَحْسَنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۟
وَمَا كَانَ الْمُؤْمِنُوْنَ لِيَنْفِرُوْا كَآفَّةً فَلَوْلَا نَفَرَ مِنْ
كُلِّ فِرْقَةٍ مِّنْهُمْ طَآئِفَةٌ لِّيَتَفَقَّهُوْا فِي الدِّيْنِ
وَلِيُنْذِرُوْا قَوْمَهُمْ اِذَا رَجَعُوْٓا اِلَيْهِمْ لَعَلَّهُمْ
يَحْذَرُوْنَ ۟ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا قَاتِلُوا الَّذِيْنَ
يَلُوْنَكُمْ مِّنَ الْكُفَّارِ وَلْيَجِدُوْا فِيْكُمْ غِلْظَةً وَاعْلَمُوْٓا
اَنَّ اللّٰهَ مَعَ الْمُتَّقِيْنَ ۟ وَاِذَا مَآ اُنْزِلَتْ سُوْرَةٌ
فَمِنْهُمْ مَّنْ يَّقُوْلُ اَيُّكُمْ زَادَتْهُ هٰذِهٖٓ اِيْمَانًا فَاَمَّا
الَّذِيْنَ اٰمَنُوْا فَزَادَتْهُمْ اِيْمَانًا وَّهُمْ يَسْتَبْشِرُوْنَ ۟ وَ
اَمَّا الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ فَزَادَتْهُمْ رِجْسًا اِلٰى
رِجْسِهِمْ وَمَاتُوْا وَهُمْ كٰفِرُوْنَ ۟ اَوَلَا يَرَوْنَ

أَنَّهُمْ يُفْتَنُونَ فِي كُلِّ عَامٍ مَّرَّةً أَوْ مَرَّتَيْنِ ثُمَّ لَا
يَتُوبُونَ وَلَا هُمْ يَذَّكَّرُونَ ۝ وَإِذَا مَا أُنزِلَتْ سُورَةٌ
نَّظَرَ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ هَلْ يَرَاكُم مِّنْ أَحَدٍ ثُمَّ
انصَرَفُوا ۚ صَرَفَ اللَّهُ قُلُوبَهُم بِأَنَّهُمْ قَوْمٌ لَّا
يَفْقَهُونَ ۝ لَقَدْ جَاءَكُمْ رَسُولٌ مِّنْ أَنفُسِكُمْ عَزِيزٌ
عَلَيْهِ مَا عَنِتُّمْ حَرِيصٌ عَلَيْكُم بِالْمُؤْمِنِينَ رَءُوفٌ
رَّحِيمٌ ۝ فَإِن تَوَلَّوْا فَقُلْ حَسْبِيَ اللَّهُ لَا إِلَٰهَ إِلَّا
هُوَ ۖ عَلَيْهِ تَوَكَّلْتُ ۖ وَهُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ ۝

(124) ఏదైనా సూరా అవతరించినప్పుడల్లా వారిలోని కొందరు ఇలా అడుగుతారు. మీలో ఎవరి విశ్వాసం దీని వల్ల పెరిగిందో చెప్పండి ? విశ్వసించిన వారి విశ్వాసాన్ని వాస్తవంగా పెంచింది. దానికి వారు సంతోషిస్తున్నారు. (125) అయితే రోగం ఉన్న హృదయాలు గల వారి పూర్వపు మాలిన్యానికి మరింత మాలిన్యాన్ని చేర్చింది. వారు తిరస్కారస్థితిలోనే మరణించారు. (126) ప్రతి సంవత్సరం తాము ఒకటీ రెండు సార్లు పరీక్షకు గురి కావటాన్ని వారు చూడటం లేదా ? దీని తరువాత కూడా వారు పశ్చాత్తాపపడటం లేదు, గుణపాఠాన్నీ నేర్చుకోవటం లేదు. (127) ఏదైనా సూరా అవతరించినపుడు వారు పరస్పరం చూసుకుంటారు. ఎవరైనా మిమ్మల్ని చూడటం లేదు కదా అని తరువాత మెల్లగా అక్కడ్నుంచి జారుకుంటారు. అల్లాహ్ వారి హృదయాలను మళ్ళించాడు. ఎందుకంటే వారు బుద్ధిహీనులు. (128) వాస్తవంగా మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చాడు. ఆయన స్వయంగా మీలోని వాడే. మీరు నష్టానికి గురికావటం ఆయనకు కష్టం కలిగిస్తుంది. మీ సాఫల్యాన్నే కాంక్షించేవాడు, విశ్వాసుల పట్ల ఆయన వాత్సల్యం, కరుణ గలవాడు. (129) ఒక వేళ వారు నీకు విముఖులైతే, ఓ ప్రవక్తా ! వారితో ఇలా అను. ''నాకు అల్లాహ్‌యే చాలు. ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు. ఆయన్నే నేను నమ్ముకున్నాను. ఆయన మహా సింహాసనానికి ప్రభువు.

---

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో కపటాచారుల గురించి ముస్లిములకు నష్టపరచటానికి, వారిలో విభేధాలు సృష్టించటానికి నిర్మించిన ఒక మసీదు గురించి వివరించబడింది. ఈ వాక్యాల్లో అల్లాహ్ మార్గంలో ధనప్రాణాలకు తెగించి పోరాడిన వారి గురించి ప్రస్తావించబడింది. సోమరితనంతో, అలసత్వం తో యుద్ధం లో పాల్గోనని ముగ్గురు సహాబాలు పశ్చాత్తాపం చెంది అల్లాహ్‌ను క్షమించమని వేడుకున్నారు. అల్లాహ్ వారిని క్షమించాడు.

**111-129 వాక్యాల వ్యాఖ్యానం**

111- ఈ వాక్యంలో విశ్వాసాన్ని గురించి విశదపర్చబడింది. అల్లాహ్‌ను విశ్వసించిన వారు తమ వద్ద ఉన్నదంతా అల్లాహ్‌కి అమ్మివేసారు. వారి వద్ద ఏమీ మిగలలేదు. దానికి ప్రతిఫలంగా అల్లాహ్ వారికి స్వర్గం ప్రసాదించాడు. అంటే ఈ వ్యాపారం అల్లాహ్ మరియు దాసుల మధ్య జరిగింది. ఈ వ్యాపారం అల్లాహ్ తరపు నుండి చేయబడింది. ఇక్కడ ''అల్లాహ్ విశ్వాసుల నుండి కొనుక్కున్నాడు. ఆయన కొన్నది అతని సోత్తే ఇవ్వనున్నదీ అతని సొత్తే ఇతరులది ఎంత మాత్రం కాదు.

112- ఈ వాక్యంలో ముఖ్యాంశాన్ని ప్రస్తావించబడింది. ఇంకా ఇక్కడ సత్య విశ్వాసుల గుణాలు వారి స్థానాలు పేర్కొనబడ్డాయి. వీరు పశ్చాత్తాపం చెందుతారు. అల్లాహ్ వైపు మరలుతారు తమ తప్పులపై, పొరపాట్లపై విచారిస్తారు. వీరు ఎలాంటి ప్రార్థన అయినా కేవలం దైవప్రీతి కొరకే చేస్తారు.

విధించబడిన ప్రార్థనా పద్ధతులు, సమయాలు మొదలైన వాటిని నిర్మలమైన మనస్సుతో శ్రద్ధాభక్తులతో పాటించాలి. మానవుని ఆలోచన అతని కార్యాలు, వ్యవహారాలు దైవాదేశాలకు అనుగుణంగా ఉండాలి. విశ్వాసులు తమ ఆలోచనల, మాటల, చేతల ద్వారా అల్లాహ్ ను స్తుతిస్తారు. దేవుని సృష్టితాలను గురించి ఆలోచిస్తారు.

విశ్వాసులు అల్లాహ్ మార్గంలో సంచరిస్తారు. భూమిపై గుణపాఠం నేర్చుకోవటానికి, దర్శించటానికి సంచరిస్తారు. విద్యార్జన కొరకు ప్రయాణం చేస్తారు. అల్లాహ్ మార్గంలో కృషి చేస్తారు. దైవగృహం కాబతుల్లాహ్ దర్శనం కోసం కష్టనష్టాలను భరించి ప్రయాణం చేస్తారు.

అల్లాహ్ సన్నిధిలో తలవంచి రుకూ చేసేవారు సజ్దా చేసే వారూ ఎన్నడూ అలసట చెందరు ఇదే పరిస్థితి వారి శరీరంపై, వారి హృదయాలపై, వారి నోటిపై ఉంటుంది.

విశ్వాసులు మంచిని ఆజ్ఞాపిస్తారు. చెడును నిర్మూలిస్తారు. కేవలం తమను తాము మాత్రమే సరిదిద్దుకోరు. ఇతరులను కూడా సంస్కరిస్తారు. ఇంకా ప్రపంచంలో సత్యాన్ని స్థాపించడం, న్యాయాన్ని పరిరక్షించడం తమ బాధ్యతగా భావిస్తారు.

విశ్వాసులు అల్లాహ్ ఆజ్ఞలకు లోబడి ఉంటారు. అల్లాహ్ హద్దులను ఉల్లంఘించరు హద్దులు మీరి ప్రవర్తించరు. ఖుర్ఆన్ విధులను, హక్కులను అవి ఒక వ్యక్తి గతమైన వైనా లేక సామూహికమైనవైనా ఏ రంగానికి చెందినవైనా సరే అల్లాహ్ హద్దులుగా పరిగణిస్తుంది.

హద్దులన్నీ నిర్ణయించబడి ఉన్నాయి. వాటిని ఉల్లంఘించటం మానవుడు తనను తాను నాశనం చేసుకోవటమే. ఇవి ఏడు గుణాలు క్రమంగా విశదీకరించబడ్డాయి. ఇవన్నీ విశ్వాసం విధులుగానే పరిగణించబడతాయి.

(తర్జుమానుల్ ఖుర్ఆన్)

**113**- బుఖారీ వ్యాఖ్యానంలో ఇలా ఉంది. ''ప్రవక్త (స) పిన తండ్రి అబూతాలిబ్ అంతిమ సమయం వచ్చినపుడు ప్రవక్త (స) ఇలా అన్నారు. ''చిన్నాన్న' లాయిలాహఇల్లల్లాహ్'' అని పలకండి. నేను మీ గురించి అల్లాహ్‌కి విన్నవించుకుంటాను.'' అప్పుడు అబూజహల్, అబ్దుల్లాహ్ బిన్ ఉమయ్యహ్'' ఓ అబూతాలిబ్ నీవు అబ్దుల్‌ముత్తలిబ్ మతాన్ని విడిచి పెడుతున్నావా? అని అన్నారు. చివరికి అవిశ్వాస స్థితిలోనే అతను మరణించారు. అప్పుడు ప్రవక్త (స) నన్ను అల్లాహ్ వారించేవరకు నేను అతని కోసం క్షమాపణ కోరుతూ ఉంటాను.'' అని అన్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. ఇందులో అవిశ్వాసుల కొరకు క్షమాపణ కోరుట, ప్రార్థించుట నిషేధించబడింది. (సహీబుఖారీ, కితాబుత్తఫ్‌సీర్) ఈ విషయంలో సూరేతౌబహ్, సూరే ఖిసస్ **156** వాక్యాలు అవతరించాయి.

**117** - తబూక్ యుద్ధం సందర్భంగా విశ్వాసుల వల్ల జరిగిన పొరపాట్లను గురించి దీనికి ముందు వాక్యంలో హెచ్చరించబడింది. కాని వారు పొరపాట్లు చేసిన తరువాత తమ తప్పులను తెలుసుకొని క్షమాపణ కోరారు. అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించి వారికి శుభవార్త తెలియజేసి అంతకు ముందు చేసిన పొరపాట్లను కూడా క్షమించబడ్డాయని ప్రకటించాడు, తబూక్ యుద్ధ సమయంలో ప్రవక్త (స) వల్ల ఒక పొరపాటు జరిగింది. దాన్ని గురించి 43 వ వాక్యంలో ప్రస్తావించబడింది. అదేమిటంటే కొందరు శక్తిసామర్థ్యాలు ఉండి కూడా యుద్ధంలో పాల్గొనకుండా ఉండేందుకు అనుమతి కోరారు. విశాల హృదయులైన ప్రవక్త (స) దయ తలచి అనుమతి ఇచ్చి వేసారు. ఇది ఒక సాధారణ పొరపాటు. అల్లాహ్ అన్సార్ల, ముహాజిర్లను కరుణించినపుడు ముందు తన ప్రవక్తకు కరుణానుగ్రహాలను ప్రసాదించాడు.

గడ్డు పరిస్థితి అంటే తబూక్ యుద్ధం ఎందుకంటే ఇందులో 700 కిలో మీటర్ల ప్రయాణం అంతులేని ఉష్ణోగ్రత అన్నపానీయాల, వాహనాల కొరత ఇంకా యుద్ధం మహా బలవంతమైన రూమ్ సైన్యంతో ఇలాంటి పరిస్థితుల్లో ప్రవక్త (స) కి తోడ్పడిన వారు ఈ కఠిన పరీక్షలో నెగ్గారు. మదీనా తిరిగి రాగానే దైవకరుణ వారికి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉంది. వాళ్ళ వల్ల జరిగిన తప్పులను క్షమించటం జరిగింది. ఇంకా వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. ఈ కఠిన పరీక్షలో కొందరు విశ్వాసులు బలహీనతకు గురయ్యే ప్రమాదం కూడ రానే వచ్చింది. కాని వారి నిజాయితీ వారి బలహీనత ప్రాబల్యం పొంది అల్లాహ్ వారిని క్షమించాడు.

118- వీరు కఅబ్ బిన్ మాలిక్, మురారబిన్ రబీ, హిలాల్ బిన్ ఉమయ్యహ్ మొదలైన వారు వీరు సత్య విశ్వాసులు. కాని సోమరితనం అశ్రద్ధ వల్ల తబూక్ యుద్ధం లో పాల్గొనలేకపోయారు. 106 వ వాక్యంలో ప్రస్తావించినట్లు వీరి వ్యవహారం వాయిదా వేయబడింది. ఈ వాక్యం వారి పశ్చాత్తాపం స్వీకరించబడిందనే శుభవార్త ఇచ్చింది.

కాబ్ బిన్ మాలిక్ ఆ ముగ్గురిలో ఒకరు. వీరి వృత్తాంతం బుఖారీ మరియు ఇతర హదీసు గ్రంథాలలో క్లుప్తంగా ఉంది. మేమిక్కడ దీన్ని గురించి సంక్షిప్తంగా తెలియపరుస్తున్నాము. ఈ ముగ్గురూ అశ్రద్ధగా వ్యవహరించారు. ఎలాంటి కారణంగా లేకుండా తబూక్ యుద్ధంలో వీరు పాల్గొనలేదు. ప్రవక్త (స) తబూక్ సంగ్రామం నుండి తిరిగివచ్చిన తర్వాత వెనుక ఉండి పోయిన వారందరూ సాకులు, కారణాలు తెలియజేసారు. కాని కఅబ్ బిన్ మాలిక్ వచ్చి వాస్తవం అంతా తెలియజేసారు. అప్పుడు ప్రవక్త (స) ''నీవు సత్యం పలికావు. వెళ్ళు అల్లాహ్ తీర్పు వచ్చే వరకు వేచి ఉండు'' అని అన్నారు. కఅబ్ (ర) ఇలా అంటున్నారు. ''నేను వెళ్ళిపోయాను. ఆ తరువాత నాకు తెలిసింది బద్ర్ యుద్ధంలో పాల్గొన్న మురారహ్‌బిన్ రబీ, హిలాల్ బిన్ ఉమయ్యహ్ ల వ్యవహారం కూడా నాలాంటిదే అని వాళ్ళిద్దరూ తమ ఇళ్ళలో కూర్చొని ఏడుస్తున్నారు. నేను ఇంటి నుండి బయటికి వెళ్ళేవాడ్ని. అయితే ప్రవక్త (స) ముస్లిములకు మా ముగ్గురితో మాట్లాడవద్దని ఆదేశించారు. అందువల్ల మాతో ఎవరూ మాట్లాడేవారు కారు. ఒకసారి నేను బజారు గుండా వెళ్తున్నాను.

గస్సాన్ రాజు వద్ద నుండి ఒక వ్యక్తి ఒక ఉత్తరం తీసుకొని వచ్చాడు. అందులో ఇలా వ్రాసి ఉంది. మీ సహచరుడు మీ పట్ల అన్యాయంగా ప్రవర్తించాడు. ఒకవేళ మీరు మా వద్దకు వస్తే మేము మిమ్మల్ని ఆదరిస్తాము. కఅబ్ (ర) ఇలా అంటున్నారు. నేను ఆ ఉత్తరాన్ని చదివాను.

ఇదీ ఒక పరీక్షయే అని భావించి ఆ ఉత్తరాన్ని పొయ్యిలో విసిరి వేసాను. నలభైరోజులు గడిచిన తర్వాత ప్రవక్త (స) భార్యకూ దూరంగా ఉండు అని నన్ను ఆదేశించారు. పుట్టింటికి వెళ్ళిపోమని అల్లాహ్ తీర్పు వచ్చేవరకు అక్కడ ఉండమని నేను నా భార్యతో అన్నాను. 50 రోజులు గడిచిపోయాయి. జీవించడం కష్టం అయిపోయింది. అకస్మాత్తుగా ఒక వ్యక్తి కేక వినబడింది. నా పశ్చాత్తాపం స్వీకరించబడిదనే శుభవార్త ఇవ్వడానికి ప్రజలు చేరుకున్నారు. నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళి సలామ్ చేసాను. ప్రవక్త (స) ముఖవర్చస్సు ప్రకాశవంతంగా మెరవసాగింది. ప్రవక్త (స) నాకు శుభవార్తనిస్తూ నీ జీవితంలో ఈ దినం చాలా గొప్పది అని అన్నారు. నా పశ్చాత్తాపం స్వీకరించబడిందనే సంతోషంలో నేను నా ధనాన్ని అల్లాహ్ మార్గంలో దానం చేస్తాను. అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స) కొంత నీ గురించి ఉంచుకో అని అన్నారు. ఖైబర్ లో లభించింది నేను ఉంచుకుంటాను. నేను సత్యం పలకడం వల్ల నా పశ్చాత్తాపం స్వీకరించబడింది. నా పశ్చాత్తాపంలో నేను బ్రతికున్నంతకాలం సత్యమే పలుకుతాను. అనేది కూడా చేరి ఉంది. (బుఖారీ)

ఈ ముగ్గురి వ్యవహారం, వీరితో మాట్లాడవద్దని ఆదేశించటం, ఇవన్నీ ఒక ప్రత్యేక సందర్భంలో జరిగాయి. ఇవన్నీ అల్లాహ్ సూచనల మేరకు జరిగాయి. ఎందుకంటే ప్రతి ఒక్కరిలో బలహీనతలు ఉంటాయి. ఎవరైనా నేరం చేస్తే దానికి తగిన శిక్ష కూడా పడింది. సలామ్‌కి సమాధానం ఇవ్వకపోవటం ఎలాంటి సందర్భంలోనూ జరగలేదు. అందువల్ల ఇది ఒక ప్రత్యేక సంఘటనగా మనం గుర్తించాలి. (దావతుల్ ఖుర్ఆన్)

121– ఒక వ్యక్తి ఏ విధంగానూ దేన్ని ఖర్చు చేసినా సరే అతనికి తప్పకుండా ప్రతిఫలం లభిస్తుంది. అంటే సత్కార్యానికి తగిన ప్రతిఫలం తప్పకుండా లభిస్తుంది. ఈ వాక్యం ద్వారా ఉస్మాన్ (ర) చాలా లాభం పొందారు. ఎందుకంటే తబూక్ యుద్ధం సందర్భంగా అతను చాలా ఖర్చు చేసారు. చాలా పెద్ద మొత్తాన్ని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసారు. ప్రవక్త (స) తబూక్ యుద్ధానికి వెళ్ళే ముందు ప్రసంగం చేసారు. అందులో ముస్లిములను యుద్ధానికి వెళ్ళేముందు ప్రసంగం చేసారు. అందులో ముస్లిములను యుద్ధానికి ప్రోత్సహించారు. ఉస్మాన్ (ర) 100 ఒంటెలతో పాటు వాటి పై వస్తువులకు నేను బాధ్యుణ్ణి అని అన్నారు. ప్రవక్త (స) మెంబరు పై నుండి ఒక మెట్టు క్రిందికి దిగి అల్లాహ్ మార్గంలో ధనం ఖర్చు చేయాలని ప్రోత్సహించారు. మళ్ళీ ఉస్మాన్ (ర) 100 ఒంటెలతోపాటు వాటిపై వస్తువుల బాధ్యత నాది అని ప్రకటించారు. అప్పుడు ప్రవక్త (స) సంతోషించి తన చేతిని ఊపుతూ ''నేటి తరువాత ఒక వేళ ఉస్మాన్ ఏ సత్కార్యం చేయకపోయినా అతనికి ఈ సత్కార్యమే చాలు. (అబ్దుల్లాహ్ బిన్ ఇమామ్ అహ్మద్)

ఈ సందర్భంగా ఉస్మాన్ (ర) 1000 అష్రఫీలు తెచ్చి ప్రవక్త (స) వొడిలో వేసారు ప్రవక్త వాటిని అటు ఇటూ చేస్తున్నారు ఇంకా ఇలా అన్నారు. ''నేటి తరువాత ఇబ్నెఅఫ్ఫాన్ యొక్క ఏ కార్యము హాని కలిగించదు. ప్రవక్త (స) వాటిని ఆ యుద్ధంలోనే ఖర్చు చేసారు. ఇంకా ఇలా అన్నారు. యుద్ధ వీరులు ఏ విధంగా ప్రయాణం చేస్తున్నారో ఆ విధంగానే వారి కొరకు ప్రతిఫలం లిఖించబడుతుంది.

ముజాహిద్ ఏ విధంగా అల్లాహ్ మార్గంలో ప్రయాణించి తన ఇంటికి దూరం అవుతాడో అదే విధంగా అల్లాహ్ కి చేరువవుతాడు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

122– మదీనా పట్టణానికి దూరంగా ఉన్నవారికి ప్రవక్త సమావేశాలలో పాల్గోవటం కష్టంగా ఉండేది. విద్య, శిక్షణ మొదలైన విషయాల్లో సమస్యలు తలెత్తుతూ ఉండేవి. ఒక వైపు ఇస్లాం పరిధి విశాలంగా తయారవుతూ వస్తుంది. ఇంకో వైపు విద్యా జ్ఞానాలు లేని నామమాత్రపు ముస్లిముల సంఖ్య అధికమవుతూ వస్తుంది. ఈ సమస్యల పరిష్కారమే ఈ వాక్యంలో తెలియపర్చబడింది.

అందరూ వచ్చి విద్యనభ్యసించడం సాధ్యంకాదు. అందువల్ల ప్రతి వర్గానికి చెందిన కొంతమంది వచ్చి విద్యనభ్యసించి తిరిగి తమ ప్రాంతాలకు వెళ్ళి ఇతరులకు నేర్పగలరు. ఫలితంగా దైవ అవిధేయత, దైవాజ్ఞోల్లంఘనకు దూరంగా ఉండగలరు.

దీన్నుండి ఉత్పన్నమయ్యే ప్రధాన ఆదేశాలు.

(1) ధార్మిక విద్యకు ప్రధాన ప్రాముఖ్యత ఉంది. ధార్మిక జ్ఞానం లేనివారు సరైన ఇస్లామీయ జీవితాన్ని అవలంభించలేరు. స్థిరంగా ఉండలేరు. ధార్మిక జ్ఞానం లేకపోతే పాపాలకు, అవిశ్వాసానికి, కాపట్యానికి గురికావలసి వస్తుంది. ఈ కారణంగానే ముస్లిములు ధార్మిక జ్ఞాన వ్యాప్తికి, ధర్మావగాహనకు, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సందేశ ప్రచారానికి శక్తి మేరకు కృషి చేయాలి.

(2) ధర్మజ్ఞాన వ్యాప్తికి పరిస్థితులను బట్టి అనేకమార్గాలు అవలంభించవచ్చును. అందులో ఒకటి విద్యాబోధన, శిక్షణ, కొరకు కేంద్రాలు స్థాపించాలి. అక్కడ వివిధ ప్రాంతాలకు చెందినవారు విద్యనభ్యసించాలి. ఆ తరువాత తమ ప్రాంతాలకు వెళ్ళి సామాన్య ప్రజలకు ధర్మజ్ఞానం బోధించాలి. ప్రస్తుత కాలంలో ఈ బాధ్యత ప్రాంతీయ ప్రాతిపదికన సాధ్యమవుతుంది. ఉదా. మసీదుల్లో ఖుర్ఆన్, హదీస్ బోధనల పరంపర, సమావేశాలు, సభలు, విద్యాలయాలు మొదలైనవి.

123- ఈ వాక్యంలో అల్లాహ్ ముందు మదీనాకు దగ్గరగా ఉన్న అవిశ్వాసులతో యుద్ధం చేయమని వారు ఇస్లాం స్వీకరించిన తరువాత ఇంకా ముందుకు పోయి వారి తరువాత ఉన్న వారితో యుద్ధం చేయమని ఆదేశించాడు. ప్రవక్త (స) చివరి కాలంలోనే అరబ్ ప్రాంతం నుండి విగ్రహారాధన అదృశ్యమైపోయింది. గ్రంథప్రజలలో సందేశ ప్రచార నిమిత్తం తబూక్ వరకు వెళ్ళడం జరిగింది. అక్కడ ఇరవై రోజులు ఉండి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ యుద్ధం వల్ల ఇస్లాంకి అనేక లాభాలు కలిగాయి. వాటిని పైన పేర్కోనడం జరిగింది. ప్రవక్త (స) మరణానంతరం ఖలీఫాలు తమ కాలాలలో ఈ పరంపరను కొనసాగించి ఉర్దున్, షామ్, ఇరాఖ్, పారిస్, లు ఇస్లాం ఆధీనంలోనికి వచ్చేసాయి.

ఇస్లాం పతాకం అన్ని వైపులా రెప రెప లాడింది. ఈ విధంగా ధన సంపదలు ప్రసాదించబడ్డాయి.

వాక్యం చివరిలో అల్లాహ్ అవిశ్వాసులకు వ్యతిరేకంగా పోరాడమని కఠినంగా ప్రవర్తించమని లేకపోతే విపత్కర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తోందని హెచ్చరించాడు. ముస్లిం సాటి ముస్లింతో సున్నితంగా వ్యవహరిస్తాడు. అవిశ్వాసులతో కఠినంగా వ్యవహరిస్తాడు. అల్లాహ్ (త) అనేక వాక్యాల్లో దీని గురించే హెచ్చరించాడు.

126- ఈ వాక్యంలో కపటాచారులనుద్దేశించబడి ఉంది. కాని దీని ఆదేశం అందరికీ వర్తిస్తుంది. ఒక వ్యక్తి జీవితమైనా, ఒక సంఘం జీవితమైనా, వినాశనం వెనుక ఆలోచిస్తే వారి వినాశనం వారిపై అకస్మాత్తుగా వచ్చిపడలేదు. చాలా కాలంగా వారి పై తిరుగుతూ ఉండేది. కాని వారిపై పడలేదు. తన రాక గురించి సూచనలు పంపిస్తూ ఉంది. కాని ఈ హెచ్చరికలన్నీ వ్యర్థమైన తర్వాత అప్పటికీ వారు తమ పాపకార్యాల నుండి ప్రక్కకు తొలగకపోతే అప్పుడు అది వారిపై వచ్చి పడింది. ఎందుకంటే ఇదే వారి చావునుండి తప్పించుకోవటం ఎంత మాత్రం సాధ్యం కాదు. 34-7 చూడండి.

అల్లాహ్ యొక్క మానసిక ఆదేశాలు కూడా శారీరక ఆదేశాల్లాంటివే అనారోగ్యం లో పత్యం పాటించకపోతే వెంటనే చనిపోరు. కాని చావు సూచనలు మొదలవుతాయి. వెంటనే జాగ్రత్త పడితే చావు ప్రయాణం ఆగిపోతుంది. ఇదే విధంగా వ్యక్తుల, సంఘాల పట్ల ప్రవర్తించటం జరుగుతుంది. అదృష్టం మరియు దురదృష్టం ఇలాంటివే గుణపాఠాన్ని నేర్చుకున్న వారు తప్పించుకుంటారు. అహంకారంగా ప్రవర్తించిన వారు నాశనమౌతారు. ఈ వాస్తవాన్నే ఖుర్ఆన్ అనేకచోట్ల వివరంగా తెలియపర్చింది.

128- ప్రవక్త (స) ను అవతరింపజేయడం ముస్లిం సమాజం పై అల్లాహ్ యొక్క గొప్ప అనుగ్రహం . ఈ సూరాలో ఈ విషయాన్నే ప్రధానాంశంగా ప్రస్తావించబడింది. అల్లాహ్ (త) అరబ్ జాతులన్నింటినీ ఉద్దేశించి తన సందేశ ప్రచారం కొరకు మీ పై దయచేసి మీ నుంచే, మీ భాష మాట్లాడే ఒక వ్యక్తిని ఎన్నుకున్నాడు. ప్రవక్త (స) కి అరబ్ వంశాలన్నింటితో సంబంధం ఉండేదని ఇబ్నే అబ్బాస్ (ర) ఉల్లేఖించారు.

# సూరే యూనుస్ పరిచయం

సూరే యూనుస్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 109 వాక్యాలు, 11 రుకూలు గలవు.

సూరేయూనుస్ లో వివేకపూరితమైన వాక్యాలు ఉన్నాయి. అవిశ్వాసులు దీన్ని అనుగ్రహంగా భావించి సత్యాన్ని అనుసరిస్తే వారికే లాభం కలిగేది. ఎందుకంటే ఈ సూరాలో అల్లాహ్ (త) పాపకార్యాలు చేసే వారికి ఉభయలోకాల వినాశనం ఉందని హెచ్చరించాడు. మరియు సత్యాన్ని స్వీకరించేవారికి, సత్కార్యాలు చేసే వారికి ఇహ, పరలోకాల సాఫల్యం ఉందని శుభవార్త ఇవ్వబడింది.

సూరే యూనుస్ నుండి సూరే నూర్ వరకు ప్రవక్త (స) యొక్క సందేశ ప్రచారం వల్ల సత్యాసత్యాల మధ్య ఉన్న ఘర్షణ చివరికి ప్రవక్త (స) మరియు విశ్వాసుల సాఫల్యం, విజయంగా మరియు అవిశ్వాసుల అవమానం, ఓటమిగా ముగుస్తుందని ప్రస్తావించబడింది. ఇంకో విధంగా ఇందులో అవిశ్వాసులకు హెచ్చరిక, ప్రవక్తా (స) మరియు సహాబాలకు శుభవార్త ఉంది. విశ్వాసానికి సంబంధించిన అనేక వాస్తవాలను అవిశ్వాసుల ముందు ఉంచడం జరిగింది. సత్యం మీ వద్దకు వచ్చిందని దాని పట్ల మీ ప్రవక్త ఇదే విధంగా ఉంటే విపత్కర పరిణామాలను చవి చూడవలసి ఉంటుందని హెచ్చరించటం జరిగింది. మీకు పూర్వం ప్రవక్తలను తిరస్కరించిన వారి గతి ఏమైందో వాటి చిహ్నాలు మీ దేశంలో ఉన్నాయని అదే గతి మీకు కూడా పడుతుందని తెలియపర్చబడింది.

ప్రవక్త (స) కూ, సహాబాలకూ సహనం పాటించమని, స్థిరంగా ఉండమని , దైవభీతితో మెలగమని, మీరు తీసుకు వచ్చిన సత్యం ఫలితంగా మీకు సాఫల్యం తథ్యమని ధైర్యం చెప్పబడింది. విశ్వ రహస్యాలన్నీ, వాస్తవాలన్నీ మీకు తోడుగా ఉన్నాయని అయితే సాఫల్యం వరకు వెళ్ళే మార్గం, కష్టసుఖాలతో, కఠిన పరీక్షలతో కూడుకొని ఉందని తెలవియ్యబడింది. వీటి గుండా ప్రతి ఒక్కరూ వెళ్ళడం జరుగుతుంది. వీటిని దాటిన వారికి ఉభయ లోకాల సాఫల్యం తప్పకుండా లభిస్తుంది.

ఈ సూరా వాస్తవాన్ని ఇంకోవిధంగా తెలియజేయడం జరిగింది. ''ప్రజలను హెచ్చరించండి. విశ్వాసులకు వారి ప్రభువు వద్ద వాస్తవ గౌరవం ఉన్నతస్థానం ఉందనే శుభవార్తను తెలియజేయండి. అయితే అవిశ్వాసులు ఇది స్పష్టమైన మాయే అని అన్నారు. (యూనుస్-2) సూరేహూద్‌లో దీన్ని ఈ విధంగా స్పష్టపరచబడింది. ''చివరికి సాఫల్యం కేవలం దైవభీతి పరులకే లభిస్తుంది. (హూద్-49) నిస్సందేహంగా దైవభీతి పరులే స్థిరంగా ఉంటారు. అల్లాహ్ సత్కార్యం చేసే వారి ప్రతి ఫలాన్ని వృధా చేయడు. (యూసుఫ్-90) సూరే రఅద్‌లో సహనం, దైవభీతి గురించి వివరంగా ప్రస్తావించబడింది. ''ఎవరు తమ ప్రభువు ప్రీతి కొరకు నిమగ్నమయి ఉంటారో, నమాజ్ స్థాపిస్తారో, మేము ఇచ్చిన దానిలో నుండి రహస్యంగా బహిరంగంగా ఖర్చు చేస్తారో మరియు చెడును మంచి ద్వారా నిర్మూలిస్తారో వీరి కొరకే తీర్పు దినం సాఫల్యం ఉంది. (రఅద్-22) సూరే ఇబ్రాహీమ్‌లో తౌహీద్ వచనం వైపు సూచించబడింది. ఇదే ఉభయులోకాల్లోనూ విశ్వాసులకు స్థిరత్వాన్ని ప్రసాదిస్తుంది. ''అల్లాహ్ విశ్వాసులకు ఇహపరలోకాల్లో తన హక్కు ద్వారా స్థిరత్వాన్ని ప్రసాదిస్తాడు. మరియు అత్యాచారులకు ఘోర అవమానానికి గురి చేస్తాడు. (ఇబ్రాహీమ్ - 27) సూరే నహల్‌లో ఇలా ఉంది. సత్కార్యం చేసే వారి కొరకు ఈ లోకంలో మంచి ప్రతిఫలం మరియు పరలోకంలో అంతకన్నా మంచిది ఉంది. ఎంతో బాగుంది దైవభీతి పరుల నివాసం. (నహల్-30) సూరే బనీ ఇస్రాయిల్ లో ఇలా ఉంది. ఖుర్‌ఆన్ సూచించిందే రుజుమార్గం అవుతుందని, ఈ మార్గాన్ని అనుసరించే వారికే ఉభయలోకాల సాఫల్యం శుభవార్త ఉంది. ఇంకా పరలోకాన్ని విశ్వసించని వారి కొరకు మేము కఠిన శిక్షను ఏర్పాటు చేసి ఉంచాము. (బనీ ఇస్రాయిల్ - 9,10)

సూరే అంబియాలో ఇలా ఉంది. ''మేము జబూర్ గ్రంథంలో హితబోధ చేసిన తర్వాత పుణ్యాత్ములైన మా దాసులే భూమికి వారసులగుదురని వ్రాసి పెట్టాము. (అంబియా-105) . సూరే నూర్‌లో ఇంకా స్పష్టంగా వివరించబడింది. మీలో విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి అల్లాహ్ చేసిన వాగ్దానం ఇలా ఉంది.'' ఆయన వారిని వారికి పూర్వం గతించిన ప్రజలను చేసిన విధంగా భూమి పై ప్రతినిధులుగా చేస్తాడు. అల్లాహ్ వారి కైఅంగీకరించిన వారి ధర్మాన్ని వారి కొరకు పటిష్టమైన పునాదులపై స్థాపిస్తాడు. వారి ప్రస్తుత భయాన్ని ప్రశాంత స్థితిగా మారుస్తాడు. (నూర్ - 55)

---

అనంత కృపాశీలుడు అపార కరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

1-20 అనువాదం

(1) అలిఫ్ లామ్ రా ఈ వాక్యాలు వివేకంతోనూ విజ్ఞానంతోనూ నిండి ఉన్న గ్రంథంలోనివి. (2) ఏమరపాటుకు గురయిన ప్రజలను హెచ్చరించు అనీ, విశ్వసించినవారికి తమ ప్రభువు వద్ద వాస్తవమైన గౌరవమూ, సాఫల్యమూ ఉన్నాయనే శుభవార్త తెలుపు అనీ మేము స్వయంగా వారిలోని ఒక వ్యక్తి వైపు వహీని పంపించటం ప్రజలకు ఆశ్చర్యకరమైన విషయంగా అనిపిస్తుందా ? తిరస్కారులు'' ఇతడు మహా మాంత్రికుడు'' అని అన్నారు. (3) యదార్థంగా ఆకాశాలనూ, భూమినీ ఆరు దినములలో సృష్టించి, అటు పిమ్మట రాజ్యపీఠాన్ని అలంకరించి విశ్వ వ్యవహారాలను నడుపుతున్నవాడే మీ ప్రభువు. ఆయన అనుమతి ఇస్తే తప్ప ఎవరూ సిఫారసు చేయలేరు. ఆ అల్లాహ్‌యే మీ ప్రభువు. కనుక మీరు ఆయన్నే ఆరాధించండి. మీరింకా అర్థం చేసుకోరా ? (4) ఆయన వైపునకే మీరంతా మరలిపోవలసి ఉంది. అల్లాహ్ వాగ్దానం తిరుగులేనిది. నిస్సందేహంగా సృష్టిని ఆయనే ప్రారంభిస్తాడు. రెండోసారి మళ్ళీ ఆయనే సృష్టిస్తాడు. విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి న్యాయంగా ప్రతిఫలం ప్రసాదించటానికి అవిశ్వాస వైఖరిని అవలంభించిన వారి కొరకు సలసల కాగేనీరు త్రాగటానికి, వ్యధాభరితమైన శిక్ష ఉన్నాయి. వారు తిరస్కరిస్తూ ఉన్న దానికి ఫలితంగా. (5) సూర్యుణ్ణి కాంతివంతంగా చేసినవాడూ, చంద్రున్ని వెలుగు ప్రసాదించిదానికి తరిగే పెరిగే దశలను నిర్ణయించిన వాడూ ఆయనే తద్వారా మీరు సంవత్సరాల, తేదీల లెక్కను తెలుసుకోవాలని. అల్లాహ్ ఇదంతా ఉద్దేశపూర్వకంగానే సృష్టించాడు. జ్ఞానం గలవారి కొరకు ఆయన తన సూచనలను స్పష్టంగా తెలియపరుస్తున్నాడు.

(١٠) سُوْرَةُ يُوْنُسَ مَكِّيَّةٌ (٥١)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْحَكِيْمِ ۝ اَكَانَ لِلنَّاسِ
عَجَبًا اَنْ اَوْحَيْنَآ اِلٰى رَجُلٍ مِّنْهُمْ اَنْ اَنْذِرِ النَّاسَ
وَبَشِّرِ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنَّ لَهُمْ قَدَمَ صِدْقٍ عِنْدَ
رَبِّهِمْ ؕ قَالَ الْكٰفِرُوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ مُّبِيْنٌ ۝
اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَ الْاَرْضَ فِيْ
سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ يُدَبِّرُ الْاَمْرَ ؕ مَا
مِنْ شَفِيْعٍ اِلَّا مِنْ بَعْدِ اِذْنِهٖ ؕ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ
فَاعْبُدُوْهُ ؕ اَفَلَا تَذَكَّرُوْنَ ۝ اِلَيْهِ مَرْجِعُكُمْ جَمِيْعًا ؕ
وَعْدَ اللّٰهِ حَقًّا ؕ اِنَّهٗ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ لِيَجْزِيَ
الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ بِالْقِسْطِ ؕ وَالَّذِيْنَ
كَفَرُوْا لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيْمٍ وَّعَذَابٌ اَلِيْمٌۢ بِمَا كَانُوْا
يَكْفُرُوْنَ ۝ هُوَ الَّذِيْ جَعَلَ الشَّمْسَ ضِيَآءً وَّ الْقَمَرَ
نُوْرًا وَّ قَدَّرَهٗ مَنَازِلَ لِتَعْلَمُوْا عَدَدَ السِّنِيْنَ وَ
الْحِسَابَ ؕ مَا خَلَقَ اللّٰهُ ذٰلِكَ اِلَّا بِالْحَقِّ ۚ يُفَصِّلُ
الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ۝ اِنَّ فِي اخْتِلَافِ الَّيْلِ

(6) నిస్సందేహంగా రాత్రీపగల నిరంతర పరిభ్రమణంలో, భూమ్యాకాశాలలో అల్లాహ్ సృష్టించిన ప్రతి వస్తువులో దైవభీతి గల వారి కొరకు సూచనలు ఉన్నాయి. (7) నిస్సందేహంగా మమ్మల్ని కలుసుకోవాలని ఆశించని వారూ, ప్రాపంచిక జీవితంతో సంతోషంగా ఉన్నవారూ, దానితోనే తృప్తి చెందిన వారూ, ప్రాపంచిక జీవితంతో సంతోషంగా ఉన్నవారూ, దానితోనే తృప్తి చెందిన వారూ, మా సూచనల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నవారూ (8) ఇటువంటి వారి నివాస స్థలం నరకం మాత్రమే శ్రమించిన దానికి ఫలితంగా. (9) యదార్థంగా విశ్వసించి సత్కార్యాలు చేసిన వారిని వారి ప్రభువు వారి విశ్వాసం కారణంగా వారికి మార్గ దర్శకత్వం చేస్తాడు. భోగభాగ్యాలతో నిండి ఉన్న స్వర్గవనాలలో వారి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. (10) అందులో వారు ఓ దేవా ! నీవు పవిత్రుడవు అని స్తుతిస్తారు. పరస్పరం శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తారు. వారి ప్రతి మాటకు ముగింపు ఇలా ఉంటుంది. స్తోత్రమంతా సకలలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే. (11) ప్రజలు మంచిని కోరడం లో తొందరపడినట్లు అల్లాహ్ వారికి చెడు కలిగించడంలో అంతే తొందరపడితే వారి వ్యవధి ఎప్పుడో పూర్తయి ఉండేది. అందువల్లే మేము మమ్మల్ని కలుసుకునే ఉద్దేశం లేని వారిని తమ తలబిరుసుతనంలో భ్రష్టులై తిరగటానికి వదలి పెడతాము. (12) మానవుడికి కష్టకాలం దాపురించినపుడు నిలబడీ, కూర్చుండీ, పరుండీ మాకు మొరపెట్టుకుంటాడు. కాని మేము అతడి ఆపదను తొలగించిన వెంటనే అతడు ఎన్నడూ, తనకు కలిగిన ఏ కష్టకాలంలో నూ మాకు మొరపెట్టుకోని విధంగా ప్రవర్తిస్తాడు. ఈ విధంగా మితిమీరి ప్రవర్తించే వారికి వారి చేష్టలు ఆకర్షణీయంగా చెయ్యబడ్డాయి. (13) మీకు పూర్వం జాతులను మేము నాశనం చేసాము. వారు దుర్మార్గంగా ప్రవర్తించినందుకు. వారి ప్రవక్తలు వారి వద్దకు స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చినపుడు వారు విశ్వసించనే లేదు. ఈ విధంగా మేము దోషులను శిక్షిస్తాము. (14) వారి తరువాత మేము మీకు భూమి పై ప్రతినిధులుగా నియమించాము. మీరెలా ఆచరిస్తారో చూద్దామని (15) వారికి మా స్పష్టమైన వాక్యాలను వినిపించినపుడు మమ్మల్ని కలిసే నమ్మకం లేని వారు ఇలా అంటారు. ''దీనికి బదులుగా

وَالنَّهَارِ وَمَا خَلَقَ اللّٰهُ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يَّتَّقُوْنَ ۝ اِنَّ الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا وَرَضُوْا
بِالْحَيٰوةِ الدُّنْيَا وَاطْمَاَنُّوْا بِهَا وَالَّذِيْنَ هُمْ عَنْ اٰيٰتِنَا
غٰفِلُوْنَ ۝ اُولٰٓئِكَ مَاْوٰىهُمُ النَّارُ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝
اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ يَهْدِيْهِمْ رَبُّهُمْ
بِاِيْمَانِهِمْ ۚ تَجْرِيْ مِنْ تَحْتِهِمُ الْاَنْهٰرُ فِيْ جَنّٰتِ
النَّعِيْمِ ۝ دَعْوٰىهُمْ فِيْهَا سُبْحٰنَكَ اللّٰهُمَّ وَتَحِيَّتُهُمْ
فِيْهَا سَلٰمٌ ۚ وَاٰخِرُ دَعْوٰىهُمْ اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ
الْعٰلَمِيْنَ ۝ وَلَوْ يُعَجِّلُ اللّٰهُ لِلنَّاسِ الشَّرَّ اسْتِعْجَالَهُمْ
بِالْخَيْرِ لَقُضِيَ اِلَيْهِمْ اَجَلُهُمْ ۚ فَنَذَرُ الَّذِيْنَ لَا
يَرْجُوْنَ لِقَآءَنَا فِيْ طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ۝ وَاِذَا مَسَّ
الْاِنْسَانَ الضُّرُّ دَعَانَا لِجَنْۢبِهٖٓ اَوْ قَاعِدًا اَوْ قَآئِمًا ۚ
فَلَمَّا كَشَفْنَا عَنْهُ ضُرَّهٗ مَرَّ كَاَنْ لَّمْ يَدْعُنَآ اِلٰى
ضُرٍّ مَّسَّهٗ ۚ كَذٰلِكَ زُيِّنَ لِلْمُسْرِفِيْنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝
وَلَقَدْ اَهْلَكْنَا الْقُرُوْنَ مِنْ قَبْلِكُمْ لَمَّا ظَلَمُوْا ۙ وَ
جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ وَمَا كَانُوْا لِيُؤْمِنُوْا ۚ
كَذٰلِكَ نَجْزِي الْقَوْمَ الْمُجْرِمِيْنَ ۝ ثُمَّ جَعَلْنٰكُمْ
خَلٰٓئِفَ فِي الْاَرْضِ مِنْۢ بَعْدِهِمْ لِنَنْظُرَ كَيْفَ
تَعْمَلُوْنَ ۝ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيَاتُنَا بَيِّنٰتٍ ۙ قَالَ
الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا ائْتِ بِقُرْاٰنٍ غَيْرِ هٰذَآ
اَوْ بَدِّلْهُ ۚ قُلْ مَا يَكُوْنُ لِيْٓ اَنْ اُبَدِّلَهٗ مِنْ تِلْقَآئِ
نَفْسِيْ ۚ اِنْ اَتَّبِعُ اِلَّا مَا يُوْحٰٓى اِلَيَّ ۚ اِنِّيْٓ اَخَافُ اِنْ
عَصَيْتُ رَبِّيْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝ قُلْ لَّوْ شَآءَ
اللّٰهُ مَا تَلَوْتُهٗ عَلَيْكُمْ وَلَآ اَدْرٰىكُمْ بِهٖ ۖ فَقَدْ
لَبِثْتُ فِيْكُمْ عُمُرًا مِّنْ قَبْلِهٖ ۚ اَفَلَا تَعْقِلُوْنَ ۝ فَمَنْ
اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ۚ

إِنَّهُ لَا يُفْلِحُ الْمُجْرِمُونَ ۝ وَيَعْبُدُونَ مِن
دُونِ اللَّهِ مَا لَا يَضُرُّهُمْ وَلَا يَنفَعُهُمْ وَيَقُولُونَ
هَٰؤُلَاءِ شُفَعَاؤُنَا عِندَ اللَّهِ ۚ قُلْ أَتُنَبِّئُونَ اللَّهَ بِمَا
لَا يَعْلَمُ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ ۚ سُبْحَانَهُ وَتَعَالَىٰ
عَمَّا يُشْرِكُونَ ۝ وَمَا كَانَ النَّاسُ إِلَّا أُمَّةً وَاحِدَةً
فَاخْتَلَفُوا ۚ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِن رَّبِّكَ لَقُضِيَ
بَيْنَهُمْ فِيمَا فِيهِ يَخْتَلِفُونَ ۝ وَيَقُولُونَ لَوْلَا
أُنزِلَ عَلَيْهِ آيَةٌ مِّن رَّبِّهِ ۖ فَقُلْ إِنَّمَا الْغَيْبُ
لِلَّهِ فَانتَظِرُوا إِنِّي مَعَكُم مِّنَ الْمُنتَظِرِينَ ۝

మరొక ఖురాను తీసుకురా లేదా ఇందులో సవరణలు చెయ్యి. '' ప్రవక్తా ! ఇలా అను'' ఇందులో నా అంతట నేను మార్పులు చేర్పులూ చెయ్యటం నా పని ఎంత మాత్రం కాదు. నేను కేవలం నా వద్దకు పంపబడే వహీని మాత్రమే అనుసరిస్తున్నాను. ఒకవేళ నేను నా ప్రభువు పట్ల అవిధేయత చూపితే ఒక పెద్ద భయంకరమైన శిక్షపడే దినానికి నేను భయపడుతున్నాను. (16) ఇలా అను ''అల్లాహ్ సంకల్పం ఇదే అయితే నేను ఈ ఖురానును మీకు ఎన్నటికీ వినిపించి ఉండేవాణ్ణి కాదు. అల్లాహ్ దాన్ని గురించి మీకు తెలిపి ఉండేవాడే కాదు. ఈ గ్రంథం అవతరించక ముందు నేను మీ మధ్య ఎంతో కాలాన్ని గడిపాను. మీరు బుద్ధిని ఉపయోగించరా ? (17) అబద్ధాన్ని సృష్టించి దానిని అల్లాహకు అంటగట్టేవాడి కంటే లేదా అల్లాహ్ యొక్క సత్యమైన వాక్యాలను ధిక్కరించే వాడి కంటే పరమ దుర్మార్గుడెవడుంటాడు ? నిశ్చయంగా దోషులు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు.

(18) వీరు అల్లాహ్‌ను వదలి తమకు నష్టంగానీ, లాభం గానీ చేకూర్చలేని వారిని పూజిస్తున్నారు. ఇంకా ఇలా అంటున్నారు. ''వారు అల్లాస్ వద్ద మా కొరకు సిఫారసు చేస్తారు.'' ప్రవక్తా ! ఇలా అను . ఆకాశాల్లో గానీ భూమిలో గానీ అల్లాహ్‌కు తెలియని విషయాన్ని గురించి ఆయనకు మీరు తెలుపుతున్నారా ?'' ఆయన పరిశుద్ధుడు. వీరు సాటి కల్పించే వాటికి అతీతుడూ, ఉన్నతుడూను. (19) ప్రారంభంలో మానవులందరూ ఒకే సంఘంగా ఉండేవారు. తరువాత విభేధాలకు గురయ్యారు. నీ ప్రభువు తరఫు నుండి ముందు గానే ఒక విషయం నిర్ణయించబడకుండా ఉన్నట్లయితే వారు పరస్పరం విభేదాలకు గురయిన విషయాన్ని గురించి ఎప్పుడో తీర్పు జరిగి ఉండేది. (20) ''ఈ ప్రవక్త పై ఇతని ప్రభువు తరఫు నుండి ఏ సూచనైనా ఎందుకు అవతరింపజెయ్యబడలేదు.'' ? అని వారు అన్న దానికి నీవు ఇలా బదులివ్వు. '' అగోచరాలన్నింటికీ యజమాని, అల్లాహ్ మాత్రమే సరే నిరీక్షించండి. నేను కూడా మీతో పాటు నిరీక్షిస్తాను.

<u>వాక్యాల సంబంధం :</u> వెనుకటి వాక్యాల్లో సత్యాన్ని తిరస్కరించే వారి కొరకు వ్యధాభరితమైన శిక్ష ఉందని, ప్రస్తావించబడింది. అప్పుడు అవిశ్వాసులు ఒక వేళ వాస్తవం ఇదే అయితే ఆ శిక్ష మా పై ఎందుకు రాదు ? అని అన్నారు. దీనికి అల్లాహ్ శిక్షించడానికి తొందరపడడనీ, అల్లాహ్ మానవునికి వ్యవధి ఇస్తూ పోతాడనీ సమాధానం ఇవ్వబడింది.

మానవుడు కఠిన శిక్ష కొరకు తొందరపాటు ప్రదర్శిస్తాడనీ, కానీ అల్లాహ్ శిక్ష రాగానే పెడబొబ్బలు పెడతాడనీ, మృదువుగా ప్రవర్తిస్తే మళ్ళీ అహంకారం ప్రదర్శిస్తాడు.

ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులు శిక్షకు సంబంధించిన సూచనలు కోరుతున్నారనీ, అవి చూపిస్తే విశ్వసిస్తామని అంటున్నారనీ శిక్షను చూడగానే విధేయత పాటిస్తారనీ, శిక్షను తొలగించగానే అహంకారంగా విగ్రహారాధన వైపు మొగ్గు చూపుతున్నారనీ పేర్కొనబడింది.

1-20 వాక్యాల వ్యాఖ్యానం :

1- ఇవి విడి అక్షరాలు వీటి అర్థం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఇందులో అరబ్ భాషా పండితులకు ఛాలెంజ్ చేయబడింది. ఈ ఖుర్‌ఆన్ ఈ అక్షరాలతోనే నిర్మించబడింది. మీకు ఇందులో ఏ మాత్రం అనుమానం ఉన్నా మీరూ ఇలాంటి గ్రంథం తెచ్చి చూపించండి. ఇతర వివరాలకు (బఖరహ్ 1,2) చూడండి.

అంటే ప్రజల విబేధాలకు ప్రజల మధ్య తీర్పు చెప్పేది. అంటే అల్లాహ్ న్యాయంగా ధర్మంగా తీర్పు చేస్తాడు.
5- సృష్టిలోని ప్రతి వస్తువూ అల్లాహ్ శక్తి యుక్తులనూ, అతని అధికారాన్ని నిరూపిస్తున్నాయి. ఆయన సూర్యుని కిరణాల ద్వారా వెలుగును వ్యాపింపజేసాడు. మరియు చంద్రుని కిరణాల వల్ల వెన్నెలను వ్యాపింపజేసాడు. ఇవే కాక భూమ్యాకాశాలూ, నక్షత్రాలూ, ఇంకా అనేక సృష్టితాలు ఉన్నాయి. సూర్యుడు, చంద్రుడూ నక్షత్రాలు పగలూ, రాత్రి, సంవత్సరాలూ, నెలలూ, దినములూ, ఇవన్నీ అల్లాహ్ అధ్భుతాలే ప్రతి వస్తువుల్లో అల్లాహ్ వివేకం ఇమిడి ఉంది. ఈ విశ్వంలోని ప్రతి వస్తువునూ అల్లాహ్ ఒక ఉద్దేశంతో సృష్టించాడు. ఒక చోట ఇలా ఉంది. మేము జ్ఞానుల కొరకు సూచనలను స్పష్టపరుస్తూ ఉంటాము. దీని వల్ల జ్ఞానుల ప్రాముఖ్యత, గొప్పతనం, ఉన్నతస్థానం బహిర్గతమవుతుంది.

6- అంటే రాత్రిపగలు నిరంతరం వస్తూ పోతూ ఉంటాయి. ఈ క్రియ ఒక్క నిమిషం ముందు గానీ వెనుక గానీ జరుగదు. విశ్వంలోని ప్రతి వస్తువూ అల్లాహ్ గొప్పతనాన్నీ, పరిశుద్ధతనూ, చాటుతుంది. ఇవన్నీ అల్లాహ్ అధికారానికి గొప్పతనానికీ సూచనలు.

ఒక హదీసులో ఇలా ఉంది. జాబిర్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు '' స్వర్గవాసులపై సుబ్‌హానల్లాహ్, అల్‌హమ్‌దులిల్లాహ్‌లను మానవుని శ్వాసలో విధిస్తాము. (ముస్లిమ్)

11- అంటే ప్రజలు ప్రవక్తలతో నీవు దేన్ని గురించి చెప్పి భయపెడుతున్నావో దాన్ని తీసుకురా అని ఛాలెంజ్ చేసేవారు. ఒక వేళ అల్లాహ్ శాపాలు అంగీకరిస్తే ఎవరూ సజీవంగా ఉండేవారు కారు. ఒక హదీసులో జాబిర్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''మిమ్మల్ని మీరు, మీ సంతానాన్ని, మీ సంపదలనూ శపించకండి. మీరు శపించినపుడు అల్లాహ్ దాన్ని స్వీకరిస్తే మీరు సర్వ నాశనం అయిపోతారు. (అబూదావూద్)

12- సాధారణంగా ఇది మానవుని వాస్తవ గుణం . చాలా మంది ముస్లిములు దీన్ని అవలంభిస్తున్నారు. ఒక చోట అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు. '' కష్టం కలిగితే మమ్మల్ని ప్రార్థించటం మొదలు పెడతాడు. సామాన్య పరిస్థితుల్లో మానవుడు అల్లాహ్ అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతూ ఉండాలి. దీని వల్ల రాబోయే కష్టంగా నీ నష్టం గానీ దూరమయ్యే అవకాశం ఉంది. కష్టాలు వచ్చినా అల్లాహ్‌నే ప్రార్థించాలి. కష్టాలు దూరమయినా అల్లాహ్‌కే కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

15- ఈ వాక్యంలో దైవ దౌత్యం పై వారి మూడవ అనుమానానికి సమాధానం ఇవ్వబడింది. అవిశ్వాసుల ప్రవక్త (స) తాను స్వయంగా ఖుర్‌ఆన్ వ్రాసి తీసుకు వస్తున్నారని ఆరోపణలు చేసే వారు. ఈ ఖుర్‌ఆన్ కి బదులు ఇంకో ఖుర్‌ఆన్ తీసుకు రమ్మని ఎగతాళి చేసేవారు. అందులో మా విగ్రహాల గురించి ఎలాంటి చెడు ఉండకూడదని, లేదా దీన్నే మార్పులు చేసి అభ్యంతరకరమైన వాక్యాలను తీసి వేయమని వత్తిడి చేసేవారు. సమాధానంగా అల్లాహ్(త) తన ప్రవక్తతో ఓ ప్రవక్తా ! ఇలా అను '' నేను కేవలం వహీని మాత్రమే అనుసరిస్తున్నానని నేను స్వయంగా అందులో ఎలాంటి హెచ్చుతగ్గులు చేయలేను''. అని ఆదేశించడం జరిగింది. (రాజీ)

16- ఈ వాక్యానికి పై సమాధానంతోనూ సంబంధం ఉంది. నా పూర్తి జీవితం మీ ముందు ఉంది. ఈ కాలంలో నేను ఎవరి వద్దనూ విద్యనభ్యసించలేదు. నేను ఏనాడూ అసత్యం పలుకలేదు. మీరందరూ నన్ను ''అమీన్'' అని పిలిచేవారు. అకస్మాత్తుగా ఇప్పుడు నన్ను అసత్యవాదిగా పరిగణిస్తున్నారా ? దీన్ని తిరస్కరించే ముందు ఒక్కసారి ఆలోచించండి. (కబీర్)

17- మీరంటునట్లు నేనే దీన్ని రచించినట్లయితే అల్లాహ్‌పై అపనిందలు వేసే వాణ్ణయిపోతాను. ఇది మహా ఘోరమైన పాపం ఇది అల్లాహ్ వద్ద నుండి వచ్చిందని అనటానికి పై సాక్ష్యాధారాలే చాలు. దీని తరువాత కూడా మీరు దీన్ని తిరస్కరిస్తే మీకన్నా మించిన పాపాత్ముడు మరొకడుండడు. దోషులు ఎన్నడూ సాఫల్యం పొందలేరు. (కబీర్)

18- వీరు అల్లాహ్ వద్ద మా సిఫారసీలు. మా సమస్యలను వీరు అల్లాహ్ వరకు చేరుస్తారు. ఆహారం, ధనం మొదలైనవి ఇప్పించటంలో మాకు వీరు మధ్యవర్తులు ఈ మధ్యవర్తులు మా గోడును వింటారు. అనేక విషయాల గురించి అల్లాహ్‌ను మెప్పించుకుంటారు.

మక్కా అవిశ్వాసులు తమ విగ్రహాల పట్ల ఈ విధంగా భావించే వారు. అందువల్లే వాటిని ఆరాధించేవారు. వాటి కొరకు సమర్పించేవారు. ఈ నాటి ముస్లిములు కూడా ఇంచుమించు ఈ విధంగానే భావిస్తున్నారు. ముస్లిముల్లోని చాలా మంది మహా పురుషుల పట్ల ఇదే విధంగా ప్రవర్తిస్తున్నారు. ముస్లిలు కూడా వీళ్ళను మధ్యవర్తులుగా భావించి వీరికి తమ గోడు ను వినిపిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో వీరి సమాధులను మొక్కుతున్నారు. బలి ఇస్తున్నారు సమర్పణలు చెల్లిస్తున్నారు. ఇది ఆలోచించవలసిన స్థానం.

అల్లా మా రాజీ తన వ్యాఖ్యానంలో ఇలా వ్రాసారు.
అవిశ్వాసులు ప్రవక్తల మహా పురుషుల విగ్రహాలను తయారు చేసి వాటిని ఆరాధించేవారు. మేము వీటిని ప్రార్థిస్తే వీరు అల్లాహ్ వద్ద మా గురించి సిపారసు చేస్తారని భావించేవారు.

ఈ కాలంలోనూ ఇలాంటివి కానవస్తున్నాయి. మహా పురుషుల సమాధులను భక్తి శ్రద్ధలతో పాటించటం, వారు అల్లాహ్ వద్ద సిఫారసు చేస్తారని భావించటం ఈనాడు కూడా జరుగుతుంది. (అత్తఫ్‌సీరుల్‌కబీర్)

ఏ విషయం గురించి అల్లాహ్‌కు తెలియదో అంటే అలాంటి వస్తువు అసలు విశ్వంలో లేనే లేదని భావం. సిఫారసు చేసే వారు ఎవరూ లేరు. అవిశ్వాసులు విగ్రహాలను సిఫారసు చేసేవారుగా భావించడం కేవలం అజ్ఞానం అంధత్వం మాత్రమే స్వయంగా అల్లాహ్ నా వద్ద ఎవరూ సిఫారసు చేసేవారు లేరని అంటున్నాడు. అల్లాహ్ స్వయంగా తీర్పుచేస్తాడు. కాని ఈ దౌర్భాగ్యులు ఫలానా వ్యక్తి అల్లాహ్ వద్ద మా సిఫారసు చేస్తాడు అని భావిస్తున్నారు.

**21 - 39 వాక్యాల అనువాదం :**

(21) ప్రజల్ని కష్టాల తర్వాత మేము వారికి కారుణ్యం రుచి చూపిన వెటనే వారు మా సూచనల విషయంలో ఎత్తులు వేయటం ప్రారంభిస్తారు. ఇలా అను. ''అల్లాహ్ ఎత్తులు వేయటంలో మీ కంటే శీఘ్రగామి. నిస్సందేహంగా మా దూతలు మీ పన్నాగాలను వ్రాస్తూ పోతున్నారు.'' (22) మిమ్మల్ని నేలపై నా నీటిపైనా నడిపే వాడు. అల్లాహ్‌యే. చివరికి మీరు ఓడలపై ఎక్కి వాయువులు అనుకూలంగా వీస్తూ ఉండగా ఆనందంగా, ఆహ్లాదంగా ప్రయాణం చేస్తూ ఉంటారు. అకస్మాత్తుగా ఎదురుగాలి ఉధృతమై అన్నీ దిశల నుండి అలల దెబ్బలు తగలగా ప్రయాణీకులు తాము తుఫానులో చిక్కుకున్నామని తెలుసుకుంటారు. ఆ సమయంలో అందరూ తమ ధర్మాన్ని కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకించి ఆయనను ఇలా వేడుకుంటారు. ''నీవు గనుక మాకు ఈ ఆపద నుండి విముక్తి ప్రసాదిస్తే మేము కృతజ్ఞతలు తెలుపుకుంటాము. (23) కాని ఆయన వారిని రక్షించిన తరువాత వారే అన్యాయంగా భూతలంపై తిరుగుబాటు చేస్తారు. '' ప్రజలారా ! మీరు చేసే ఈ తిరుగుబాటు మీకే హాని కలిగిస్తుంది. భూలోక జీవిత సుఖాలు కొన్ని రోజుల సుఖాలు మాత్రమే. తరువాత మా వైపునకే మీరు మరలి రావలసి ఉంది. అప్పుడు మేము మీకు తెలుపుతాము. మీరు ఏమి చేస్తూ ఉండేవారో. (24) ఈ ప్రాపంచిక జీవితం నీటిలాంటిది. మేము ఆకాశం నుండి నీటిని కురిపించగా మనుషులూ, పశువులూ తినే పంటలు బాగా పండుతాయి. ఆ పై భూమి మంచి స్థితిలో ఉన్నప్పుడు పొలాలు బాగా పండి శోభిల్లుతూ, ఉన్నప్పుడు వాటి యజమానులు ''ఇక మేము వాటి వల్ల లాభం పొందగలము'' అని అనుకుంటున్న సమయంలో, అకస్మాత్తుగా రాత్రివేళ నో పగటిపూటనో మా ఆజ్ఞ వచ్చేసింది. అప్పుడు మేము అసలు అక్కడ ఏమీ లేనట్లు దానిని సర్వనాశనం చేసాము. ఇలా మేము మా సూచనలను ఆలోచించేవారి కొరకు స్పష్టంగా వివరిస్తాము. (25) అల్లాహ్ మిమ్మల్ని దారుస్సలామ్ వైపునకు ఆహ్వానిస్తున్నాడు. ఆయన తాను కోరుకున్న వారికి రుజుమార్గం ప్రసాదిస్తాడు. (26) సత్కార్యాలు చేసిన వారికి మంచి బహుమానం,

وَإِذَآ
أَذَقْنَا ٱلنَّاسَ رَحْمَةً مِّنۢ بَعْدِ ضَرَّآءَ مَسَّتْهُمْ إِذَا
لَهُم مَّكْرٌ فِىٓ ءَايَاتِنَا ۚ قُلِ ٱللَّهُ أَسْرَعُ مَكْرًا ۚ
إِنَّ رُسُلَنَا يَكْتُبُونَ مَا تَمْكُرُونَ ﴿٢١﴾ هُوَ ٱلَّذِى
يُسَيِّرُكُمْ فِى ٱلْبَرِّ وَٱلْبَحْرِ ۖ حَتَّىٰٓ إِذَا كُنتُمْ فِى
ٱلْفُلْكِ وَجَرَيْنَ بِهِم بِرِيحٍ طَيِّبَةٍ وَفَرِحُوا۟ بِهَا
جَآءَتْهَا رِيحٌ عَاصِفٌ وَجَآءَهُمُ ٱلْمَوْجُ مِن كُلِّ
مَكَانٍ وَظَنُّوٓا۟ أَنَّهُمْ أُحِيطَ بِهِمْ ۙ دَعَوُا۟ ٱللَّهَ مُخْلِصِينَ
لَهُ ٱلدِّينَ لَئِنْ أَنجَيْتَنَا مِنْ هَٰذِهِۦ لَنَكُونَنَّ مِنَ
ٱلشَّٰكِرِينَ ﴿٢٢﴾ فَلَمَّآ أَنجَىٰهُمْ إِذَا هُمْ يَبْغُونَ فِى ٱلْأَرْضِ
بِغَيْرِ ٱلْحَقِّ ۗ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنَّمَا بَغْيُكُمْ عَلَىٰٓ أَنفُسِكُم ۖ
مَّتَٰعَ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ ثُمَّ إِلَيْنَا مَرْجِعُكُمْ فَنُنَبِّئُكُم
بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٣﴾ إِنَّمَا مَثَلُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا
كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ
ٱلْأَرْضِ مِمَّا يَأْكُلُ ٱلنَّاسُ وَٱلْأَنْعَٰمُ حَتَّىٰٓ إِذَآ
أَخَذَتِ ٱلْأَرْضُ زُخْرُفَهَا وَٱزَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَآ
أَنَّهُمْ قَٰدِرُونَ عَلَيْهَآ أَتَىٰهَآ أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا
فَجَعَلْنَٰهَا حَصِيدًا كَأَن لَّمْ تَغْنَ بِٱلْأَمْسِ ۚ كَذَٰلِكَ
نُفَصِّلُ ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ﴿٢٤﴾ وَٱللَّهُ يَدْعُوٓا۟ إِلَىٰ
دَارِ ٱلسَّلَٰمِ وَيَهْدِى مَن يَشَآءُ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ ﴿٢٥﴾
لِّلَّذِينَ أَحْسَنُوا۟ ٱلْحُسْنَىٰ وَزِيَادَةٌ ۖ وَلَا يَرْهَقُ وُجُوهَهُمْ
قَتَرٌ وَلَا ذِلَّةٌ ۚ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلْجَنَّةِ ۖ هُمْ فِيهَا
خَٰلِدُونَ ﴿٢٦﴾ وَٱلَّذِينَ كَسَبُوا۟ ٱلسَّيِّـَٔاتِ جَزَآءُ سَيِّئَةٍۭ
بِمِثْلِهَا وَتَرْهَقُهُمْ ذِلَّةٌ ۖ مَّا لَهُم مِّنَ ٱللَّهِ مِنْ عَاصِمٍ ۖ
كَأَنَّمَآ أُغْشِيَتْ وُجُوهُهُمْ قِطَعًا مِّنَ ٱلَّيْلِ مُظْلِمًا ۚ
أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٧﴾ وَيَوْمَ
نَحْشُرُهُمْ جَمِيعًا ثُمَّ نَقُولُ لِلَّذِينَ أَشْرَكُوا۟

ఇంకా అధికంగా అనుగ్రహం లభిస్తుంది. వారి ముఖాలను నల్లదనంగానీ అవమానం గానీ కప్పివేయవు. వారు స్వర్గస్తులు వారు అందులోనే శాశ్వతంగా ఉంటారు. (27) పాపాలు సంపాదించుకున్నవారు తమ పాపం లాంటి ప్రతిఫలాన్నే పొందుతారు. అవమానం వారిని కప్పివేస్తుంది. అల్లాహ్ నుండి వారిని రక్షించేవావెవడూ ఉండడు. వారి ముఖాలను చీకటి కప్పివేస్తుంది. రాత్రి యొక్క నల్లని తెరలు వారిపై పడి ఉన్నట్లు. వారు నరకానికి అర్హులు. అందులోనే వారు శాశ్వతంగా ఉంటారు. (28) మేము వారందరి నీ సమావేశపరిచే రోజున సాటి కల్పించేవారితో ఇలా అంటాము. ''ఆగండి మీరూ, మీరు సాటి కల్పించి న వారూ.'' మేము వారి మధ్య ఉన్నటువంటి అపరిచయపు తెరను తొలగిస్తాము. వారు కల్పించిన భాగస్వాములు ఇలా అంటారు. మీరు మమ్మల్ని ఆరాధించలేదు. (29) మీకూ మాకూ మధ్య అల్లాహ్ సాక్ష్యం చాలు. మీరు మమ్మల్ని ఆరాధించినట్లు మాకు ఏ మాత్రము తెలియదు'' (30) అప్పుడు ప్రతి మనిషీ తాను చేసిన దానిని రుచి చూస్తాడు. అందరూ తమ నిజమైన ప్రభువు వైపునకు మరలించపబడతారు. వారు కల్పించిన అసత్యాలన్నీ మాయమైపోతాయి. (31) వారిని అడుగు. ఆకాశం నుండీ భూమి నుండీ మీకు ఉపాధినిచ్చేవాడు ఎవరు ? వినే శక్తి చూసే శక్తి ఎవరి అధీనంలో ఉన్నాయి ? జీవం లేని దాని నుండి జీవమున్న దానినీ, జీవమున్న దాని నుండి జీవము లేని దానినీ వెలికి తీసేవాడెవడు ? ఈ విశ్వ వ్యవస్థను నడుపుతున్నవాడెవడు ? వారు అల్లాహ్ అని తప్పకుండా అంటారు. అప్పుడు ఇలా అను మరి మీరు మానివేయరెందుకు. ఏ విషయం గురించి అల్లాహ్‌కు తెలియదో అంటే అలాంటి వస్తువు అసలు విశ్వంలో లేనే లేదని భావం. సిఫారసు చేసే వారు ఎవరూ లేరు. అవిశ్వాసులు విగ్రహాలను సిఫారసు చేసేవారుగా భావించడం కేవలం అజ్ఞానం అంధత్వం మాత్రమే స్వయంగా అల్లాహ్ నా వద్ద ఎవరూ సిఫారసు చేసేవారు లేరని అంటున్నాడు. అల్లాహ్ స్వయంగా తీర్పుచేస్తాడు. కాని ఈ దౌర్భాగ్యులు ఫలానా వ్యక్తి అల్లాహ్ వద్ద మా సిఫారసు చేస్తాడు అని భావిస్తున్నారు.

مَكَانَكُمْ أَنتُمْ وَشُرَكَاؤُكُمْ ۚ فَزَيَّلْنَا بَيْنَهُمْ ۖ وَقَالَ
شُرَكَاؤُهُم مَّا كُنتُمْ إِيَّانَا تَعْبُدُونَ ۝ فَكَفَىٰ بِاللَّهِ
شَهِيدًا بَيْنَنَا وَبَيْنَكُمْ إِن كُنَّا عَنْ عِبَادَتِكُمْ
لَغَافِلِينَ ۝ هُنَالِكَ تَبْلُو كُلُّ نَفْسٍ مَّا أَسْلَفَتْ ۚ وَ
رُدُّوا إِلَى اللَّهِ مَوْلَاهُمُ الْحَقِّ ۖ وَضَلَّ عَنْهُم مَّا
كَانُوا يَفْتَرُونَ ۝ قُلْ مَن يَرْزُقُكُم مِّنَ السَّمَاءِ وَ
الْأَرْضِ أَمَّن يَمْلِكُ السَّمْعَ وَالْأَبْصَارَ وَمَن
يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ
الْحَيِّ وَمَن يُدَبِّرُ الْأَمْرَ ۚ فَسَيَقُولُونَ اللَّهُ ۚ فَقُلْ
أَفَلَا تَتَّقُونَ ۝ فَذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمُ الْحَقُّ ۖ فَمَاذَا بَعْدَ
الْحَقِّ إِلَّا الضَّلَالُ ۖ فَأَنَّىٰ تُصْرَفُونَ ۝ كَذَٰلِكَ حَقَّتْ
كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِينَ فَسَقُوا أَنَّهُمْ لَا يُؤْمِنُونَ ۝
قُلْ هَلْ مِن شُرَكَائِكُم مَّن يَبْدَأُ الْخَلْقَ ثُمَّ
يُعِيدُهُ ۚ قُلِ اللَّهُ يَبْدَأُ الْخَلْقَ ثُمَّ يُعِيدُهُ ۖ فَأَنَّىٰ
تُؤْفَكُونَ ۝ قُلْ هَلْ مِن شُرَكَائِكُم مَّن يَهْدِي إِلَى
الْحَقِّ ۚ قُلِ اللَّهُ يَهْدِي لِلْحَقِّ ۗ أَفَمَن يَهْدِي إِلَى
الْحَقِّ أَحَقُّ أَن يُتَّبَعَ أَمَّن لَّا يَهِدِّي إِلَّا أَن يُهْدَىٰ ۖ
فَمَا لَكُمْ كَيْفَ تَحْكُمُونَ ۝ وَمَا يَتَّبِعُ أَكْثَرُهُمْ إِلَّا
ظَنًّا ۚ إِنَّ الظَّنَّ لَا يُغْنِي مِنَ الْحَقِّ شَيْئًا ۚ إِنَّ اللَّهَ
عَلِيمٌ بِمَا يَفْعَلُونَ ۝ وَمَا كَانَ هَٰذَا الْقُرْآنُ أَن
يُفْتَرَىٰ مِن دُونِ اللَّهِ وَلَٰكِن تَصْدِيقَ الَّذِي بَيْنَ
يَدَيْهِ وَتَفْصِيلَ الْكِتَابِ لَا رَيْبَ فِيهِ مِن رَّبِّ
الْعَالَمِينَ ۝

أَمْ يَقُولُونَ افْتَرَاهُ ۖ قُلْ فَأْتُوا بِسُورَةٍ
مِّثْلِهِ وَادْعُوا مَنِ اسْتَطَعْتُم مِّن دُونِ اللَّهِ إِن
كُنتُمْ صَادِقِينَ ۝ بَلْ كَذَّبُوا بِمَا لَمْ يُحِيطُوا بِعِلْمِهِ
وَلَمَّا يَأْتِهِمْ تَأْوِيلُهُ ۚ كَذَٰلِكَ كَذَّبَ الَّذِينَ مِن
قَبْلِهِمْ ۖ فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الظَّالِمِينَ ۝

(32) ఆ అల్లాహ్ యే మీ సత్యమైన ప్రభువు. కనుక సత్యాన్ని తిరస్కరిస్తే మార్గభ్రష్టత్వం తప్ప మిగిలేదేమిటి ? మీరు అసలు ఎటు మరలింపబడుతున్నారు ? (33) ఈ విధంగా అవిధేయతకు పాల్పడే వారి విషయంలో వారు విశ్వసించరు. అని నీ ప్రభువు అన్న మాట ఇలా నిరూపించబడింది. (34) ఇలా వారిని అడుగు మీరు అల్లాహ్ కి భాగస్వాములుగా నిలబెట్టిన వారిలో సృష్టిని ప్రారంభించేవాడూ దానిని తిరిగి సృష్టించేవాడు ఎవడైనా ఉన్నాడా ? ఇలా అను సృష్టిని ప్రారంభించేవాడూ, దానిని తిరిగి సృష్టించేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే. అయినా మీరు ఎలా మార్గభ్రష్టులవుతున్నారు. (35) వారిని ఇలా అడుగు. మీరు అల్లాహ్ కు భాగస్వాములుగా నిలబెట్టిన వారిలో సత్యం వైపునకు మార్గం చూపే వాడు కూడా ఎవడైనా ఉన్నాడా ? ఇలా అను కేవలం అల్లాహ్ యే సత్యం వైపునకు మార్గం చూపుతాడు. అలాంటప్పుడు మీరే చెప్పండి. సత్యం వైపునకు మార్గం చూపేవాడా విధేయతకు ఎక్కువ అర్హుడు ? లేకతనకు ఎవరైనా మార్గం చూపితే తప్ప స్వయంగా మార్గాన్ని పొందలేని వాడా ? అసలు మీకేమయింది ? ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు (36) వాస్తవం ఏమిటంటే వారిలో చాలా మంది కేవలం అనుమానాలను అనుసరిస్తున్నారు యదార్థంగా సత్యం అవసరాన్ని అనుమానం ఎంత మాత్రం తీర్చలేదు. నిస్సందేహంగా వారు చేస్తూ ఉన్నదంతా అల్లాహ్ కి బాగా తెలుసు. (37) అల్లాహ్ పంపిన వహీ. ఆయన చేసిన బోధనలు లేకుండా రచించబడిన వస్తువు కాదు. ఈ ఖుర్‌ఆన్. ఇది పూర్వం వచ్చిన వాటికి ధృవీకరణ. ''అల్ కితాబ్'' కు వివరణ. ఇది విశ్వ పాలకుని తరపు నుండి వచ్చిందనే విషయం లో ఎంత మాత్రం సందేహం లేదు. (38) ప్రవక్తయే దీన్ని కల్పించాడని ఈ ప్రజలు అంటున్నారా ? ఇలా అను మీరే గనుక మీ ఆరోపణల్లో సత్యవంతులే అయితే ఇటువంటి సూరా ఒక దానిని రచించి తీసుకురండి. ఒక్క అల్లాహ్‌ను వదలి ఎవర్ని సహాయం కొరకు పిలుచుకుంటారో పిల్చుకోండి. (39) అసలు విషయం ఏమిటంటే వారి జ్ఞాన పరిధికి ఆ విషయం రాలేదు కాబట్టి ఇంకా దాని పర్యవసానం వారి ముందుకు రాలేదు. కాబట్టి దాన్ని వారు తిరస్కరించారు. వారి పూర్వీకులు కూడా ఇదే విధంగా తిరస్కరించారు. దుర్మార్గుల ముగింపు ఎలా జరిగిందో చూడండి.

---

వెనుకటి వాక్యాల్లో సాక్ష్యాధారాల ఆధారంగా షిర్క్ మహా పాపమని నిరూపించబడింది. ఈ వాక్యాల్లో అవిశ్వాసుల అలవాట్లను గురించి ప్రస్తావించబడింది. నష్టం కలిగితే అల్లాహ్‌ను ప్రార్థించేవారు కష్టం తొలగిపోగానే తిరస్కరించేవారు. సాటి కల్పించేవారు.

**21 - 39 వాక్యాల వ్యాఖ్యానం**

21 - ఇంచుమించు మక్కా నగరంలో వచ్చిన కరువు పరిస్థితిని సూచించడం జరిగింది. సుమారు 7 సంవత్సరాలు ఇదే విధంగా గడిచింది. ఈ స్థితిలో ప్రజలు విలవిలలాడారు. అబూసుఫియాన్ ప్రవక్త (స) ను రక్త సంబంధాన్నీ గుర్తు చేసి మా గురించి దుఆ చేయమని కోరారు. ఆ వెంటనే కరువు దూరమైపోయింది. ఆ తరువాత కూడా అవిశ్వాసాన్నే అనుసరించాడు. ఉర్దూలో ''మక్ర్''ని చెడుగా భావించడం జరుగుతుంది. అయితే అరబీలో పథకం, ఆలోచన, వివేకంగా కూడా ఉపయోగించడం జరుగుతుంది.

22 - ఇది మానవ మనస్తత్వం. మానవుడు కష్టాల్లో, ఆపదల్లో, బాధల్లో ఏ దారీ కాన రాని స్థితిలో నిర్మలమైన మనస్సుతో అల్లాహ్‌ని ప్రార్థిస్తాడు. చెడు ఆలోచనలన్నీ మరచిపోతాడు. దీని వల్ల అల్లాహ్ యొక్క ఏకత్వం సహజమన్ని, వాస్తవం అనీ అర్థమవుతుంది. దీన్ని అనాలోచితంగా, అజ్ఞానంగా తిరస్కరించటం జరుగుతుంది.

హదీసులో ఒక సంఘటన ప్రస్తావించబడింది -
మక్కా జయించబడిన తరువాత ఇక్రమ బిన్ అబూజహల్ అక్కడి నుండి పారిపోయారు. ఓడపై ఎక్కారు. ఓడ సముద్రంలో తుఫానులో చిక్కుకుంది. అప్పుడు ఓడను నడిపేవాడు అల్లాహ్‌ను ప్రార్థించమని ఆయన తప్ప ఇతరులెవ్వరు రక్షించలేరని అన్నాడు. ఇక్రమ ఇలా అంటున్నారు. ''సముద్రంలో రక్షించేవాడు కేవలం అల్లాహ్‌యే అయితే భూమిపై రక్షించేవాడు కూడా అల్లాహ్‌యే అయి ఉండాలి. దీన్నే ప్రవక్త ముహమ్మద్ (స) బోధించేవారు. '' అని నేను ఆలోచించాను. ఒక వేళ నేను ఇక్కడి నుండి తప్పించుకుంటే మక్కా తిరిగి వెళ్ళి ఇస్లాం స్వీకరిస్తాను. అని నిర్ణయించుకున్నాను. ఆ తరువాత ప్రవక్త (స) దగ్గరకు వెళ్ళి ఇస్లాం స్వీకరించారు.

**24**- ఇహలోక వాస్తవాల్ని ఒక ఉదాహరణ ద్వారా బోధించడం జరిగింది. ఏ విధంగా కలకలలాడే మొక్కలు కొన్ని రోజుల్లోనే ఎలా వాడిపోతాయో ఈ లోకం పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. ఈ తాత్కాలిక అందచందాలు ప్రజల్ని మోసగిస్తాయి. చూస్తూ ఉండగానే జీవితం సమాప్తమవుతుంది. మరణం సంభవిస్తుంది.

**25**- ఇహ లోక వాస్తవాన్ని వివరించిన తరువాత అల్లాహ్ (త) స్వర్గం కొరకు కృషి చేయమని ప్రోత్సహించడం జరిగింది. స్వర్గం శాంతి సుఖాల నిలయం ఇక్కడ ఉండే వారికి ఎటువంటి ఆపదలు గానీ బాధలు గానీ ఉండవు. ఇక్కడ దైవదూతలు వీరి గురించి ప్రార్థించటం జరుగుతుంది. వారి కొరకు స్వర్గంలో ''సలామ్'' అనుగ్రహంగా ప్రసాదించబడుతుంది.
(యూనుస్ 10)

**26**- ఇక్కడ అధికంగా అంటే ఎన్నో అర్థాలు ఉన్నాయి. కాని హదీసుల్లో అల్లాహ్ దర్శన భాగ్యం గా పేర్కొనబడింది. అంటే స్వర్గస్తులకు అల్లాహ్ దర్శనం లభిస్తుంది. (ముస్లిమ్)

**27**- వెనుకటి వాక్యాల్లో స్వర్గస్తుల గురించి ప్రస్తావించబడింది. వారి సత్కార్యాలకు
ప్రతి ఫలాన్ని లెక్కలేనన్ని ఇంతలుగా చేసి ప్రసాదించబడుతుంది. వీటితో పాటు దైవ దర్శనం లభిస్తుంది.
చెడుకు బదులు చెడు ఇవ్వబడుతుందని స్పష్టపర్చబడింది. సయ్యిఆత్ అంటే తిరస్కారం, సాటి కల్పించటం, ఇతర పాపకార్యాలు అని అర్థం. తీర్పు దినం నాడు పుణ్యాత్ములకు రక్షిస్తాడు. ఇంకా తన ప్రత్యేక అనుగ్రహాలను ప్రసాదిస్తాడు. ప్రత్యేకంగా కొంతమందికి సిఫారసు చేసే అనుమతి ప్రసాదిస్తాడు. ఇంకా ఆ సిఫారసును స్వీకరిస్తాడు.

అంటే నరకవాసుల ముఖాలు నల్లబడిపోతాయి. దీనికి విరుద్ధంగా స్వర్గవాసుల ముఖాలు కలకలలాడుతూ మెరుస్తూ ఉంటాయి. దీన్ని గురించి సూరే ఆలి ఇమ్రాన్ - **106** లో వివరించబడింది.

తీర్పు మైదానంలో ప్రతి ఒక్కరూ భయంతో వణికి పోతూ ఉంటారు. తాము చేసిన పాపాలను చూసుకుంటారు. సత్కార్యాలు స్వీకరించబడతాయి. దుష్కార్యాలు తిరస్కరించబడతాయి. అప్పుడు అసత్య ఆరాధ్యులు అదృశ్యమైపోతారు. మానవులందరూ తమ వాస్తవ ప్రభువు ముందు ఉంటారు. ఆయనే వారికి ప్రతి ఫలం ప్రసాదిస్తాడు.

**31**- తీర్పు మైదానంలో అవిశ్వాసుల గడ్డు పరిస్థితిని వివరించిన తరువాత షిర్క్ కి వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు ఇవ్వడం జరిగింది. వారిని చూడమని, ఆలోచించమని ఆహ్వానించబడింది. ఆయనే ఆహారం ప్రసాదించేవాడని, చూసే, వినే శక్తి ఆయనే ప్రసాదించాడని జీవితం, మరణం ఆయనే ప్రసాదిస్తాడని ఒప్పుకుంటున్నప్పుడు ఆయన్ని వదలి మీరు ఇతరుల్ని ఎలా పూజిస్తున్నారు ? అని ప్రశ్నించబడింది. (తైసీరుల్ ఖుర్ఆన్)

37- వెనుకటి వాక్యాల్లో ఏకత్వాన్ని సాక్షాధారాల ద్వారా నిరూపించడం జరిగింది. ఇప్పుడు ప్రవక్త (స) యొక్క సత్య సంధతను, వహీ యొక్క వాస్తవాన్ని గురించి ప్రస్తావించబడింది. ఈ ఖుర్ఆన్ మానవుని ఊహకు అందని విధంగా అవతరించబడింది. ఇందులో మానవులందరి ఉభయలోకాల సాఫల్యం గురించి ప్రస్తావించబడింది. ఇది కేవలం అల్లాహ్ తరపున అవతరించబడినదే. ఈ ఖుర్ఆన్ పూర్వగ్రంధాలన్నింటినీ ధృవపరుస్తుంది. మార్పులూ చేర్పులూ చేయబడిన గ్రంధాలను సూచిస్తుంది. ఇంకా ధర్మసమ్మతమైన, ధర్మ విరుద్ధమైన వాటినన్నింటినీ విపులంగా స్పష్టపరుస్తుంది.

38- అల్లాహ్ మూడు విధాలుగా ఈ ఖుర్ఆన్ గురించి ఛాలెంజ్ చేసాడు. (1) ఈ ఖుర్ఆన్ వంటిదే ఇంకొకటి తెమ్మని, సూరే బనీ ఇస్రాయిల్ 88 లో ఛాలెంజ్ చేయబడింది. కాని అరబీ భాష పై పట్టు ఉన్న పండితులు, భాషాప్రవీణులు తేలేకపోయారు. (2) ఖుర్ఆన్‌లో ఉన్న సూరాల్లాంటి 10 సూరాలు తేమని ఛాలెంజ్ చేయడం జరిగింది. (హూద్ - 13) దీని పై కూడా వారు మౌనం వహించారు. వారి గర్వం వారి పాదాల క్రిందేనలిగిపోయింది. చివరగా ఒక్క సూరా నైనా తీసుకురండి. సహాయం కోసం ఎవర్ని పిలుచుకుంటారో పిలుచుకోండి. అని ఛాలెంజ్ చేస్తూ ఈ సూరా వాక్యాన్ని అవతరింపజేయడం జరిగింది. కాని ఈనాటి వరకు ఈ ఛాలెంజ్‌లకు సమాధానం ఇవ్వడం జరగలేదని ప్రళయం వరకు ఎవరూ ఇవ్వలేరని చరిత్ర సాక్ష్యం పలుకుతుంది. ఎందుకంటే ఖుర్ఆన్ ఒక మహిమ.

అవిశ్వాసులకు సమాధానం దొరక్క, తిరస్కరించడానికి కారణాలు దొరక్క ధిక్కారానికి దిగారు. వారు ఖుర్ఆన్‌ను అర్థం చేసుకోడానికి ఏనాడూ ప్రయత్నించలేదని ఎందుకంటే అది వారి మనోవాంఛలకు అనుగుణంగా లేదు గనుక దాన్ని తిరస్కరించారు. అందులో ఉన్న మార్గ దర్శకత్వానికీ, సత్యకాంతులకు దూరమయ్యారు.

**<u>40-70 వాక్యాల అనువాదం :</u>**

(40) వారిలో కొందరు దాన్ని విశ్వసిస్తారు. మరి కొందరు దాన్ని విశ్వసించరు. ప్రభువుకు కల్లోలకారుల గురించి బాగా తెలుసు. (41) ఒకవేళ వారు నిన్ను తిరస్కరిస్తే ఇలా అను. '' నా ఆచరణ నాకే మీ ఆచరణ మీకే నేను చేసిందానికి మీరు బాధ్యులు కారు. మీరు చేసిందానికి నేను బాధ్యుణ్ణి కాను. (42) వారిలో చాలా మంది నీ మాటల్ని వింటున్నారు. కాని నీవు ఏమీ అర్థం చేసుకోలేని చెవిటి వారిని వినిపించగలవా ? (43) వారిలో చాలా మంది నీ వైపు చూస్తున్నారు. కానినీవు ఏమీ చూడలేని గుడ్డివారికి మార్గం చూపగలవా ? (44) యదార్థంగా అల్లాహ్ ప్రజలకు ఏ మాత్రం అన్యాయం చేయడు. ప్రజలే తమకు తాము అన్యాయం చేసుకుంటారు. (45) అల్లాహ్ వారిని సమావేశపరిచే రోజున వారు కేవలం ఒక గంట కాలం మాత్రమే పరస్పరం పరిచయం రిత్యా గడిపారని అనీ, అల్లాహ్ తో సమావేశాన్ని తిరస్కరించిన వారు వాస్తవానికి తీవ్రమైన నష్టానికి గురయ్యారనీ, వారు సన్మార్గంపై ఏ మాత్రం లేరని.

وَ
مِنْهُمْ مَّنْ يُّؤْمِنُ بِهٖ وَمِنْهُمْ مَّنْ لَّا يُؤْمِنُ بِهٖ ۭ وَ
رَبُّكَ اَعْلَمُ بِالْمُفْسِدِيْنَ ۝ وَاِنْ كَذَّبُوْكَ فَقُلْ لِّيْ
عَمَلِيْ وَلَكُمْ عَمَلُكُمْ ۚ اَنْتُمْ بَرِيْۗـــُٔوْنَ مِمَّآ اَعْمَلُ
وَاَنَا بَرِيْۗءٌ مِّمَّا تَعْمَلُوْنَ ۝ وَمِنْهُمْ مَّنْ يَّسْتَمِعُوْنَ
اِلَيْكَ ۭ اَفَاَنْتَ تُسْمِعُ الصُّمَّ وَلَوْ كَانُوْا لَا يَعْقِلُوْنَ ۝
وَمِنْهُمْ مَّنْ يَّنْظُرُ اِلَيْكَ ۭ اَفَاَنْتَ تَهْدِي الْعُمْيَ
وَلَوْ كَانُوْا لَا يُبْصِرُوْنَ ۝ اِنَّ اللّٰهَ لَا يَظْلِمُ النَّاسَ
شَيْـــًٔا وَّلٰكِنَّ النَّاسَ اَنْفُسَھُمْ يَظْلِمُوْنَ ۝ وَيَوْمَ
يَحْشُرُھُمْ كَاَنْ لَّمْ يَلْبَثُوْٓا اِلَّا سَاعَةً مِّنَ النَّهَارِ
يَتَعَارَفُوْنَ بَيْنَھُمْ ۭ قَدْ خَسِرَ الَّذِيْنَ كَذَّبُوْا بِلِقَاۗءِ
اللّٰهِ وَمَا كَانُوْا مُهْتَدِيْنَ ۝ وَاِمَّا نُرِيَنَّكَ بَعْضَ
الَّذِيْ نَعِدُھُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ فَاِلَيْنَا مَرْجِعُھُمْ ثُمَّ
اللّٰهُ شَهِيْدٌ عَلٰي مَا يَفْعَلُوْنَ ۝

(46) ఏ శిక్షలను గురించి మేము వారిని భయ పెడుతున్నామో వాటిలో కొన్ని మేము నీ జీవితంలోనే చూపించినా, ఏదా దానికి ముందే మేము నిన్ను లేపుకున్నా, వారు రావలసింది మా వైపునకే కదా. మరి వారు చేస్తున్న వాటి కల్లా అల్లాహ్‌యే సాక్షి. (47) ప్రతి జాతికి ఒక ప్రవక్త ఉన్నాడు. కనుక ఒక జాతి వద్దకు వారి ప్రవక్త వచ్చినపుడు వారి మధ్య న్యాయంగా తీర్పు ఇవ్వబడింది. ఇంకా వారికి రవ్వంత అన్యాయం కూడా జరుగదు. (48) మీరు సత్యవంతులే అయితే ఆ బెదిరింపు ఎప్పుడు నెరవేరుతుందని వారు అంటున్నారు. (49) ఇలా అను. నా లాభనష్టాలు సైతం నా అధీనంలో లేవు. కాని అల్లాహ్ సంకల్పించింది తప్ప. ప్రతి జాతికి గడువు కాలం ఉంది. ఆ గడువు పూర్తి అవగానే ఒక్క క్షణం కూడా ముందూ వెనకా కావటం జరుగదు. (50) ఇలా అను మీరెప్పుడైనా ఆలోచించారా? ఒక వేళ అల్లాహ్ శిక్ష హఠాత్తుగా రాత్రి గానీ పగలు గానీ వస్తే, అసలు అది ఎలాంటి విషయమది దాన్ని గురించి దోషులు తొందర పెడుతున్నారు. (51) అది మీ పై వచ్చిపడినప్పుడే దాన్ని మీరు నమ్ముతారా ? ఇప్పుడు దాన్ని గురించి నమ్ముతున్నారు. వాస్తవానికి స్వయంగా మీరే అది తొందరగా రావాలని కోరుతూ ఉండేవారు. (52) తరువాత దుర్మార్గులతో ఇలా అనడం జరుగుతుంది. '' ఇక శాశ్వత శిక్షను రుచి చూడండి. మీ సంపాదనకు తగిన ప్రతిఫలం తప్ప మరే ప్రతిఫలం మీకు ఇవ్వబడుతుందా ? (53) ఇది వాస్తవమేనా ? అని నిన్ను అడుగుతున్నారు. ఇలా అను '' నా ప్రభువు సాక్షిగా అది పూర్తిగా వాస్తవం దాన్ని ఆపే శక్తి మీకు లేదు. (54) ఒక వేళ దుర్మార్గం చేసిన ప్రతి వ్యక్తి భూమి పై ఉన్న సమస్త ధనాన్నీ పరిహారంగా ఇవ్వటానికి సిద్ధపడతాడు. వారు ఆ బాధను చూసినపుడు మనసులో పశ్చాత్తాపపడతారు. వారి మధ్య న్యాయంగా తీర్పు జరుగుతుంది. వారికి ఏ విధమైన అన్యాయం జరుగదు. (55) వినండి ! ఆకాశాలలో, భూమిలో ఉన్న సమస్తం అల్లాహ్‌దే. తెలుసుకోండి అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. కాని చాలా మందికి తెలియదు. (56) ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఆయనే మరణాన్ని కలుగుజేస్తాడు. ఆయన వైపునకే మీరంతా మరలిపోవలసి ఉంది. (57) ఓ మానవులారా ! మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుండి

وَلِكُلِّ أُمَّةٍ
رَّسُولٌ ۖ فَإِذَا جَاءَ رَسُولُهُمْ قُضِيَ بَيْنَهُم بِالْقِسْطِ
وَهُمْ لَا يُظْلَمُونَ ۝ وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ
إِن كُنتُمْ صَادِقِينَ ۝ قُل لَّا أَمْلِكُ لِنَفْسِي ضَرًّا
وَلَا نَفْعًا إِلَّا مَا شَاءَ اللَّهُ ۗ لِكُلِّ أُمَّةٍ أَجَلٌ ۚ إِذَا جَاءَ
أَجَلُهُمْ فَلَا يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا يَسْتَقْدِمُونَ ۝
قُلْ أَرَأَيْتُمْ إِنْ أَتَاكُمْ عَذَابُهُ بَيَاتًا أَوْ نَهَارًا مَّا
ذَا يَسْتَعْجِلُ مِنْهُ الْمُجْرِمُونَ ۝ أَثُمَّ إِذَا مَا وَقَعَ
آمَنتُم بِهِ ۚ آلْآنَ وَقَدْ كُنتُم بِهِ تَسْتَعْجِلُونَ ۝
ثُمَّ قِيلَ لِلَّذِينَ ظَلَمُوا ذُوقُوا عَذَابَ الْخُلْدِ هَلْ
تُجْزَوْنَ إِلَّا بِمَا كُنتُمْ تَكْسِبُونَ ۝ وَيَسْتَنبِئُونَكَ
أَحَقٌّ هُوَ ۖ قُلْ إِي وَرَبِّي إِنَّهُ لَحَقٌّ ۖ وَمَا أَنتُم
بِمُعْجِزِينَ ۝ وَلَوْ أَنَّ لِكُلِّ نَفْسٍ ظَلَمَتْ مَا فِي
الْأَرْضِ لَافْتَدَتْ بِهِ ۗ وَأَسَرُّوا النَّدَامَةَ لَمَّا
رَأَوُا الْعَذَابَ ۖ وَقُضِيَ بَيْنَهُم بِالْقِسْطِ ۚ وَهُمْ لَا
يُظْلَمُونَ ۝ أَلَا إِنَّ لِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ ۗ
أَلَا إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا
يَعْلَمُونَ ۝ هُوَ يُحْيِي وَيُمِيتُ وَإِلَيْهِ تُرْجَعُونَ ۝
يَا أَيُّهَا النَّاسُ قَدْ جَاءَتْكُم مَّوْعِظَةٌ مِّن رَّبِّكُمْ
وَشِفَاءٌ لِّمَا فِي الصُّدُورِ وَهُدًى وَرَحْمَةٌ
لِّلْمُؤْمِنِينَ ۝ قُلْ بِفَضْلِ اللَّهِ وَبِرَحْمَتِهِ فَبِذَٰلِكَ
فَلْيَفْرَحُوا هُوَ خَيْرٌ مِّمَّا يَجْمَعُونَ ۝ قُلْ أَرَأَيْتُم
مَّا أَنزَلَ اللَّهُ لَكُم مِّن رِّزْقٍ فَجَعَلْتُم مِّنْهُ

حَرَامًا وَّحَلٰلًا ؕ قُلْ آٰللّٰهُ اَذِنَ لَكُمْ اَمْ عَلَى
اللّٰهِ تَفْتَرُوْنَ ۝ وَمَا ظَنُّ الَّذِيْنَ يَفْتَرُوْنَ
عَلَى اللّٰهِ الْكَذِبَ يَوْمَ الْقِيٰمَةِ ؕ اِنَّ اللّٰهَ لَذُوْ
فَضْلٍ عَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَشْكُرُوْنَ ۝
وَمَا تَكُوْنُ فِيْ شَاْنٍ وَّمَا تَتْلُوْا مِنْهُ مِنْ
قُرْاٰنٍ وَّلَا تَعْمَلُوْنَ مِنْ عَمَلٍ اِلَّا كُنَّا عَلَيْكُمْ
شُهُوْدًا اِذْ تُفِيْضُوْنَ فِيْهِ ؕ وَمَا يَعْزُبُ عَنْ
رَّبِّكَ مِنْ مِّثْقَالِ ذَرَّةٍ فِى الْاَرْضِ وَلَا فِى
السَّمَآءِ وَلَآ اَصْغَرَ مِنْ ذٰلِكَ وَلَآ اَكْبَرَ اِلَّا
فِيْ كِتٰبٍ مُّبِيْنٍ ۝ اَلَآ اِنَّ اَوْلِيَآءَ اللّٰهِ لَا
خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝ اَلَّذِيْنَ اٰمَنُوْا
وَكَانُوْا يَتَّقُوْنَ ۝ لَهُمُ الْبُشْرٰى فِى الْحَيٰوةِ الدُّنْيَا
وَفِى الْاٰخِرَةِ ؕ لَا تَبْدِيْلَ لِكَلِمٰتِ اللّٰهِ ؕ ذٰلِكَ
هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ وَلَا يَحْزُنْكَ قَوْلُهُمْ ۘ
اِنَّ الْعِزَّةَ لِلّٰهِ جَمِيْعًا ؕ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝
اَلَآ اِنَّ لِلّٰهِ مَنْ فِى السَّمٰوٰتِ وَمَنْ فِى الْاَرْضِ ؕ
وَمَا يَتَّبِعُ الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
شُرَكَآءَ ؕ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَاِنْ هُمْ اِلَّا
يَخْرُصُوْنَ ۝ هُوَ الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ لِتَسْكُنُوْا
فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ۝ قَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا سُبْحٰنَهٗ ؕ
هُوَ الْغَنِيُّ ؕ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ
اِنْ عِنْدَكُمْ مِّنْ سُلْطٰنٍ بِهٰذَا ؕ اَتَقُوْلُوْنَ عَلَى
اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ۝ قُلْ اِنَّ الَّذِيْنَ يَفْتَرُوْنَ
عَلَى اللّٰهِ الْكَذِبَ لَا يُفْلِحُوْنَ ۝ مَتَاعٌ فِى الدُّنْيَا
ثُمَّ اِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ نُذِيْقُهُمُ الْعَذَابَ الشَّدِيْدَ
بِمَا كَانُوْا يَكْفُرُوْنَ ۝

హితోపదేశం వచ్చేసింది. మానసిక వ్యాధులకు స్వస్థత.
విశ్వాసుల కొరకు అది మార్గదర్శకత్వం కారుణ్యం. (58)
ఇలా అను అల్లాహ్ అనుగ్రహం వల్ల, కారుణ్యం వల్ల ఇందుకు
ప్రజలు సంతోషించాలి. ప్రజలు కూడా బెట్టే
వాటన్నిటికంటే అది ఉత్తమమైనది'' (59) ఇలా అను.
మీరు ఆలోచించారా ? అల్లాహ్ మీ కొరకు అవతరింపజేసిన
ఆహారాన్ని కొన్నింటిని స్వయంగా మీరే నిషేధించుకున్నారు.
మరి కొన్నింటిని ధర్మసమ్మతం చేసుకున్నారు. ఇలా
ప్రశ్నించు ! అల్లాహ్ మీకు అనుమతి ఇచ్చాడా ? లేక మీరు
అల్లాహ్ కు అబద్ధాన్ని అంటగడుతున్నారా? (60)
అల్లాహ్‌కు అబద్ధాన్ని అంటగట్టేవారు ప్రళయం నాడు
ఆయన తమతో ఎలా వ్యవహరిస్తాడని అనుకుంటున్నారు?
నిస్సందేహంగా అల్లాహ్ మానవులను దయాదృష్టితో
చూస్తాడు. కాని చాలా మంది కృతజ్ఞత చూపరు. (61)
నీవు ఏ స్థితిలో ఉన్నా, ఖుర్ఆన్ నుండి ఏది వినిపించినా,
ప్రజలారా మీరు ఏది చేసినా మేము మిమ్మల్ని చూస్తూనే
ఉంటాము. భూమ్యాకాశాలలో ఏ వస్తువైనా సరే అది చిన్న
దైనా పెద్దదైనా దాని అణువు కూడా నీ ప్రభువు దృష్టికి
గోప్యంగా లేదు. అది ఒక దివ్య గ్రంథంలో వ్రాయబడి
ఉంది. (62) వినండి, అల్లాహ్ స్నేహితులకు ఏ విధమైన
భయం కానీ, విచారం కానీ కలిగే అవకాశం లేదు. (63)
వీరు విశ్వసించి సత్కార్యాలు చేస్తూ ఉండేవారు. (64)
ఉభయ లోకాల్లోనూ వారికి శుభవార్తలే శుభవార్తలు. అల్లాహ్
ఆదేశాల్లో మార్పు ఉండదు. ఇదే గొప్ప సాఫల్యం. (65)
వారి మాటల వల్ల నీవు విచారానికి గురి కాకూడదు.
గౌరవమంతా అల్లాహ్ కే చెందుతుంది. ఆయన అన్నీ వినే
వాడూ, అన్నీ తెలిసినవాడూను. (66) తెలుసుకోండి !
ఆకాశాల్లో ఉన్నవీ, భూమిలో ఉన్నవీ అన్నీ అల్లాహ్ కే
చెందుతాయి. అల్లాహ్‌ను కాదని భాగస్వాములను
వేడుకుంటున్నవారు కేవలం భ్రమనూ, అనుమానాన్ని
అనుసరిస్తున్నారు. కేవలం ఊహాగానాలు చేస్తున్నారు. (67)
మీరు ప్రశాంతత ను పొందేందుకు మీ కొరకు రాత్రిని
సృష్టించిన వాడూ, పగటిని కాంతివంతం చేసిన వాడూ,
అల్లాహ్‌యే. నిస్సందేహంగా శ్రద్ధగా వినేవారి కొరకు
ఇందులో సూచనలు ఉన్నాయి.

(68) అల్లాహ్ ఎవర్నో కొడుకుగా చేసుకున్నాడు. అని ప్రజలు అన్నారు. అల్లాహ్ అత్యంత పవిత్రుడు. ఆయన అక్కరలేనివాడు. ఆకాశాలలో భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. దీన్ని గురించి మీ వద్ద ఆధారం ఏదైనా ఉందా ? అల్లాహ్‌ను గురించి మీకు తెలియకుండా మాట్లాడుతున్నారా ? (69) ఇలా అను - ''అల్లాహ్‌కు అబద్ధాలను అంటగట్టేవారు. ఎన్నటికీ సాఫల్యం పొందలేరు. (70) ఇహలోక జీవితం లోని కొన్ని సుఖభోగాలు ఉన్నాయి. కాని తరువాత మా వైపునకే రావలసి ఉంది. అప్పుడు మేము వారి అవిశ్వాసానికి బదులుగా కఠిన శిక్షను రుచి చూపిస్తాము.

---

వెనుకటి వాక్యాల్లో ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథం కాదన్న వారు ఖుర్‌ఆన్‌లోని ఏదైనా ఒక సూరా లాంటి దాన్ని తేవాలని దానికి ఎంత మంది సహాయమైనా తీసుకోవాలని కోరడం జరిగింది. కాని 1500 సంవత్సరాలు గడిచిపోయాయి. ఎవ్వరూ ఒక్క వాక్యానికి కూడా సమాధానం ఇవ్వలేకపోయారు.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ ప్రజల కొరకు స్వస్థత అని, కారుణ్యం అని, మార్గదర్శకత్వం అని బోధించబడింది. అందువల్ల ప్రజలు దాన్ని విశ్వసించాలని, దాన్నుండి లాభం పొందాలని దాన్ని తిరస్కరిస్తే వ్యధాభరితమైన శిక్ష ఉందనీ విశదపర్చబడింది.

<u>40-70 వాక్యాల వ్యాఖ్యానం -</u>

40- అందరూ ఖుర్‌ఆన్ ని విశ్వసించరు. కొంత మంది ఖుర్‌ఆన్ ని విశ్వసించి దాన్నుండి లాభం పొందుతారు. మరికొందరు అవిశ్వాసిగానే మరణిస్తారు. ఎవరు విశ్వాసానికి తగిన వారో ఎవరు విశ్వాసానికి తగని వారో అల్లాహ్‌కు బాగా తెలుసు. అల్లాహ్ ఎవ్వరికీ అన్యాయం చేయడు. అల్లాహ్ గొప్పవాడు, పవిత్రుడు ఆయన తప్ప ఎవరూ ఆరాధనకు అర్హులు కారు.

41- అవిశ్వాసుల ఆచరణకు ప్రవక్తలు ఎంత మాత్రం బాధ్యులు కారు. అవిశ్వాసులు మిమ్మల్ని తిరస్కరిస్తున్నారనీ, మీరు వారికి బాధ్యులు కారని అల్లాహ్ (త) ప్రవక్త (స) ను సంబోధిస్తున్నాడు, దైవ ప్రవక్త ఇబ్రాహీమ్ (అ) కూడా అవిశ్వాసుల నుండి విసుగుచెంది ఇదే విధంగా పలికారు.

<u>మార్గదర్శకత్వం ప్రవక్తల చేతుల్లో లేదు -</u>

42- కొందరు శ్రద్ధగా వింటున్నారు. వారి ఇహం, పరం, మానసిక సంస్కరణ కాగలదు. ఇది వారి మార్గదర్శకత్వానికి సరిపోతుంది. కాని మార్గదర్శకత్వం మీ ఇరువురి చేతుల్లోనూ లేదు. మీరు చెవిటివారికి వినిపించలేరు. ఎందుకంటే వారి హృదయాలు మూసివేయబడ్డాయి.

ఒక హదీసె ఖుదుసీలో ఇలా ఉంది. అల్లాహ్ ఇలా అంటాడు. ''ఓ నా దాసులారా ! నా పై నేను దుర్మార్గాన్ని నిషేధించుకున్నాను. మీ గురించి కూడా నిషేధించాను. అందువల్ల పరస్పరం దుర్మార్గానికి పాల్పడకండి.

ఇంకా ఇలా అన్నాడు. ఓ దాసులారా ! నేను లెక్కపెట్టి ఉంచుతున్నవి మీ సత్కార్యాలే. ఆ తరువాత వీటికి పూర్తి ప్రతి ఫలం ప్రసాదిస్తాను. అందువల్ల మంచిని పొందితే అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. చెడును పొందితే తనను తాను తిట్టుకోవాలి.
(ముస్లిమ్) (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

45- తీర్పు దినం నాడు మానవుడు చావు నుండి తీర్పు దినం వరకు స్వల్ప సమయంగా భావించడం జరుగుతుంది. రాత్రి పడుకొని ఉదయం లేచినట్లే ఉంటుంది. ఎంతో కాలం గడిచి ఉంటుంది. కానీ స్వల్పకాలంగా అనిపిస్తుంది. ఇతర వివరాలకు మూమినూన్ 113, రూమ్ - 55, 56 చూడండి.

సూరేరూమ్ - 56 ను బట్టి అందరూ ఇలాగే భావిస్తారు. కాని విశ్వాసులు మాత్రం ఇది ఇహలోకానికి పరలోకానికి గడిచిన మధ్య కాలం అని భావిస్తూ ప్రశాంతంగా ఉంటారు. ఇంకో విధంగా గడిచిపోయిన ఇహలోక జీవితం స్వల్పమైన గడువుగా కనబడుతుంది. మొదటి వ్యాఖ్యానమే సరైనది.

46- అంటే ప్రస్తావించిన సందేశప్రచార విజయాలు, తిరస్కారుల అవమానాలు అన్నీ నీ జీవితంలోనే సంభవించవని కొన్ని నీవు జీవించి ఉండగా మరికొన్ని నీ మరణం తరువాత సంభవిస్తాయని తెలుపబడింది. అందువల్ల తిరస్కారులు ఇదంతా ప్రవక్త (స) సజీవంగా ఉండటం వల్లనే జరుగుతుందని ఉండకపోతే ఏమీ జరగవనీ ఆలోచించడం చాలా పొరపాటు.

47- ఈ వాక్యంలో అల్లాహ్ చట్టాలను గూర్చి సూచించబడింది. ఒక జాతి వద్దకు వారి ప్రవక్తను పంపినపుడు ప్రజలు అతని సందేశ ప్రచారాన్ని హింసాదౌర్జన్యాల ద్వారా అడ్డుకున్నప్పుడు అల్లాహ్ ఇరువర్గాల మధ్య తీర్పు చేయడం జరిగింది. అంటే సత్యానికి విజయం ప్రాప్తిస్తుంది. అసత్యం ఓడిపోతుంది. దీన్ని వివరంగా సూరేఫాతిహాలో పేర్కొనడం జరిగింది. (తర్జుమానుల్ ఖుర్ఆన్)

51-52 శిక్ష అవతరించబడిన తరువాత విశ్వసించి ఏం లాభం, ఫిర్ఔన్ కూడా ఇదే విధంగా శిక్షను కళ్ళారా చూసిన తర్వాత విశ్వసించాడు. కాని అతని విశ్వాసం అతన్ని కాపాడలేకపోయింది. అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు. ''ఫిర్ఔన్ తాను మునిగిపోవడం చూసి నేను బనీ ఇస్రాయిల్ విశ్వసించిన అల్లాహ్‌ను విశ్వసించాను అని అన్నాడు. అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు.'' ఇప్పుడు విశ్వసిస్తావా ? ఈనాడు మేము నీ శవాన్ని రక్షించి తీర్పుదినం వరకు భద్రపరుస్తాము. వచ్చేతరాల వారికి గుణపాఠంగా ఉండేందుకు యూనుస్ (90-92) (తైసీరుల్ ఖుర్ఆన్)

53 - అవిశ్వాసులు కఠిన శిక్ష గురించి ప్రవక్త (స) తో రెండుసార్లు ప్రశ్నించారు. దైవశిక్ష కఠినమైనదని, అది వాస్తవమని దాన్నుండి తప్పించుకుపోలేరని, దాన్ని ఏ విధంగానూ ఆపలేరని సమాధానం ఇవ్వబడింది. (కబీర్)

54- అంటే జీవితమంతా కఠిన శిక్ష గురించి హాస్యంగా పరిగణించేవారు. అకస్మాత్తుగా అది వారి ముందుకు వస్తే వారి పరిస్థితే వేరైపోతుంది. అవమాన భారంతో వారు కృంగి కృశించి పోతారు. (కబీర్, షౌకానీ) ఎందుకంటే కఠిన శిక్ష వారి పాపాలకు ప్రతిఫలంగా సంభవిస్తుంది. (అష్రఫుల్.......... హవాషీ)

55- అజ్ఞానం వల్ల తమను తాము నాశనం చేసుకుంటారు. అవిశ్వాసంలో విగ్రహారాధనలో నిమగ్నమయి ఉంటారు.

57- ఈ వాక్యంలో ఖుర్ఆన్ యొక్క నాలుగు ప్రత్యేకతలు పేర్కొనబడ్డాయి.
(1) హితోపదేశం - హృదయాంతరాల్లో దిగిపోయే వాస్తవాలు అరబీలో సాక్ష్యాధారాల ద్వారా, ప్రభావ పూరితమైన హితోపదేశం అని అర్థం. (2) అంటే మానసిక రోగాలన్నిటికీ ఒకే ఒక్క చికిత్స. దీన్ని ఆచరించే ఒక వ్యక్తిగానీ, ఒక జాతిగానీ, చెడులన్నింటి నుండి పరిశుద్ధత పొందుతాయి. అంటే మానవుని ఆలోచనాశక్తి, బుద్ధిబలం, ఉద్రేకం, సద్వర్తనలు, అలవాట్లు వీటన్నిటికీ హృదయంతో సంబంధం ఉంటుంది. వీటి రోగాలన్నిటికీ ఈ ఒకే ఒక్క చికిత్స స్వస్థత కలిగిస్తుంది

(3) విశ్వసించే వారి కొరకు మార్గదర్శకత్వం.
(4) విశ్వసించే వారి కొరకు కారుణ్య సందేశం. ఎందుకంటే ఖుర్‌ఆన్‌లో మానవునికి కావలసిన సద్వర్తనలన్నీ ఉన్నాయి. దీన్ని పఠించిన వారు, దీన్ని ఆచరించేవారూ దీని ద్వారా మార్గదర్శకత్వం పొందినవారు అందరూ స్వస్థత పొందారు. చారిత్రక సాక్ష్యాధారాలు ఎన్నో ఉన్నాయి. ఇది స్వస్థత ప్రసాదించేది అనటంలో ఏ మాత్రం అనుమానానికి తావులేదు.
(తర్జుమానుల్ ఖుర్‌ఆన్)

58- మానవుడు తన కిష్టమైన దాన్ని పొందినపుడు అతని మనసులో ఉద్భవించే స్థితిని సంతోషం అంటారు. ఖుర్‌ఆన్ అల్లాహ్ యొక్క ప్రత్యేక అనుగ్రహం అనీ, కారుణ్యం అనీ అందుకు విశ్వాసులు సంతోషించాలనీ ఉపదేశించబడింది. సంతోషాన్ని వ్యక్తం చేయటానికి సమావేశాలు, దీపాలు, ఇతర మూఢాచారాలను అనుసరించటం, ఏర్పాటు చేయటం మంచిపని కాదు. ఈనాడు బిద్‌అత్‌లు ఈ వాక్యం ఆధారంగా చేసుకొని ఈదెమీలాద్ వంటి సమావేశాలు కల్పించి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. (అహ్‌సనుల్ బయాన్).

59- అవిశ్వాసులు మూఢాచారాల వల్ల అనేక పదార్థాలను తమ పై నిషేధించుకున్నారు. వాటి గురించి సూరే అన్‌ఆమ్ 138-150 వరకు వివరంగా ప్రస్తావించబడింది. ఇంకా ఇక్కడ 56 వ వాక్యంలో కూడా సూచించబడింది.

(1) ఆహార పదార్థాలన్నీ ఖుర్‌ఆన్ దృష్టిలో ధర్మసమ్మతం చేయబడ్డాయి. కాని కొన్ని మాత్రమే వహీ ద్వారా నిషేధించబడినవన్నీ చెడ్డవనీ, హానికరమైనవనీ పరిశుభ్రమైనవనీ ఖుర్‌ఆన్ వాస్తవాల్ని బట్టబయలు చేసింది.

(2) ఏ పదార్థాన్ని అయినా నిషేధించే, ధర్మసమ్మతం చేసే హక్కు కేవలం అల్లాహ్‌కే ఉంది. ఈ హక్కు మానవుల్లో ఎవరికీ వర్తించదు.

(3) ఎలాంటి సాక్ష్యాధారాలు, వాస్తవాలు లేకుండా అభాండాలు, అపనిందలు వేయటాన్ని ఖుర్‌ఆన్ కఠినంగా ఖండించింది. అదే విధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా హలాల్, హరామ్‌లను నిర్ణయించడం కూడా దీని పరిధిలోనికే వస్తుంది.

(4) మానవుని నమ్మకాలు, విశ్వాసాలు, ఆచరణలు వాస్తవం పై ఉండాలి. అనుమానాలపై, అపోహలపై కాదు. విగ్రహారాధకులు వాస్తవాన్ని కాక అనుమానాల్ని, అపోహల్ని అనుసరిస్తారు. ఇస్లాంకి పూర్వం అనేక రంగాల్లో, అన్నపానీయాల్లో అవిశ్వాసులు అనేక మూఢనమ్మకాలను పాటించేవారు. ఖుర్‌ఆన్ వాటి నుండి వారిని రక్షిస్తుంది. భూమి నుండి పండే ప్రతి మంచి వస్తువూ ధర్మసమ్మతమైనది, వాటిని నిషేధించే హక్కు ఎవరికీ లేదని ఖుర్‌ఆన్ ప్రకటించింది. ఈ వాక్యం తమ ఇష్టం వచ్చిన వాటిని హలాల్ అని, హరామ్ అని నిర్ణయించుకుంటున్న కొందరు ధార్మిక పండితులను ఖండిస్తుంది. వీరు కేవలం తమ అభిప్రాయాల ద్వారా, అంచనాల ద్వారా వీటిని విధించుకొని దాన్ని దైవభీతిగా, దైవసాన్నిధ్యం పొందే సాధనంగా భావిస్తున్నారు.

61- అంటే దివ్య గ్రంథం. విశ్వ విషయాలన్నీ వివరంగా ఉన్న గ్రంథం. అల్లాహ్ దీన్ని తన జ్ఞానం ద్వారా రచించాడు. దీన్ని ''లౌహెమహ్‌ఫూజ్'' అంటారు. దీన్ని గురించి కేవలం అల్లాహ్‌కే తెలుసు అల్లాహ్‌కు సమస్త విషయాలు తెలుసు. రవ్వంత విషయం కూడా అల్లాహ్ జ్ఞాన పరిధికి వెలుపల లేదు. అల్లాహ్ మానవునికి ప్రతినిధిగా పంపించాడు. అలాంటప్పుడు అతని ప్రతి విషయం గురించి లెక్క ఉంటుంది. అందువల్ల మానవులు వీటన్నిటినీ గుర్తుంచుకొని ఈ లోకంలోని బాధ్యతల్ని నిర్వర్తించాలి.

అల్లాహ్ చూస్తున్నాడనే సంగతి ఎన్నడూ మరువరాదు. అతని కర్మ పత్రం లో ప్రతి చిన్న విషయం కూడా ఉంటుంది. ఈ ఆలోచనే మానవున్ని రుజు మార్గం పై నడిపిస్తుంది. పాపాలకు దూరంగా ఉంచుతుంది. (దావతుల్ ఖుర్ఆన్)

62- ఈ వాక్యంలో పుణ్యాత్ముల గురించి వివరించబడింది. అయితే అల్లాహ్ తిరస్కారుల పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంటుంది. ఒక హదీసులో ఇలా ఉంది. ''అబూసయీద్‌ఖుద్రీ'' (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''శవ పేటిక తయారయినపుడు మనిషి దాన్ని తన భుజాలపై ఎత్తుకుంటాడు. ఒక వేళ చనిపోయిన వ్యక్తి పుణ్యాత్ముడైతే నన్ను తొందరగా తీసుకువెళ్ళండి అని అంటాడు. ఒక వేళ పాపాత్ముడైతే అయ్యే నన్ను ఎక్కడికి తీసుకుపోతున్నారు ? అని అంటాడు. అతని మాటలు మానవులు తప్ప ఇతర జీవులన్నీ వింటాయి. ఒక వేళ మానవులు వింటే వెంటనే మూర్ఛపోతారు. (బుఖారీ) (కి.జ- 50)

అబూహుర్రైరహ్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) విశ్వాసి యొక్క కల (స్వప్నము) దైవ దౌత్యం యొక్క 46 భాగాలలో ఒక భాగం. అని ఉపదేశించారు.'' (బుఖారీ) (అహ్‌సనుల్ కలామ్)

అబూదర్‌దా (ర) మరియు ఉబాదహ్ బిన్ సామిత్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. '' ఇహలోక జీవితంలో శుభవార్త అంటే ముస్లిమ్ చూసే మంచి స్వప్నము. విశ్వాసులకు చావుకు ముందు దైవ దూతలు స్వర్గశుభవార్తను తెలియజేస్తారు. (అహ్మద్. తిర్‌మిజి, ఇబ్నెమాజా).

64- చివర్లో మేము చేస్తున్న ఈ వాగ్దానాల్లో ఎటువంటి మార్పు ఉండదు. అంటే ఆయన పుణ్యాత్ములను తప్పకుండా స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. ఇంత కన్నా గొప్ప సాఫల్యం మరేది కాగలదు. ?

68- అంటే ఇతరులను అల్లాహ్‌కి సాటి కల్పించుట. దీనికి ఎటువంటి సాక్ష్యాధారాలూ లేవు. ఒక వేళ మానవుడు తన బుద్ధి బలాన్ని సరిగ్గా ఉపయోగిస్తే అతనికి అల్లాహ్ కు ఎవరూ సాటి లేరు. అనే విషయం స్పష్టమవుతుంది. సృష్టించటంలో భాగస్వాములు లేనప్పుడు ఆరాధనలో ఎలా సాధ్యం ?

69- అల్లాహ్ అక్కరలేని వాడు, సంతానం లేనివాడు అల్లాహ్ ఎల్లప్పుడూ ఉన్నాడు. ఎల్లప్పుడూ ఉంటాడు. ఇలాంటి శక్తికి సంతానం అవసరం ఎంత మాత్రం లేదు. అల్లాహ్‌కు అంతం లేదు. అల్లాహ్‌కు సంతానం కల్పించటం మహా నేరం (మర్యమ్ - 95) చూడండి.

వారు రహ్మాన్‌కి సంతానం ఉందని అనేవారు. ఈ కారణంగా ఆకాశాలు పగిలిపోవచ్చు. భూకంపం రావచ్చు. పర్వతాలు నుజ్జునుజ్జు అయిపోవచ్చు. (అహ్‌సనుల్ బయాన్).

ఆ తరువాత 69,70 వాక్యాల్లో '' ఇది అల్లాహ్‌ను అంటగట్టడం అనీ, అల్లాహ్‌ను అంటగట్టే వాళ్ళు ఎన్నడూ సాఫల్యం పొందరనీ '' అవిశ్వాసులకు తెలియజేయమని అల్లాహ్ ప్రవక్త (స) ను ఆదేశించాడు. ఒక వేళ తాత్కాలికంగా అందులో సఫలత లభించినా చివరికి వారు మరణించిన తరువాత అల్లాహ్ వద్దకు వెళ్ళాలి. అక్కడ వారికి తిరస్కరించినందుకు, అల్లాహ్‌కు అసత్యాలు అంటగట్టి నందుకు వ్యధాభరితమైన శిక్షపడుతుంది. (తైసీరుర్రహ్మాన్)

**71-89 - అనువాదం**

(71) వారికి నూహ్ గాథను వినిపించు. అతను తన జాతి
వారితో ఇలా అన్నాడు. '' ఓ నా జాతి ప్రజలారా ! నేను మీ
మధ్య ఉండటం, అల్లాహ్ ఆయతులను మిమ్మల్ని
బోధించటం మీకు భారంగా ఉంటేనేను మాత్రం అల్లాహ్‌నే
నమ్ముకున్నాను. మీరు నిలబెట్టిన భాగస్వాములను తీసుకొని
మీరందరూ ఏకం కండి నాకు వ్యతిరేకంగా కుట్ర పన్ని నాపై
ప్రయోగించండి. నాకు ఎలాంటి వ్యవధీ ఇవ్వకండి. (72)
ఒక వేళ మీరు తిరస్కరిస్తే నేను మీ నుండి ఏ ప్రతిఫలాన్నీ
కోరడం లేదే. నా ప్రతిఫలం బాధ్యత అల్లాహ్‌పై ఉంది. నేను
ముస్లిమునయి ఉండాలని నాకు ఆజ్ఞాపించబడింది. (73)
వారు అతన్ని తిరస్కరించారు. మేము అతన్నీ అతనితోపాటు
ఓడలో ఉన్నవారినీ కాపాడాము. వారినే భూమి పై
ప్రతినిధులుగా చేసాము. మా వాక్యాలను తిరస్కరించిన
వారందరినీ ముంచి వేసాము. కనుక చూడండి !
హెచ్చరించబడిన వారి ముగింపు ఎలా జరిగిందో ? (74)
అతని తరువాత మేము అనేకమంది ప్రవక్తలను వారి వారి
జాతుల వైపునకు పంపాము. వారు వారి వద్దకు స్పష్టమైన
నిదర్శనాలను తీసుకువచ్చారు. కాని వారు మొదట
తిరస్కరించిన విషయాన్ని గురించి మళ్ళీ విశ్వసించలేదు.
ఈ విధంగా మేము హద్దు మీరి ప్రవర్తించే వారి
హృదయాలపై ముద్ర వేస్తాము. (75) వారి తరువాత
మేము మూసానూ, హారూనూ, మా సూచనలతో
ఫిర్ఔను వద్దకూ అతని నాయకుల వద్దకూ పంపాము. కాని
వారు అహంకారానికి గురయ్యారు. వారు దుర్మార్గ ప్రజలు.
(76) మా తరపు నుండి వారి వద్దకు సత్యం వచ్చినపుడు
నిస్సందేహంగా ఇది గొప్ప మంత్రజాలమే'' అని అన్నారు.
(77) మూసా ఇలా అన్నాడు. సత్యం మీ ముందుకు వచ్చిన
తరువాత ఇలా అంటారా ? ఇది మంత్రజాలమా ?
యదార్థంగా మంత్రగాళ్ళు సాఫల్యం పొందలేరు. (78)
సమాధానంగా వారు ఇలా అన్నారు.'' మా పూర్వీకులు
అవలంభించిన మార్గం నుండి మమ్మల్ని తప్పించటానికా
నువ్వు వచ్చింది ! భూమి పై మీ ఇద్దరి పెద్దరికాన్ని
స్థాపించటానికా నువ్వు వచ్చింది ? మీ ఇద్దరినీ విశ్వసించే
వాళ్ళం మాత్రం కాము. (79) ఫిర్ఔను '' ఆరితేరిన
మాంత్రికులందరినీ నా ముందు హాజరు పర్చండి.'' అని
అన్నాడు.

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ نُوْحٍ ۘ
اِذْ قَالَ لِقَوْمِهٖ يٰقَوْمِ اِنْ كَانَ كَبُرَ عَلَيْكُمْ مَّقَامِىْ
وَتَذْكِيْرِىْ بِاٰيٰتِ اللّٰهِ فَعَلَى اللّٰهِ تَوَكَّلْتُ فَاَجْمِعُوْٓا
اَمْرَكُمْ وَشُرَكَآءَكُمْ ثُمَّ لَا يَكُنْ اَمْرُكُمْ عَلَيْكُمْ
غُمَّةً ثُمَّ اقْضُوْٓا اِلَىَّ وَلَا تُنْظِرُوْنِ ۝ فَاِنْ
تَوَلَّيْتُمْ فَمَا سَاَلْتُكُمْ مِّنْ اَجْرٍ ؕ اِنْ اَجْرِىَ اِلَّا عَلَى
اللّٰهِ ۙ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُسْلِمِيْنَ ۝ فَكَذَّبُوْهُ
فَنَجَّيْنٰهُ وَمَنْ مَّعَهٗ فِى الْفُلْكِ وَجَعَلْنٰهُمْ خَلٰٓئِفَ
وَاَغْرَقْنَا الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ فَانْظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُنْذَرِيْنَ ۝ ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهٖ رُسُلًا
اِلٰى قَوْمِهِمْ فَجَآءُوْهُمْ بِالْبَيِّنٰتِ فَمَا كَانُوْا لِيُؤْمِنُوْا بِمَا
كَذَّبُوْا بِهٖ مِنْ قَبْلُ ؕ كَذٰلِكَ نَطْبَعُ عَلٰى قُلُوْبِ
الْمُعْتَدِيْنَ ۝ ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِمْ مُّوْسٰى وَهٰرُوْنَ
اِلٰى فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ بِاٰيٰتِنَا فَاسْتَكْبَرُوْا وَكَانُوْا
قَوْمًا مُّجْرِمِيْنَ ۝ فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا
قَالُوْٓا اِنَّ هٰذَا لَسِحْرٌ مُّبِيْنٌ ۝ قَالَ مُوْسٰٓى اَتَقُوْلُوْنَ
لِلْحَقِّ لَمَّا جَآءَكُمْ ؕ اَسِحْرٌ هٰذَا ؕ وَلَا يُفْلِحُ السّٰحِرُوْنَ ۝
قَالُوْٓا اَجِئْتَنَا لِتَلْفِتَنَا عَمَّا وَجَدْنَا عَلَيْهِ
اٰبَآءَنَا وَتَكُوْنَ لَكُمَا الْكِبْرِيَآءُ فِى الْاَرْضِ ؕ وَمَا
نَحْنُ لَكُمَا بِمُؤْمِنِيْنَ ۝ وَقَالَ فِرْعَوْنُ ائْتُوْنِىْ
بِكُلِّ سٰحِرٍ عَلِيْمٍ ۝ فَلَمَّا جَآءَ السَّحَرَةُ قَالَ
لَهُمْ مُّوْسٰٓى اَلْقُوْا مَآ اَنْتُمْ مُّلْقُوْنَ ۝ فَلَمَّآ اَلْقَوْا
قَالَ مُوْسٰى مَا جِئْتُمْ بِهِ ۙ السِّحْرُ ؕ اِنَّ اللّٰهَ
سَيُبْطِلُهٗ ؕ اِنَّ اللّٰهَ لَا يُصْلِحُ عَمَلَ الْمُفْسِدِيْنَ ۝
وَيُحِقُّ اللّٰهُ الْحَقَّ بِكَلِمٰتِهٖ وَلَوْ كَرِهَ الْمُجْرِمُوْنَ ۝

(80) మాం(త్రికులు వచ్చినపుడు మూసా వారితో ''మీరు విసరదలచుకున్నది విసరండి'' అని అన్నాడు. (81) వారు తమ మం(త్రసాధనాలను విసరగానే, మూసా ఇలా అన్నాడు. ''మీరు విసిరింది మం(త్రజాలం. నిస్సందేహంగా అల్లాహ్ దాన్ని నశింపజేస్తాడు. దుర్మార్గుల కార్యాన్ని అల్లాహ్ సరిదిద్దడు. (82) అల్లాహ్ తన ఆదేశాల ద్వారా సత్యాన్ని సత్యంగా చేసి చూపుతాడు. అది దోషులకు ఎంత సహించరానిదైనా సరే. (83) మూసాను అతని జాతిలోని కొందరు యువకులు తప్ప మరెవ్వరూ విశ్వసించలేదు. ఎందుకంటే వారు ఫిర్ఔను కు, వారి నాయకులకు తమను హింసకు గురి చేస్తారని భయపడ్డారు. ఇంకా ఫిర్ఔను భూమి పై అహంకారంగా (ప్రవర్తించేవాడు. ఇంకా హద్దుమీరి (ప్రవర్తించేవాడు. (84) మూసా తన జాతి వారితో ఇలా అన్నాడు. ఓ నా జాతి (ప్రజలారా మీకు నిజంగానే అల్లాహ్‌పై విశ్వాసం ఉంటే మీరు నిజంగానే ముస్లిములైతే ఆయన్నే నమ్మండి. (85) వారు ఇలా సమాధానమిచ్చారు. మేము అల్లాహ్‌నే నమ్ముకున్నాము. మా (ప్రభూ ! మమ్మల్ని దుర్మార్గులకు పరీక్షా సాధనంగా చేయకు. (86) నీ కారుణ్యం ద్వారా మాకు అవిశ్వాసుల నుండి విముక్తి (ప్రసాదించు. (87) మేము మూసాకూ, అతని సోదరునికీ ఇలా సూచించాము.'' మీ జాతి వారి కొరకు ఈజిప్టులో కొన్ని గృహాలు ఏర్పాటు చేయండి. ఆ గృహాలను ఖిబ్లాగా నిర్ణయించుకోండి. నమాజును స్థాపించండి. విశ్వాసులకు శుభవార్తను తెలియజేయండి.''

فَمَآ اٰمَنَ لِمُوْسٰۤى اِلَّا ذُرِّيَّةٌ مِّنْ قَوْمِهٖ عَلٰى خَوْفٍ
مِّنْ فِرْعَوْنَ وَمَلَا۟ئِهِمْ اَنْ يَّفْتِنَهُمْ ؕ وَاِنَّ فِرْعَوْنَ
لَعَالٍ فِى الْاَرْضِ ۚ وَاِنَّهٗ لَمِنَ الْمُسْرِفِيْنَ ۝ وَقَالَ
مُوْسٰى يٰقَوْمِ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ فَعَلَيْهِ تَوَكَّلُوْۤا
اِنْ كُنْتُمْ مُّسْلِمِيْنَ ۝ فَقَالُوْا عَلَى اللّٰهِ تَوَكَّلْنَا ۚ
رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۝ وَنَجِّنَا
بِرَحْمَتِكَ مِنَ الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝ وَاَوْحَيْنَاۤ
اِلٰى مُوْسٰى وَاَخِيْهِ اَنْ تَبَوَّاٰ لِقَوْمِكُمَا بِمِصْرَ
بُيُوْتًا وَّاجْعَلُوْا بُيُوْتَكُمْ قِبْلَةً وَّاَقِيْمُوا الصَّلٰوةَ ؕ
وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ۝ وَقَالَ مُوْسٰى رَبَّنَاۤ اِنَّكَ
اٰتَيْتَ فِرْعَوْنَ وَمَلَاَهٗ زِيْنَةً وَّاَمْوَالًا فِى
الْحَيٰوةِ الدُّنْيَا ۙ رَبَّنَا لِيُضِلُّوْا عَنْ سَبِيْلِكَ ۚ
رَبَّنَا اطْمِسْ عَلٰۤى اَمْوَالِهِمْ وَاشْدُدْ عَلٰى
قُلُوْبِهِمْ فَلَا يُؤْمِنُوْا حَتّٰى يَرَوُا الْعَذَابَ الْاَلِيْمَ ۝
قَالَ قَدْ اُجِيْبَتْ دَّعْوَتُكُمَا فَاسْتَقِيْمَا وَلَا
تَتَّبِعٰٓنِّ سَبِيْلَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ ۝

(88) మూసా ఇలా (ప్రార్థించాడు. మా (ప్రభూ నీవు ఫిర్ఔనుకూ అతని నాయకులకూ ఇహలోక జీవితంలో భోగభాగ్యాలను (ప్రసాదించావు. (ప్రభూ ! వారు (ప్రజలను నీ మార్గం నుండి తప్పించటానికా ? (ప్రభూ ! వారి సంపదను ధ్వంసం చెయ్యి. వ్యధాభరితమైన శిక్షను చూసేవరకూ వారు విశ్వసించకుండా వారి హృదయాలపై ముద్ర వేయి. (89) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు. ''మీ ఉభయుల (ప్రార్థన అంగీకరించబడింది. స్థిరంగా ఉండండి. అజ్ఞానుల మార్గాన్ని ఎంత మాత్రం అనుసరించకండి.''

---

వెనుకటి వాక్యాల్లో ఏకత్వం (తౌహీద్) విషయంలో (ప్రవక్త (స), అవిశ్వాసుల్లో విబేధాలు ఉండేవని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో నూహ్‌జాతి, ఫిర్ఔన్, యూనుస్ జాతి గురించి (ప్రస్తావించబడింది. వీరందరూ ఏకత్వాన్ని తిరస్కరిస్తే వారిని కఠినంగా శిక్షించడం జరిగింది. కాని యూనుస్ జాతి వారు పశ్చాత్తాపం చెంది ఏకత్వాన్ని అనుసరిస్తే వారి నుండి శిక్షను తొలగించటం జరిగింది. ఓ మక్కా అవిశ్వాసులారా మీరు కూడా పశ్చాత్తాపం చెంది ఏకత్వాన్ని అనుసరిస్తే కఠిన శిక్ష నుండి తప్పించుకోగలరు.

**71-89 వాక్యాల వ్యాఖ్యానం -**

71- నూహ్ (అ) యొక్క ప్రసంగం ద్వారా దైవదౌత్యం యొక్క గొప్పతనం తెలుస్తుంది. (1) చాలా కాలం వరకూ సందేశ ప్రచారం చేసారని ఈ ప్రసంగం ద్వారా తెలుస్తుంది. ఇంకోచోట 950 సం.లు సందేశ ప్రచారం చేసారని సెలవియ్యబడింది.

72-ఇతర ప్రవక్తలందరూ సందేశ ప్రచార ప్రతిఫలం మీపై లేదనే తెలియజేసారు. మమ్మల్ని ఈ సందేశ ప్రచార బాధ్యతలు అప్పగించిన అల్లాహ్‌పైనే మా ప్రతిఫలం బాధ్యత ఉందని తెలియజేసారు. దైవదౌత్యం సత్యం అనడానికి ఇదొక గొప్ప ఆధారం. ఇదే విధంగా ఈనాడు సందేశ ప్రచార నిమిత్తం నియమించబడిన ధార్మిక పండితుల జీతభత్యాలు వారిని నియమించిన వారి పైనే ఉంటాయి. ఈ వాక్యం ద్వారా ప్రవక్తలందరి మతం కేవలం ఇస్లాం మాత్రమేనని స్పష్టం అవుతుంది.

73- నూహ్ జాతి పై వరద కఠిన శిక్షగా అవతరించింది. క్రింది నుండి నీటి ఊటలు ఏర్పడ్డాయి. పై నుండి నిరంతరంగా వర్షం ఏర్పడింది. చివరికి నీరు ఎంత ఎత్తుగా వచ్చిందంటే కొండలు కూడా మునిగిపోయాయి. నావలో నూహ్ (అ) తో పాటు ఉన్నవారందరినీ అల్లాహ్ రక్షించాడు. తరువాత వారే వారసులయ్యారు. తరువాత తరం వారి నుండే ఉద్భవించింది. (తైసీరుర్రహ్మాన్)

74-75- నూహ్ తరువాత వివిధ జాతుల వద్దకు దైవప్రవక్తలు (అ) పంపబడ్డారని వారితో కూడా ఇదే విధంగా ప్రవర్తించటం జరిగిందని, ఆ తరువాత మూసా (అ) గురించి క్లుప్తంగా పేర్కోనడం జరిగింది. ఎందుకంటే అతను అరబ్బులందరికీ సుపరిచితుడు.

నూహ్ (అ) మరియు మూసా (అ) ల సంఘటనల్లో కేవలం ఈ సూరా కి సంబంధించిన ఈ అంశాలకే ప్రాధాన్యత ఇవ్వబడింది. - (1) అల్లాహ్‌ను అపనిందలు అంటగట్టిన వారు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు. (2) అంటే వారు సత్యాన్ని, అల్లాహ్ ప్రవక్తని ఎదిరించలేరు. (3) మార్గదర్శకత్వం అనేది బలవంతంగా లభించేది కాదు. విశ్వసించని వారు ఎన్నటికీ ఎన్ని సూచనలు చూపించినా విశ్వసించరు. ఎల్లప్పుడూ ఇలాగే జరిగింది. ఇప్పుడు కూడా అలాగే జరుగుతుంది. (తర్జుమానుల్ ఖుర్ఆన్)

---

**90-109 అనువాదం**

(90) మేము ఇస్రాయీలు సంతతిని సముద్రం దాటించాము. తర్వాత ఫిర్ఔను. అతని సైన్యాలు హింసించే ఉద్దేశంతో వారిని వెంబడించారు. చివరకు ఫిర్ఔను మునిగిపోతున్నప్పుడు ఇలా కేకలు వేయసాగాడు. ''ఇస్రాయీలు సంతతివారు విశ్వసించిన ఆరాధ్యుడే సత్యమైన ఆరాధ్యుడనీ, ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడనీ నేను విశ్వసించాను. నేను కూడా ముస్లిమునే. (91) ఇప్పుడా ! ఇంతవరకు తిరస్కరించావు. ఇంకా కల్లోలాలను సృష్టిస్తుండేవాడివి. (92) ఈనాడు మేము నీ శవాన్ని మాత్రమే రక్షిస్తాము. నువ్వు వచ్చే తరాల వారికి గుణపాఠంగా

وَجٰوَزْنَا
بِبَنِيْٓ اِسْرَآءِيْلَ الْبَحْرَ فَاَتْبَعَهُمْ فِرْعَوْنُ وَ
جُنُوْدُهٗ بَغْيًا وَّعَدْوًا ؕ حَتّٰٓى اِذَآ اَدْرَكَهُ الْغَرَقُ ۙ
قَالَ اٰمَنْتُ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّا الَّذِيْٓ اٰمَنَتْ بِهٖ
بَنُوْٓا اِسْرَآءِيْلَ وَاَنَا مِنَ الْمُسْلِمِيْنَ ۝ آٰلْـٰٔنَ
وَقَدْ عَصَيْتَ قَبْلُ وَكُنْتَ مِنَ الْمُفْسِدِيْنَ ۝

గుర్తుండటానికి. కాని చాలా మంది ప్రజలు మా సూచనలను నిర్లక్ష్యం చేస్తున్నారు.'' (93) మేము ఇస్రాయీలు సంతతి వారికి మంచి నివాస స్థలాన్ని ప్రసాదించాము. ఎన్నో శ్రేష్టమైన వనరులను వారికి ప్రసాదించాము. వారి వద్దకు జ్ఞానం వచ్చేవరకు బేధాభిప్రాయాలు ఏర్పడలేదు. నిస్సందేహంగా నీ ప్రభువు తీర్పు దినం నాడు వారు భేధాభిప్రాయాలు కలిగి ఉన్న విషయాన్ని గురించి వారి మధ్య తీర్పు చెబుతాడు. (94) ఒక వేళ నీకు మేము నీ పై అవతరింపజేసిన హితభోధను గురించి ఏ మాత్రం సందేహం ఉన్నా నీకు పూర్వం నుండీ గ్రంధాలను చదువుతూ ఉన్న ప్రజలను అడుగు. యదార్థంగా నీ ప్రభువు తరపు నుండి నీ వద్దకు వచ్చింది. సత్యమే. కనుక నీవు సందేహించే వాడివి కావోద్దు. (95) అల్లాహ్ వాక్యాలను తిరస్కరించే వాడివి మాత్రం కావద్దు. అలా చేస్తే నీవు నష్టపోయేవారిలో చేరిపోతావు. (96) యదార్థంగా ఎవరి విషయంలో నీ ప్రభువు వాక్కు సత్యమని నిరూపించబడిందో వారు విశ్వసించరు. (97) వారి వద్దకు ఏ నిదర్శనం వచ్చినా సరే చివరికి కఠిన శిక్ష వారి ముందుకు వస్తేనే తప్ప. (98) ఒక నగరం శిక్షను చూసి విశ్వసించటం అనే విషయం దాని విశ్వాసం దానికి లాభదాయకం కావడం అనేది యూనుస్ జాతి తప్ప ఇంకెక్కడైనా ఉందా ? ఆ జాతి విశ్వసించగానే మేము దాని పై నుండి ఇహలోక జీవితంలోని అవమానకరమైన శిక్షను తొలగించాము. దానికి కొంతకాలం వరకు అనుభవించే అవకాశం కలుగుజేసాము. (99) నీ ప్రభువు తలచుకుంటే భూవాసులంధరూ విశ్వసించి ఉండేవారే. అలాంటప్పుడు నీవు ప్రజలను విశ్వాసులుగా మారండని బలవంతం చేస్తావా? (100) ఏ ప్రాణి అయినా అల్లాహ్ అనుమతి లేనిదే విశ్వసించదు. బుద్ధీ జ్ఞానాలతో వ్యవహరించని వారిపై ఆయన మాలిన్యాన్ని పడవేస్తాడు. (101) ఇలా అను. భూవ్యాకాశాల్లో ఉన్నటువంటి వాటిని కళ్ళుతెరచి చూడండి. అసలు విశ్వసించటానికే ఇష్టపడని వారికి సూచనలు గానీ, హెచ్చరికలు గానీ ఎలా ఉపయోగపడతాయి. (102) వారు ఇంకా దేని కోసం నిరీక్షిస్తున్నారు. వారికి పూర్వం వారు చూచినటువంటి చెడు దినాలనే చూడటం కోసం తప్ప ? ఇలా అను. ''మీరూ నిరీక్షించండి. నేనూ మీతో పాటు నిరీక్షిస్తాను.

فَالْيَوْمَ نُنَجِّيكَ بِبَدَنِكَ لِتَكُوْنَ لِمَنْ خَلْفَكَ
اٰيَةً ؕ وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ عَنْ اٰيٰتِنَا
لَغٰفِلُوْنَ ۝ وَلَقَدْ بَوَّاْنَا بَنِيْٓ اِسْرَآءِيْلَ مُبَوَّاَ
صِدْقٍ وَّرَزَقْنٰهُمْ مِّنَ الطَّيِّبٰتِ ۚ فَمَا اخْتَلَفُوْا
حَتّٰى جَآءَهُمُ الْعِلْمُ ؕ اِنَّ رَبَّكَ يَقْضِيْ بَيْنَهُمْ
يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ۝ فَاِنْ
كُنْتَ فِيْ شَكٍّ مِّمَّآ اَنْزَلْنَآ اِلَيْكَ فَسْـَٔلِ الَّذِيْنَ
يَقْرَءُوْنَ الْكِتٰبَ مِنْ قَبْلِكَ ۚ لَقَدْ جَآءَكَ
الْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ۝
وَلَا تَكُوْنَنَّ مِنَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ
فَتَكُوْنَ مِنَ الْخٰسِرِيْنَ ۝ اِنَّ الَّذِيْنَ حَقَّتْ
عَلَيْهِمْ كَلِمَتُ رَبِّكَ لَا يُؤْمِنُوْنَ ۝ وَلَوْ جَآءَتْهُمْ
كُلُّ اٰيَةٍ حَتّٰى يَرَوُا الْعَذَابَ الْاَلِيْمَ ۝ فَلَوْلَا
كَانَتْ قَرْيَةٌ اٰمَنَتْ فَنَفَعَهَآ اِيْمَانُهَآ اِلَّا قَوْمَ
يُوْنُسَ ؕ لَمَّآ اٰمَنُوْا كَشَفْنَا عَنْهُمْ عَذَابَ الْخِزْيِ
فِي الْحَيٰوةِ الدُّنْيَا وَمَتَّعْنٰهُمْ اِلٰى حِيْنٍ ۝ وَلَوْ
شَآءَ رَبُّكَ لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ كُلُّهُمْ جَمِيْعًا ؕ
اَفَاَنْتَ تُكْرِهُ النَّاسَ حَتّٰى يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ۝
وَمَا كَانَ لِنَفْسٍ اَنْ تُؤْمِنَ اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ وَ
يَجْعَلُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ۝
قُلِ انْظُرُوْا مَاذَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَا
تُغْنِي الْاٰيٰتُ وَالنُّذُرُ عَنْ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ ۝
فَهَلْ يَنْتَظِرُوْنَ اِلَّا مِثْلَ اَيَّامِ الَّذِيْنَ خَلَوْا
مِنْ قَبْلِهِمْ ؕ قُلْ فَانْتَظِرُوْٓا اِنِّيْ مَعَكُمْ مِّنَ
الْمُنْتَظِرِيْنَ ۝ ثُمَّ نُنَجِّيْ رُسُلَنَا وَالَّذِيْنَ اٰمَنُوْا كَذٰلِكَ
حَقًّا عَلَيْنَا نُنْجِ الْمُؤْمِنِيْنَ ۝ قُلْ يٰٓاَيُّهَا النَّاسُ اِنْ

(103) మరి ఇదేవిధంగా మేము మా ప్రవక్తలనూ, విశ్వాసులనూ కాపాడుతూ ఉంటాము. ఇదే మా విధానం. విశ్వాసులను రక్షించటం మా విధి. (104) ఇలా అను - ''మానవులారా ! ఒక వేళ మీకునా ధర్మం గురించి అనుమానం ఉంటే, మీరు అల్లాహ్‌ను కాదని ఆరాధించే వారిని నేను ఆరాధించను. ఏ అల్లాహ్ అధీనంలో మీ మరణం ఉందో ఆ అల్లాహ్‌నే నేను ఆరాధిస్తాను. నన్ను విశ్వాసునిగా ఉండాలని (105) ఇంకా ఏకాగ్రతతో చిత్తశుద్ధితో నీవు పూర్తిగా ఈ ధర్మానికి అంకితం కావాలని, ఎంత మాత్రం అవిశ్వాసుల్లా కాకూడదని ఆదేశించబడింది. (106) అల్లాహ్‌ను వదలి నీకు నష్టాన్ని గానీ లాభాన్ని గానీ కలిగించలేని ఏ శక్తినీ వేడుకోకు. ఒక వేళ అలా చేస్తే నీవు దుర్మార్గుల్లో కలిసిపోతావు. (107) ఒకవేళ అల్లాహ్ నిన్ను ఏదైనా ఆపదకు గురి చేస్తే ఆయన తప్ప ఆ ఆపదను తొలగించే వారెవ్వరూ లేరు. ఇంకా ఒక వేళ ఆయన నిన్ను మేలు చెయ్యాలని సంకల్పిస్తే ఆయన అనుగ్రహాన్ని మళ్ళించేవాడు. కూడా ఎవ్వరూ లేరు. ఆయన తన దాసులలో తాను కోరిన వారికి తన అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడు. ఇంకా ఆయన క్షమించేవాడూ, కరుణించేవాడూను.''

كُنْتُمْ فِيْ شَكٍّ مِّنْ دِيْنِيْ فَلَآ اَعْبُدُ الَّذِيْنَ
تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ اَعْبُدُ اللّٰهَ الَّذِيْ
يَتَوَفّٰىكُمْ ۚ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۙ
وَاَنْ اَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ حَنِيْفًا ۚ وَلَا تَكُوْنَنَّ
مِنَ الْمُشْرِكِيْنَ ۝ وَلَا تَدْعُ مِنْ دُوْنِ اللّٰهِ مَا
لَا يَنْفَعُكَ وَلَا يَضُرُّكَ ۚ فَاِنْ فَعَلْتَ فَاِنَّكَ اِذًا
مِّنَ الظّٰلِمِيْنَ ۝ وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا
كَاشِفَ لَهٗٓ اِلَّا هُوَ ۚ وَاِنْ يُّرِدْكَ بِخَيْرٍ فَلَا رَآدَّ
لِفَضْلِهٖ ۭ يُصِيْبُ بِهٖ مَنْ يَّشَاۗءُ مِنْ عِبَادِهٖ ۭ وَهُوَ
الْغَفُوْرُ الرَّحِيْمُ ۝ قُلْ يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَاۗءَكُمُ
الْحَقُّ مِنْ رَّبِّكُمْ ۚ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِيْ
لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَمَآ
اَنَا عَلَيْكُمْ بِوَكِيْلٍ ۝ وَاتَّبِعْ مَا يُوْحٰٓى اِلَيْكَ
وَاصْبِرْ حَتّٰى يَحْكُمَ اللّٰهُ ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ۝

(108) ఇలా అను. ''మానవులారా ! మీ వద్దకు మీ ప్రభువు తరపు నుండి వాస్తవం వచ్చేసింది. ఎవరైనా రుజుమార్గాన్ని అవలంభిస్తే అతని రుజుమార్గం అనుసరణ అతనికే లాభం చేకూరుస్తుంది. ఎవరు మార్గభ్రష్టుడైతే దాని వినాశనం అతని పైనే పడుతుంది. నేను మీ గురించి బాధ్యున్ని మాత్రం కాను. (109) ప్రవక్తా ! నీ వద్దకు పంపబడుతున్న వహీని అనుసరిస్తూ ఉండు అల్లాహ్ తీర్పు వచ్చేవరకు ఓర్పు వహించు ఆయన మాత్రమే ఉత్తమ తీర్పు ఇచ్చేవాడు.

---

వాక్యాల సంబంధం - వెనుకటి వాక్యాల్లో మూసా (అ) శాపం గురించి పేర్కొనబడింది. ఈ వాక్యాల్లో ఫిర్‌ఔన్, అతని అనుచరులు సత్యాన్ని తిరస్కరించిన ఫలితంగా వారందరినీ అల్లాహ్ సముద్రంలో ముంచి వేసాడు.

**90-109** వాక్యాల వ్యాఖ్యానం - ఇందులో ప్రవక్తనూ లేదా విశ్వాసులనూ ఉద్దేశించి ఉపదేశించడం జరిగింది. ఎందుకంటే ప్రవక్త (స) కి దైవ వాణి (వహీ) గురించి ఎలాంటి అనుమానమూ ఉండటం అనేది జరుగదు. గ్రంథ ప్రజలను కనుక్కోండి. అంటే ఖుర్‌ఆన్‌కు పూర్వం గ్రంథాలు గల ప్రజలను ఖుర్‌ఆన్ గురించి కనుక్కోండి. ఎందుకంటే వాటిలో చివరి మరియు అంతిమ ప్రవక్త యొక్క సుగుణాలు, సూచనలు, నిదర్శనాలు పేర్కొనబడి ఉన్నాయి.

**96-97** - అవిశ్వాసంలో, ధిక్కారంలో వీరు ఎంత నిమగ్నమయి ఉన్నారంటే వీరిపై ఎలాంటి హితోపదేశాలు, హెచ్చరికలు, సూచనలు ప్రభావం చూపవు. వారి అవిధేయతల కారణంగా వారు సత్యాన్ని గ్రహించే శక్తిని కోల్పోయారు. అయితే కఠిన శిక్షను చూసిన తరువాత వారు విశ్వసిస్తే వారి విశ్వాసం స్వీకరించబడదు. (మోమిన్ - 85) (అహ్‌సనుల్ బయాన్)

**98-** ఈ వాక్యంలో యూనుస్ (అ) సంఘటన గురించి సూచించబడింది. ఇతని ఇబ్రానీ పేరు ''యూనా'' ఉండేది. అరబీలో ''యూనుస్ ''అయిపోయింది. ఇతను ఇస్రాయీలు ప్రవక్తలలో ఒకరు. ఇతను తన జాతి వారిని హెచ్చరించారు. వారు వెంటనే పశ్చాత్తాపం చెంది క్షమాపణ వేడుకున్నారు. ఫలితంగా వారి పై రాబోయే కఠిన శిక్ష రాకుండా తొలగించబడింది. యూనుస్ (అ) తరువాత ఆ జాతి వారు మళ్ళీ దుర్మార్గానికి, ఉపద్రవాలకు పాల్పడ్డారు.

ఈ వాక్యంలో ఒక వేళ మక్కా ప్రజలు తిరస్కారంగా అహంకారంగా ప్రవర్తిస్తుంటే ఇది కొత్తేమికాదు. ఎంతో మంది ప్రవక్తలు ఈ పరిసర ప్రాంతాలలో పంపబడ్డారు. కాని కేవలం యూనుస్ జాతి ఒక్కటే ప్రవక్తను విశ్వసించింది. దాని నుండి కఠిన శిక్షను తొలగించడం జరిగింది. ప్రవక్తలందరితోనూ ఇదే విధంగా జరిగింది. అలాంటప్పుడు నిరాశ, ఆశ్చర్యం చెందడమెందుకు ? (తర్జుమానుల్ ఖుర్ఆన్).

**99,100-** ఒక వేళ అల్లాహ్ తలచుకుంటే అందరూ విశ్వాసులుగా మారిపోతారు. ప్రజలను బలవంతంగా విశ్వాసులుగా చేయమని ప్రవక్త (స) ని ఆదేశించబడలేదు. ఈ వాక్యంలో అవిశ్వాసులు విశ్వసించలేదని బాధపడవద్దని, నిరాశ చెందవద్దని ఓదార్చడం జరిగింది. అల్లాహ్ (త) సూరేబఖరహ్ - 272లో మార్గదర్శకత్వ భాగ్యం ప్రసాదించడం మీ బాధ్యత కాదని అల్లాహ్ ఎవర్ని తలచుకుంటే వారికి ప్రసాదిస్తాడని ఆదేశించాడు.

ఏ వ్యక్తి అయినా అల్లాహ్ విశ్వసించే భాగ్యం ప్రసాదిస్తేనే విశ్వసిస్తాడని, అందువల్ల మీరు సందేశ ప్రచారం చేస్తూపోండని, ఎవరైనా విశ్వసించకపోతే బాధ పడకండని అల్లాహ్ (త), తన ప్రవక్తను ఆదేశించడం జరిగింది. వారి నీచత్వం, అవమానం లిఖించబడి ఉన్నదనీ, ఇలాంటి వారు సాక్ష్యాధారాలను గురించి ఆలోచించరని పేర్కొనడం జరిగింది.

**101-** పై వాక్యాల్లో విశ్వాసం గురించి పేర్కొనడం జరిగింది. భూమ్యాకాశాల్లోని సృష్టితాలను గురించి అవిశ్వాసులను ఆలోచించమని ఉపదేశించమని ప్రవక్త (స) ను ఆదేశించడం జరిగింది. దాని వల్ల అల్లాహ్‌ను విశ్వసించే మార్గం సుగమం అవుతుందని, ఇంకా అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారనే విషయం స్పష్టం అవుతుందని తెలియజేయబడింది. ఎవరి జాతకంలో వారు విశ్వసించరని ఉందో వారికి ప్రవక్తల ఉపదేశాలు, సూచనలు ఏమీ పని చేయవని తెలియజేయబడింది.

**102-** పూర్వపు జాతుల వద్దకు ప్రవక్తలను పంపినా విశ్వసించకపోవటం వల్ల వారిని నాశనం చేయడం జరిగింది. వీరి పట్ల కూడా అదే విధంగా ప్రవర్తించటం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

**103-** ఎక్కడ అవిశ్వాసులను శిక్షించడం జరుగుతుందో అక్కడే ప్రవక్తనూ, విశ్వాసులనూ రక్షించడం కూడా జరుగుతుంది. ఎందుకంటే ప్రవక్తనూ, విశ్వాసులను రక్షించడం అల్లాహ్ బాధ్యత. అరబ్ అవిశ్వాసులు క్రమక్రమంగా ఇస్లాం స్వీకరిస్తూ పోయారు. అందువల్లే వారిపై ఆద్, సమూద్ లాంటి కఠిన శిక్షలు అవతరించలేదు. అయితే అవిశ్వాసాన్నే నమ్ముకున్న కొందరిని బద్ర్, హునైన్ యుద్ధాల ద్వారా శిక్షించడం జరిగింది. (దావతుల్ ఖుర్ఆన్)

ఏకత్వం పట్ల ఎంత మాత్రం అనుమానించరాదు. ఎందుకంటే ఏకత్వం అంటే వాస్తవం అని అర్థం. సృష్టించేవాడూ, నడిపేవాడూ, మరణం ప్రసాదించేవాడు అల్లాహ్‌యే అయితే మరి ఇతరులు ఆరాధ్యులు ఎలా అవుతారు. మీరు ఆరాధిస్తున్న వాటిని నేను ఆరాధించను. నాకు వ్యతిరేకంగా ఏది చేయదలచుకుంటే అది చేసుకోమని వేడుకోండి.

బుద్ధిహీనులారా ! ఇవి తమను తాము లాభంగానీ నష్టంగానీ చేకూర్చలేవు. ఎవరి చేతిలో లాభనష్టాలు ఉన్నాయో ఆయనే అల్లాహ్ అవుతాడు. ఆయన ఒక్కడే అతనికి భాగస్వాములెవ్వరూ లేరు. నన్ను విశ్వాసిగానే ఉండమని ఆదేశించబడింది.

**105- నిర్మలమైన మనస్సుతో అల్లాహ్‌నే ఆరాధించమని, విగ్రహారాధనకు దూరంగా ఉండమని నన్ను ఆదేశించబడింది.**

106-ఈ వాక్యంలో మంచీ చెడు లాభం నష్టం అన్నీ అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయని, ఆయన ఒక్కడే అని, అతనికి ఎవరూ సాటి లేరని ఆయనే ప్రార్థనకు అర్హుడని ఆదేశించబడింది.

107- అల్లాహ్ గొప్ప దయాగుణం గలవాడనీ, మానవుడు పాపం చేసిన తర్వాత పశ్చాత్తాపం చెందితే తన కారుణ్యంతో క్షమిస్తాడనీ, సాటి కల్పించటాన్ని కూడా క్షమిస్తాడనీ తన దాసుల పట్ల విశాల హృదయుడని ఆదేశించాడు.

108-అతనికే లాభం ఉందనీ తీర్పు దినం నాడు నరకం నుండి రక్షించబడతాడనీ, రుజుమార్గం తప్పినవాడు నరకంలో విసిరి వెయ్యబడతాడనీ వీటి వల్ల అల్లాహ్‌కు ఎలాంటి లాభంగానీ నష్టంగానీ లేదని, విశ్వాసాన్ని ప్రోత్సహించటం, అవిశ్వాసాన్ని నిర్మూలించటం ఇవన్నీ మానవ కల్యాణానికే అనీ వారి మంచి కొరకే అని తెలియియ్యబడింది.

ఏది ఏమైనా మిమ్మల్ని ముస్లిములుగా మార్చటం నా బాధ్యత కాదనీ, నేను కేవలం సందేశ ప్రచారం చేసేవాడిని, హెచ్చరించేవాడ్ని శుభవార్తలు ఇచ్చేవాడ్ని మాత్రమే అని పేర్కొనబడింది. విశ్వసిస్తే మంచిదే విశ్వసించకపోతే బలవంతం చేయటం నా అభిమతం కాదు.

109- అల్లాహ్ (త) దేన్ని గురించి వహీ చేస్తే దాన్ని అనుసరించాలి. దేన్నుండి వారిస్తే దాన్నుండి దూరంగా ఉండాలి. ఈ మార్గంలో వచ్చే కష్టనష్టాలను భరిస్తూ, సహిస్తూ సందేశ ప్రచారం చేస్తూ స్థిరంగా ఉండిపోరాదాలి. ఎందుకంటే అల్లాహ్ సంపూర్ణ జ్ఞానం కలవాడు. సంపూర్ణ శక్తి యుక్తి కలవాడు. ఇంకా ఆయన కారుణ్యం అందరినీ ఆవరించి ఉంది. అందువల్ల ఆయన కంటే మంచి తీర్పు చేసే వారెవరుంటారు ?

# సూరే హూద్ పరిచయం

సూరేహూద్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 123 వాక్యాలు 10 రుకూలు ఉన్నాయి.
ఇందులో హూద్ (అ) మరియు అతని జాతి వారి గురించి ప్రస్తావించబడింది. అందువల్ల దీనికి ఈ పేరు పెట్టబడింది.
ఇందులో ఇతర ప్రవక్తల గురించి కూడా ప్రస్తావించడం జరిగింది.

సూరేహూద్ మక్కాలో సూరేయూనుస్ తర్వాత అవతరించబడింది. కేవలం మూడు వాక్యాలు మాత్రమే మదీనాలో అవతరించబడ్డాయి. ఈ సూరాలో ప్రస్తావించబడిన అంశాలు చాలా ప్రాముఖ్యత గలవి. వీటిని గురించి అబూబకర్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' అతను ఇలా అన్నారు. ''ఓ దైవ ప్రవక్తా ! తమరు వృద్ధాప్యానికి చేరుకున్నారు.'' అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు.'' నన్ను హూద్, ముర్సలాత్, అమ్మ యతసా అలూన్, ఇజష్షమ్సుకువ్విరత్ వృద్ధునిగా చేసివేసాయి.
(తిర్మిజి, హాకిమ్)

ఎందుకంటే ఇందులో పూర్వ జాతుల సంఘటనలు, వారి తిరుగుబాట్లు, నేరాలు వారిపై దైవశిక్ష అవతరణ, పరలోకశిక్షల వాగ్దానం మొదలైన అంశాలు ఉన్నాయి. మక్కా అవిశ్వాసులకు వీరి నుండి గుణపాఠం నేర్చుకోవాలని సందేశం ఇవ్వబడింది. ఇందులో కఠినంగా హెచ్చరించడం జరిగింది. ప్రవక్త (స) దీన్ని ఎప్పుడు పఠించినా అతని హృదయంపై, మెదడు పై కాస్త అధికంగానే ప్రభావం చూపేది. మక్కా జీవితంలో మక్కా ప్రజల దుర్మార్గం, అల్లాహ్ కు వ్యతిరేకంగా తిరుగుబాటు మరియు ఖుర్ఆన్, ఇస్లాంల పట్ల హేళన గా ప్రవర్తించడం ఇవన్నీ చూసి ఎక్కడ మక్కా ప్రజలపై దైవశిక్ష అవతరిస్తుందేమోనని భయపడేవారు. దైవప్రవక్త (స) ప్రచారం చేస్తున్న ఏకదైవారాధనను తిరస్కరిస్తే జరిగే విపత్కర పరిణామాలను గురించి హెచ్చరించటం దీని ముఖ్య ఉద్దేశం.

★ అపార కరుణామయుడు అనంత కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ★

---

## 1-5- వాక్యాల అనువాదం

(1) అలిఫ్‌లామ్ రా నిర్దిష్టమైన సవివరమైన వాక్యాలు గల గ్రంథం, వివేకవంతుడూ అన్నీ తెలిసిన వాడి తరపు నుండి (2) మీరు అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరినీ ఆరాధించకండి. నేను ఆయన తరపు నుండి మీకు హెచ్చరించేవాణ్ణి, శుభవార్తలు, అందజేసేవాణ్ణి. (3) మరియు మీరు మీ ప్రభువును క్షమాభిక్ష కోరండి. ఆయన వైపునకు మరలి రండి. ఆయన ఒక నిర్ణీత కాలం వరకూ మీకు మంచి జీవిత సామాగ్రిని అనుగ్రహిస్తాడు. అనుగ్రహాలకు అర్హులైన ప్రతివారికీ ఆయన తన అనుగ్రహాలు ప్రసాదిస్తాడు. కాని ఒక వేళ మీరు విముఖులైతే ఒక అతి భయంకరమైన దినం నాటి శిక్ష నుండి మీ గురించి భయపడుతున్నాను.

(١١) سُوْرَةُ هُوْدٍ مَكِّيَّةٌ (٥٢)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ كِتٰبٌ اُحْكِمَتْ اٰيٰتُهٗ ثُمَّ فُصِّلَتْ مِنْ لَّدُنْ
حَكِيْمٍ خَبِيْرٍ ۝١ اَلَّا تَعْبُدُوْٓا اِلَّا اللّٰهَ ؕ اِنَّنِيْ لَكُمْ
مِّنْهُ نَذِيْرٌ وَّبَشِيْرٌ ۝٢ وَّاَنِ اسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ
تُوْبُوْٓا اِلَيْهِ يُمَتِّعْكُمْ مَّتَاعًا حَسَنًا اِلٰٓى اَجَلٍ
مُّسَمًّى وَّيُؤْتِ كُلَّ ذِيْ فَضْلٍ فَضْلَهٗ ؕ وَاِنْ
تَوَلَّوْا فَاِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ كَبِيْرٍ ۝٣

إِلَى اللَّهِ مَرْجِعُكُمْ ۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝
أَلَا إِنَّهُمْ يَثْنُونَ صُدُورَهُمْ لِيَسْتَخْفُوا مِنْهُ ۚ أَلَا
حِينَ يَسْتَغْشُونَ ثِيَابَهُمْ يَعْلَمُ مَا يُسِرُّونَ
وَمَا يُعْلِنُونَ ۚ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ۝

(4) మీరందరూ అల్లాహ్ వైపునకే మరలవలసి ఉన్నది. ఇంకా ఆయన ప్రతి విషయానికీ సమర్థుడు. (5) చూడండి. అతని నుండి దాక్కుందామని వారు తమ వక్షములను తిప్పుకుంటున్నారు. జాగ్రత్త ! బట్టలతో తమను తాము కప్పుకున్నప్పటికీ, అల్లాహ్ వారి గుప్త విషయాలనూ ఎరుగను. వారి బహిరంగ విషయాలనూ ఎరుగను. ఆయన హృదయాలలో ఉన్న రహస్యాలను కూడా ఎరుగను.

## 1-5 వాక్యాల వ్యాఖ్యానం

1- ఇవి అరబీ అక్షరాలు వీటి అర్థం కేవలం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఇందులో బోధనలు, హితోపదేశాలు, సంఘటనలు, విశ్వాసాలు, నియమాలు సుగుణాలు, మొదలైనవి వివరించబడి ఉన్నట్లు పూర్వగ్రంథాలలో కానరాదు. అంటే వివేక పూరితమైన వాక్యాలు. వీటి ఆచరణ ద్వారానే మానవుడు చెడు పరిణామాల నుండి తప్పించుకోగలుగుతాడు.

3- ఈ వాక్యంలో జీవిత సామాగ్రి అని సంభోధించడం జరిగింది. ఒక వేళ పరలోకాన్ని మరచి ఇహలోక వాంఛలో పడితే అది మోసపూరిత సామాగ్రి అవుతుంది. ఎందుకంటే దీని అంతం నరకమే. జీవిత సామాగ్రిని ఉపయోగిస్తూ పరలోకం కొరకు సిద్ధమయ్యే వ్యక్తికి ఈ సామాగ్రి అనుగ్రహంగా పరిణమిస్తుంది. అతను అల్లాహ్ ఆదేశాల మేరకు అమలు చేస్తాడు. పెద్ద దినం అంటే తీర్పు దినం.

5- దీని అవతరణ సందర్భాన్ని గురించి వ్యాఖ్యాన కర్తల్లో అభిప్రాయ భేధాలు ఉన్నాయి. అయితే బుఖారీ హదీసు, సూరెహూద్ వ్యాఖ్యానం ద్వారా తెలిసే దేమిటంటే సిగ్గు వల్ల కాలకృత్యాల సమయంలో, భార్యతో సంభోగ సమయంలో నగ్నత్వాన్ని ఇష్టపడేవారు కారు. అల్లాహ్ మమ్మల్ని చూస్తున్నాడని తమ మర్మాంగాలను దాచుకోవటానికి తమ ఛాతీలను వెడల్పుగా చేసేవారు. అల్లాహ్ వారిని రాత్రి వేళల్లో కూడా చూస్తున్నాడనీ, రహస్యాలు కూడా తెలిసిన వాడనీ సెలవియ్యబడింది. సిగ్గు మంచిదే అయినా అందులో అతిగా ప్రవర్తించటం మంచిది కాదు. మానవుడు నగ్నంగా ఉన్నా దుస్తుల్లో ఉన్నా అల్లాహ్ ఎల్లప్పుడూ చూస్తున్నాడు. సత్కార్యాలకు చేరువగా పాపాలకు దూరంగా జీవితం గడపాలి.

★ ★ ★ ★ ★ ★